




# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com









సంపుటి : 19 | సంచిక : 207 వెల : 4 సోమవారం 14 జూలై 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12


# కోట అస్తమయం...



**హైదరాబాద్, జులై 13:** తెలుగు చలనచిత్ర రంగంలో సంచలన న టుడు కోటా శ్రీనివాసరావు (83) క న్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్న ఆ యన ఈ తెల్లవారుజామున 4 గం టలకు హైదరాబాద్ ని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. కోటా శ్రీని వాసరావు దాదాపు 750కు పై గా సినిమాల్లో నటించారు. లెజెం డరీ నటుడి మృతితో తెలుగు సినీ పరిశ్రమలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.కోట శ్రీనివాస్ రావు సినీ ప్రస్థానం%ొ%1978లో ప్రాణం ఖరీదు సిని మాతో సినీరంగ ప్రవేశం చేసిన కోటా 750కిపైగా చిత్రాల్లో నటించా రు. తన 4 దశాబ్దాల సినీ ప్రయాణంలో విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా, కమెడియన్‌గా ఎన్నో విలక్షణ పాత్రలు పోషించారు. తొమ్మిది నది పురస్కారాలు అందుకున్న ఆయనను 2015లో కేంద్ర ప్రభు త్వం పద్మశ్రీ పురస్కారం అంది ంచింది. ఆయనకు ఇద్దరు కుమా ర్తెలు, ఒక కుమారుడు కోటా ప్రసాద్ ఉన్నారు. 2010 జూన్ 21న రోడ్డుప్రమాదంలో ప్రసాద్ మృతిచెందారు.1942 జులై 10న మిగతా2లో



- ఇదే అదునుగా పక్కకు తప్పించాలని సంఘ్ ప్లాన్
- పార్టీ, ప్రభుత్వంపై పట్టుకోసం సంఘ్ పరివార్ పావులు
- ఎన్నికల ముందునుంచే వివాదం!
- పాలనపై పట్టుకోల్పోతున్న ప్రధాని నరేంద్ర మోదీ
- అందుకే 75 ఏండ్లకు రిటైర్మెంట్ అంశం తెరమీదికి
- నిలువరించేందుకు బీజేపీ, ప్రభుత్వ పెద్దల యత్నం

# ఆరెస్సెస్ వర్సెస్ బీజేపీ..

**హైదరాబాద్, జులై 13:** ఆరెస్సెస్, బీజేపీ.. రెండూ వేర్వేరు కాదు, శరీరాలు వేరైనా ఆత్మ ఒక్కటే అన్నట్టుగా రెండు వ్యవస్థలు కలిసి మెలిసి పనిచేస్తాయి. కానీ ఈ భావన ఇప్పుడు పూర్తిగా చెదిరిపోయింది. ఆరెస్సెస్ చెప్పినట్టే బీజేపీ వింటుందని గతంలో అనుకునేవారు. కానీ మోదీ వచ్చిన తర్వాత పరిస్థితి మారిపోయింది. బీజేపీ స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోవడం, అమలు చేయడం వంటివి జరిగిపోయాయి. ప్రధాని, బీజేపీ జాతీయ అధ్యక్షుడు, కొందరు ముఖ్య నేతలు కలిసి నిర్ణయాలు తీసుకుంటున్నారని, ఆరెస్సెస్‌తో సంప్రదింపులు జరిపే సంప్రదాయానికి స్వస్తి పలికారని ఎప్పటినుంచో ప్రచారంలో ఉన్నది.మోదీ బలమైన నేతగా ఉండటంతో ఆరెస్సెస్ మిగతా2లో

## రాజ్యసభకు నలుగురు కొత్త సభ్యుల నామినేట్



**న్యూఢిల్లీ, జులై 13:** దేశంలో రా జ్యసభకు ఖాళీ అయిన స్థానాల్లో నలుగురు కొత్త సభ్యుల నియామ కానికి ప్రక్రియ మొదలైంది. రాష్ట్ర ప తి ద్రౌపది ముర్ము తాజాగా ఆయా ఖాళీలకు నామినేట్ చేస్తూ ఉత్త ర్వులు జారీ చేశారు. ఇప్పటికే పలు వురు సభ్యుల పదవీకాలం ముగి యడంతో వారి స్థానంలో కొత్త స భ్యులను నామినేట్ చేస్తూ ఉత్త ర్వులు జారీ చేశారు. సాహిత్యం , సైన్స్, కళలు, సామాజిక సేవ తదితర రంగాలలో విశేష సేవలందించి న ప్రముఖులను రాజ్యసభకు నా మినేట్ చేసే అధికారం రాష్ట్రపతికి ఉన్న విష యం విదితమే.రాజ్యాంగంలోని ఆర్టికల్ 80(1)(ఏ) ద్వారా సంక్రమించిన అధికారం తో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తాజాగా మిగతా2లో



## ఉజ్జయిని అమ్మవారికి పట్టువస్త్రాలు

- సమర్పించిన సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, జులై 13:**ఉజ్జయిని అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలు సంతోషంగా జీవించాలని కోరుకున్నట్టు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం సికిం ద్రాబాద్‌లోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద యం 11 గంటల ప్రాంతంలో దర్శించుకొని ప్రత్యేక పూజలు మిగతా2లో




## మిమ్మల్ని రాజకీయంగా పాతాళానికి తొక్కేస్తాం: తీన్మార్ మల్లన్న

**హైదరాబాద్, జులై 13:** మేడిపల్లిలోని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కార్యాలయంపై జాగృతి కార్యకర్తలు దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ దాడిలో మల్లన్న గన్ మెన్లు గాల్లో కాల్పులు జరిపారు. అయితే ఈ దాడిపై మల్లన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై కవిత, మిగతా2లో

## గూడ్స్ రైలులో భారీ అగ్నిప్రమాదం

- పలు రైళ్ల నిలిపివేత



**చెన్నై జులై 13:** చెన్నై తిరువళ్లూరు సమీపంలో ఇంధనంతో వెళ్తున్న సరుకు రవాణా ( గూడ్స్) రైలులో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. పోర్టు నుండి చము రుతో వెళ్తున్న సరుకు రవాణా రైలులో అకస్మా త్తుగా పట్టాలు తప్పడంతో మంటలు చెలరే గాయని సమాచారం. ఎగసిపడుతున్న మంటల కారణంగా ఆ ప్రాంతమంతా దట్టమైన పొగతో కప్పబడి ఉంది. రైలులో ఇంధనం ఉన్నందున మంటలు మరింత వ్యాపిస్తాయని ఆందోళన చెందుతున్నారు అధికారులు. అగ్నిప్రమాదం మిగతా2లో

## ఆడబిడ్డలను ఆగౌరవించడమంటే ఇలాంటి వ్యాఖ్యలే నిదర్శనం

- తీన్మార్ మల్లన్నపై శాసనమండలి చైర్మన్, డీజీపీకి ఎమ్మెల్సీ కవిత ఫిర్యాదు



**హైదరాబాద్,జులై 13:**ఆడబి డ్డలను ఎంతగానో గౌరవించే తెలం గాణలో చట్టసభలో సభ్యుడిగా ఉ న్న వ్యక్తి హేయమైన వ్యాఖ్యలు చే యడం దారుణమని ఎమ్మెల్సీ కల్వ కుంట్ల కవిత ఆందోళన వ్యక్తం చేశా రు. తన వ్యక్తిత్వాన్ని కించపరిచేలా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై చర్య లు తీసుకోవాలని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి విజ్ఞ ప్తి చేశారు. ఆదివారం జూబ్లీహిల్స్ లోని చైర్మన్ నివాసంలో గుత్తా సు ఖేందర్ రెడ్డిని కలిసి ఫిర్యాదు మిగతా2లో

## బిసి మహిళా నేతలపై నిస్సిగ్గుగా దాడులు చేయిస్తున్నారు: జగన్



2లో

## సినిమా రంగం ఒక గొప్ప నటున్ని కోల్పోయింది: కేసీఆర్

**హైదరాబాద్, జులై 13:** ప్రఖ్యాత నటుడు కోట శ్రీనివాసరావు మృతిపట్ల బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విభిన్న మైన పాత్రలతో ప్రేక్షకుల హృదయాల్లో మిగతా2లో



## కోట శ్రీనివాసరావు మృతి పట్ల టాలీవుడ్ ప్రముఖుల సంతాపం



**హైదరాబాద్ జులై 13:-** ప్రముఖ సినీ నటుడు కోట శ్రీనివాసరావు ఈ తెల్లవారుజామున కన్ను మూసారు. కృష్ణా జిల్లా కంకి పాడులో 1942, జులై 10న జన్మించిన కోట శ్రీనివాసరావు మిగతా2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఆరెస్సెస్ వర్సెస్ బీజేపీ..

(మొదటి పేజీ తరువాయి)

కూడా దాదాపు దశాబ్దకాలంగా మౌన ప్రేక్షకుడి పాత్ర పోషించింది. కానీ గతేడాది జరిగిన పార్లమెంట్ ఎన్నికల ఫలితాల తర్వాత మోదీ ప్రాభవం తగ్గుతున్నదని ఆరెస్సెస్‌కు అర్థమైంది. అంతే.. పార్టీపై పట్టుకోసం సంఘ్ తీవ్రంగా శ్రమిస్తున్నది. దీనిని నిలువరించేందుకు కొందరు బీజేపీ నేతలు, ప్రభుత్వ పెద్దలు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భాగవత్ 75 ఏండ్ల అంశాన్ని తెరమీదికి తెచ్చారన్న చర్చ జరుగుతున్నది. తగ్గిపోతున్న మోదీ ప్రాభవం వాస్తవానికి ఆరెస్సెస్‌లో నిబంధనలు కచ్చితంగా పాటిస్తుంటారు. బీజేపీ పాలనలో ప్రభుత్వ వ్యవహారాల్లో సంఘ్ జోక్యం చేసుకోవడం కూడా పరిపాటే. కానీ మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి మారిపోయింది. మోదీ ప్రాబల్యం పెరిగిపోతుండగా, ఆరెస్సెస్‌తో సంబంధాలు దిగజారిపోయాయి. సంఘ్‌తో సంబంధం లేకుండా మోదీ చెప్పిందే వేదవాక్కు అనే స్థాయిలో హవా నడిచింది. కానీ 2024 ఎన్నికల నాటికి మోదీ ఇమేజ్ తగ్గిందని ఆరెస్సెస్ గుర్తించిందని చెప్తున్నారు. అందుకే క్రమంగా పార్టీపై తన పట్టును పెంచుకోవడానికి ప్రయత్నిస్తున్నదని పేర్కొంటున్నారు. 2024 ఎన్నికల్లో సంపూర్ణ మెజార్టీ రాకపోవడంతో సంఘ్‌కు కొత్త ఆయుధం దొరికినట్టయిందని, ఆ తర్వాత కూడా మోదీ తరుచూ పాలనలో తప్పిదాలు చేస్తుండటం మరింత కలిసి వచ్చిందని వివరిస్తున్నారు. ఆపరేషన్ సిందూర్‌తో మోదీ ద్రోహతనం బయటపడిందని ఆరెస్సెస్ భావిస్తున్నట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఆపరేషన్ సిందూర్‌లో భారత్‌కు ఎలాంటి నష్టం జరగలేదని ప్రభుత్వం చెప్తూ వచ్చింది. భారత్‌కు జరిగిన నష్టంపై ఒక్క ఆధారమైనా చూపగలరా? అంటూ జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ సవాల్ విసిరారు. కానీ, సైనికాధికారులు ఇందుకు విరుద్ధంగా ప్రకటనలు చేశారు. భారత్‌కు ఎంత నష్టం జరిగిందనేది ముఖ్యం కాదని, పైలట్లు అందరూ తిరిగి వచ్చారని, వ్యూహాత్మక తప్పిదాలను వెంటనే సవరించుకున్నామని సీడీఎస్ అనిల్ చౌహాన్ ఓ టీవీ ఇంటర్వ్యూలో చెప్పారు. తాము ఒప్పందాలపై సంతకాలు చేస్తుంటామని, కానీ ఆయుధాలు సమయానికి తమ చేతికి అందవని సాక్షాత్తూ రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ముందే ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ తెగేసి చెప్పారు.దేశ రక్షణ విషయాల్లోనే అధికారులు ఇలా బహిరంగంగా విమర్శించడం అంటే మోదీ ప్రభుత్వాన్ని పట్టించుకోవట్లేదని ఆరెస్సెస్ భావిస్తున్నదట. ఈ పరిణామాల నేపథ్యంలోనే మోదీ రిటైర్మెంట్‌ను తెరమీదికి తెచ్చినట్టు సమాచారం. 'ఆరెస్సెస్, బీజేపీ మధ్య 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు నుంచే ఆధిపత్య పోరు నడుస్తున్నది. తామే గెలవాలని రెండు వైపులా తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. టగ్ ఆఫ్ వార్ కారణంగానే బీజేపీ జాతీయ అధ్యక్ష పదవి ఎన్నికలు ఆగిపోయాయి. మా మనిషి రావాలంటే, మా మనిషి రావాలని రెండు వ్యవస్థలూ ప్రయత్నిస్తున్నాయి' అని సీనియర్ ఆరెస్సెస్ నేత ఒకరు తెలిపారు. సంఘ్, బీజేపీ మధ్య ఇప్పట్లో సయోధ్య కుదిరే సూచనలు కనిపించడం లేదని, కాబట్టి ఇప్పట్లో జాతీయ అధ్యక్షుడి ఎంపిక జరగదని స్పష్టం చేశారు. దల్ అయిన అమిత్ షా..ప్రస్తుతం అటు పార్టీలో, ఇటు ప్రభుత్వంలో అమిత్ షా ప్రభావం తగ్గిందనేది బహిరంగ రహస్యం. ప్రస్తుతం ఆయన వయసు దాదాపు 60 ఏండ్లే. ఇంకా 15 ఏండ్ల కొనసాగే అవకాశం ఉన్నది. కానీ ఆయన తన రిటైర్మెంట్ ప్లాన్స్ గురించి చెప్పడం అనుమానాలకు తావిస్తున్నది. వాస్తవానికి పార్టీలో అయినా, ప్రభుత్వంలో అయినా మోదీ ఉంటేనే అమిత్ షాకు విలువ. మోదీ లేకుంటే అమిత్ షా ఉండే పరిస్థితి లేదు. కాబట్టి అమిత్ షా తన రిటైర్మెంట్ గురించి మాట్లాడుతున్నారంటే.. మోదీ రిటైర్మెంట్ దగ్గర పడ్డట్టేనని సీనియర్లు చర్చించుకుంటున్నారు. మరోవైపు కేంద్ర మంత్రి గడ్కరీ ఇటీవల చేస్తున్న విమర్శలు, నర్మగర్భ వ్యాఖ్యలు దీనికి బలం చేకూర్చుతున్నాయని అంటున్నారు. దేశంలో సంపద ధనికుల దగ్గరే పోగవుతున్నదని, తమ ప్రభుత్వం ఏమీ చేయలేకపోయిందని ఆయన ఇటీవల ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇక తాజాగా '11 ఏండ్లలో మీరు చూసింది న్యూస్ రీల్ మాత్రమే, అసలు సినిమా ముందుంది' అంటూ వ్యాఖ్యానించారు. దీనిని బట్టి ప్రధాని మార్పు ఖాయమని, కొత్త నేత సారథ్యంలో మరింత చురుగ్గా పనిచేస్తామని చెప్తున్నారని విశ్లేషిస్తున్నారు. అన్నింటికన్నా ముఖ్యంగా మోదీకి 75 ఏండ్ల వయసు నిబంధన నుంచి మినహాయింపు ఉన్నదని మోహన్ భాగవత్ గతంలో వ్యాఖ్యానించారని, కానీ ఇప్పుడు ఎవరైనా రిటైర్ కావాల్సిందేనని పరోక్షంగా అల్టిమేటం జారీ చేశారని చెప్తున్నారు. ఈ పరిణామాలన్నింటి దృష్ట్యా మోదీ రిటైర్మెంట్ ఖాయమని ఆరెస్సెస్ వర్గాలు చెప్తున్నాయి. విద్యాసాగర్‌రావు, వెంకయ్యనాయుడు, మురళీ మనోహర్ జోషి, యశ్వంత్ సిన్హా తరహాలోనే మోదీని కూడా సాగనంపుతారని స్పష్టం చేస్తున్నాయి. మోదీ మద్దతుదారులు ఇలా.. మోదీ మద్దతుదారులు మాత్రం 75 ఏండ్ల నిబంధనేమీ లేదని, మోదీ కొనసాగుతారని చెప్పుకుంటున్నారు. 'నేను జాతీయ అధ్యక్షుడిగా పనిచేశాను. కానీ ఇప్పటివరకు పార్టీలో 75 ఏండ్ల నిబంధన ఏమీ లేదు. అలాంటి నిర్ణయం కూడా తీసుకోలేదు. పార్టీ రాజ్యాంగంలోనూ ఎక్కడా పొందుపరచలేదు' అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ బల్లగుద్దిమరీ చెప్తున్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సైతం ఓ సందర్భంలో 'పార్టీ రాజ్యాంగంలో ఇలాంటి నిబంధన లేదు' అని స్పష్టం చేశారు. మరికొందరు కర్ణాటక మాజీ సీఎం సిద్దరామయ్య ఉదంతాన్ని ఉదహరిస్తున్నారు. 2019లో ఆయన 76 ఏండ్ల వయసులో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారని చెప్తున్నారు. సంఘ్‌లో శారీరకంగా ఫిట్‌గా ఉన్నంత కాలం పనిచేస్తారని, వయసు పరిగణనలోకి తీసుకోరని చెప్తున్నారు. గతంలో ఆరెస్సెస్ చీఫ్‌లుగా పనిచేసినవారు 79 ఏండ్ల వరకు పనిచేశారని అంటున్నారు. ఇదే సిద్ధాంతం బీజేపీకీ వర్తిస్తుందని, కాబట్టి 75 ఏండ్ల నిబంధన లేదని స్పష్టం చేస్తున్నారు. మొత్తంగా రిటైర్మెంట్ వయసు అటు ఆరెస్సెస్, ఇటు బీజేపీ మధ్య కొత్త వివాదాన్ని తెచ్చిపెట్టిందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఆరెస్సెస్, బీజేపీ 'టగ్ ఆఫ్ వార్' 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు నుంచే బీజేపీ, ఆరెస్సెస్ మధ్య పొసగడం లేదని సంఘ్ వర్గాలు తెలిపాయి. పార్టీని తన గుప్పిట్లోకి తీసుకునేందుకు సంఘ్ ప్రయత్నిస్తున్నదని చెప్తున్నారు. ఇటీవల జరిగిన రాష్ట్ర అధ్యక్ష ఎన్నికలను పరిశీలిస్తే ఈ విషయం అర్థం అవుతుందని పేర్కొంటున్నారు. తెలంగాణలో అధ్యక్ష పదవి ఈటల రాజేందర్‌కు ఇస్తారని పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. చివరికి రామచందర్‌రావును ఎంపిక చేశారు. ఏపీ అధ్యక్ష ఎన్నిక సమయంలోనూ బీజేపీలో అనేక కొత్త పేర్లు బయటికి వచ్చినా, ఆరెస్సెస్‌తో అనుబంధం ఉన్న మాధవ్‌నే ఎంపిక చేశారు. ఇతర రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి.ఇలా మెల్లగా పార్టీని తన గుప్పిట్లోకి తెచ్చుకోవాలని ఆరెస్సెస్ భావిస్తున్నట్టు బీజేపీ వర్గాలు చెప్తున్నాయి. అయితే దీని ని నిలువరించేందుకు బీజేపీ నేతలు సైతం ప్రయత్నిస్తున్నట్టు సమాచారం. అందుకే బీజేపీ జాతీయ అధ్యక్షుడి పదవి ఇంకా ఎంపిక కాలేదని చెప్తున్నారు. ఇంతకాలం కుర్చీని ఖాళీగా ఉంచటం కూడా ఇదే మొదటిసారి అని చెప్పుకుంటున్నారు. సమయానికి పదవులు మారిపోతుంటాయని, ఈసారి ఇలా జరగలేదంటే రెండు వ్యవస్థల మధ్య ఘర్షణ కొనసాగడానికి ఇదొక నిదర్శనమని వెల్లడిస్తున్నారు.

# ఆడబిడ్డలను అగౌరవించడమంటే ఇలాంటి వ్యాఖ్యలే నిదర్శనం

(మొదటి పేజీ తరువాయి)

లేఖతో పాటు తనపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలతో కూడిన పెన్ డ్రైవ్ అందజేశారు. చైర్మన్‌కు ఉన్న విచక్షణ అధికారాలను ఉప యోగించి తీన్మార్ మల్లన్న సభ్య త్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తీన్మార్ మల్లన్న తనపై చే సిన వ్యాఖ్యలను శాసన మండలి ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేయాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలోనూ కాల్పు లు జరపలే తెలంగాణ ఉద్యమం ఉ ధృతంగా సాగుతోన్న రోజుల్లోనూ పోలీసులు, నాయకుల గన్ మెన్లు ఏ ఒక్క రోజు కాల్పులు జరిపిన దా ఖలాలు లేవని ఎమ్మెల్సీ కవిత అ న్నారు. ఆదివారం మండలి చైర్మన్ ను కలిసి ఫిర్యాదు చేసిన అనంత రం ఆయన నివాసం ఎదుట మీడి యాతో మాట్లాడారు.తీన్మార్ మల్లన్న తనపై చేసిన వ్యా ఖ్యలపై నిరసన తెలిపేందుకు జాగృ తి కార్యకర్తలు ఆయన కార్యాల యానికి వెళ్లారని తెలిపారు. వాళ్ల దాడి చేస్తేనే తమ వాళ్లు ప్రతిదాడి చేశారని ఇం తమాత్రానికే గన్ ఫైర్ చేస్తారా అని ప్రశ్నించారు. ఒక ఆడ బిడ్డ ప్రశ్నిస్తే సహించలేకపోతున్నా రా అని నిలదీశారు. తాను ఎట్టి ప రిస్థితుల్లోనూ ఊరుకోబోనని తేల్చి చెప్పారు. తాను మామూలు ఆడబి డ్డను కాదు, అగ్గిరవ్వను అని హె చ్చరించారు.సీఎం రేవంత్ రెడ్డి కు టుంబ సభ్యులను సోషల్ మీడి యాలో పోస్ట్ పెట్టారని ఇద్దరు మ హిళా జర్నలిస్టులను అరెస్ట్ చేశా రని తనపై తీన్మార్ మల్లన్న వ్యాఖ్య లు చేసినా సీఎం ఎందుకు స్పందించ లేదని ప్రశ్నించారు. తన కుటుంబ సభ్యులపై ఒకటిరు, తెలంగాణ ఆ డబిడ్డనైన తన వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డ వారిపై మరోలా వ్యవహరి స్తారా అని నిలదీశారు. తీన్మార్ మ ల్లన్నపై సీఎం చర్యలు తీసుకోకపో తే ఈ వ్యాఖ్యలు వెనుక ఆయన ఉ న్నారని భావించాల్సి వస్తుందన్నా రు.జాగృతి కార్యకర్తలపై కాల్పుల ఘట నను సీరియస్ గా తీసుకోవాలన్నా రు. సీఎం, డీజీపీ వెంటనే స్పందించి సమగ్ర దర్యాప్తునకు ఆదేశించాల న్నారు. ఎమ్మెల్సీనైనా తనపై చేసిన వ్యాఖ్యలనే పట్టించుకోకపోతే సా ధారణ మహిళల పరిస్థితి ఏమిట న్నారు. తాను ఏదాదిన్నరగా బీసీల కోసం ఉద్యమిస్తున్నానని.. ఏ ఒక్క రోజు కూడా తాను తీన్మార్ మల్లన్న ను ఒక్కమాట కూడా అనలేదన్నా రు. అలాంటప్పుడు తనపై అనుచి త వ్యాఖ్యలు చేయాల్సిన అవస రం ఏమిటని ప్రశ్నించారు. ఇలాంటి వ్యాఖ్యలతో రాజకీయాల్లోకి రావా లంటేనే మహిళలు భయపడే పరి స్థితి ఇలాంటి ఘటనలతో ఉత్పన్న మవుతుందన్నారు. తీన్మార్ మల్ల న్న బీసీ కాబట్టి ఏది పడితే అది మాట్లాడితే చెల్లుతుందని అను కోవడం సరికాదన్నారు.కాల్పుల ఘటన వెనుక ప్రభు త్వమే ఉందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. జాగృతి కార్యకర్తలపై కాల్పుల ఘటన వెనుక ప్రభు త్వ హస్తం ఉందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. జాగృతి కార్యకర్తలపై కాల్పులు, దాడి, తన వ్యక్తిత్వాన్ని హననం చేసేలా వ్యా ఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్నపై చ ర్యలు తీసుకోవాలని కోరుతూ డీజీ పీ ఆఫీస్ లో ఫిర్యాదు చేశారు. ఆది వారం లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీజీ రమణ కుమార్ ను కలిసి ఫి ర్యాదు అందజేశారు. అనంతరం ఎ మ్మెల్సీ కవిత మీడియాతో మాట్లా డుతూ, తనపై అనుచిత వ్యాఖ్య లు చేసిన తీన్మార్ మల్లన్నపై కంప్లైంట్ చెయ్యడానికి డీజీపీ ఆఫీసుకు వ చ్చామన్నారు. జాగృతి కార్యకర్తలపై తొపాకులతో కాల్పులు జరిపించింది తీన్మార్ మల్లన్న నా, లేక ప్రభు త్వమా అనేది తెలియాలన్నారు.సమగ్ర విచారణ చేయాలని డిమాండ్ చేస్తున్నానని తెలిపారు. ఇంత పెద్ద ఘటనపై ఫిర్యాదు చే యడానికి వస్తే డీజీపీ ఆఫీస్ కు రా లేదు అంటే దీని వెనుక ప్రభుత్వమే ఉందన్న అ నుమానం కలుగుతుం దన్నారు. తీన్మార్ మల్లన్న ఆదేశాల తోనే గన్ మెన్ కాల్పులు జరిపా రని, గన్ మెన్లను వెంటనే డిస్మిస్ చేయాలని డిమాండ్ చేశారు.

# కోట శ్రీనివాసరావు మృతి పట్ల టాలీవుడ్ ప్రముఖుల సంతాపం

(మొదటి పేజీ తరువాయి)

1978లో ప్రాణం ఖరీదు సినిమాతో సినీరంగ ప్రవేశం చేసారు. కోట శ్రీనివాసరావు మృతి పట్ల టాలీవుడ్ ప్రముఖులు తమ సంతాపం వ్యక్తం చేసారు. చిరంజీవి, బ్రహ్మానందం, తనికెళ్ల భరణి, ప్రకాష్ రాజ్, ఆర్ నారాయణ మూర్తి, రాజీవ్ కనకాల, వందేమాతరం శ్రీనివాస్, తమ్మారెడ్డి భరద్వాజ, నిర్మాత బండ్ల గణేష్, పరుచూరి వెంకటేశ్వరరావు, రాజేంద్ర ప్రసాద్, నిర్మాత అచ్చిరెడ్డి, శివాజీ రాజా, రావు రమేష్, సీనియర్ నటులు మురళి మోహన్ తదితరులు కోట భౌతిక కాయానికి నివాళులర్పించారు.అలాగే ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ సీఎం, సినీ నటులు పవన్ కళ్యాణ్ కోట భౌతిక కాయానికి నివాళులర్పించి 'ఆయన మరణ వార్త విని బాధ కలిగింది. నాకు చాలా ఇష్టమైన వ్యక్తి కోట శ్రీనివాసరావు. ఏదైనా అభిప్రాయం చెప్పాలంటే నిర్మొహమాటంగా చెప్పేవారు. అత్తారింటికి దారేది సినిమాలో ఆయనతో కలిసి నటించాను. ఏమైనా ఇబ్బంది పడుతున్నారా అని అడిగితే చనిపోయేంతవరకు నటిస్తారని చెప్పారు. ఆయన మాటలు నన్ను కదిలించాయి. బాబు మోహన్ తో కలిసి ఎన్నో అద్భుతమైన చిత్రాల్లో ఆయన నటించారు. వారి ఇద్దరి కాంబినేషన్ చాలా బాగుండేది. ఎలాంటి పాత్రనైనా అవలీలగా చేయగల గొప్ప నటులు కోట శ్రీనివాసరావు గారు.

# సినిమా రంగం ఒక గొప్ప నటున్ని కోల్పోయింది: కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)

చెరగని ముద్ర వేసుకున్న విలక్షణ నటుడు కోటా అని కేసీఆర్ పేర్కొన్నారు. సినిమా రంగం ఒక గొప్ప నటున్ని కోల్పోయిందని విచారం వ్యక్తం చేస్తూ.. కోట గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.కోట శ్రీనివాసరావు మృతి పట్ల మాజీ మంత్రి హరీశ్ రావు కూడా సంతాపం ప్రకటించారు. ఆయన సేవలు చిరస్థాయిగా గుర్తుండిపోయేలా ఉంటాయని హరీశ్ రావు అన్నారు. ఇక సినిమాటోగ్రఫీ శాఖ మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కూడా కోట శ్రీనివాసరావు మృతి వార్త తెల్లిదిగ్భ్రాంతి చెందిన పేర్కొన్నారు. విలక్షణ పాత్రలతో ప్రేక్షకుల అభిమానాన్ని, ప్రశంసలను పొందారు. నాలుగు దశాబ్దాల సినీ జీవితంలో 750కి పైగా చిత్రాల్లో వివిధ పాత్రలు పోషించి ప్రత్యేక గుర్తింపు పొందారు. పద్మశ్రీ పురస్కారంతో పాటు తొమ్మిది నంది అవార్డులు ఆయన నటనా ప్రతిభకు లభించిన గౌరవాలు అని తలసాని అన్నారు. కోటా మృతితో తెలుగు సినీ పరిశ్రమ తీరని లోటును లోనైంది.

# కోట అస్తమయం...

(మొదటి పేజీ తరువాయి)

కృష్ణాజిల్లా కంకిపాడులో కోటా శ్రీనివాసరావు జ న్మించారు. బాల్యం నుంచి నాటకాలంటే చాలా ఆసక్తి కనబరి చేవే వారు. 1978లో 'ప్రాణం ఖరీదు'తో సినీరంగంలోకి అరంగ్రేటం చేశా రు. కోట శ్రీనివాసరావుకు దర్శక నిర్మాత క్రాంతికుమార్ తొలి అవ కాశం ఇచ్చారు. తన నటన, డైలాగ్ డెలివరీతో విశేష గుర్తింపు తె చ్చుకున్నారు. ఒకే రకమైన పాత్రలకు పరిమితం కాకుండా, హాస్యం, విలనిజం, సెంటిమెంట్, పౌరాణిక%శీ% ఇలా ఏ తరహా పాత్రనైనా తన దైన శైలిలో పండించారు.తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళం భాషల్లోనూ పలు చిత్రాల్లో నటించారు. సినిమాల్లోకి రాకముందు స్టేట్‌బ్యాంకులో పనిచేశారు. సినిమాల్లోనే కాదు.. రాజకీయాల్లోనూ తనదైన ముద్ర వేసుకున్నారు.1990లలో బీజేపీలో చేరిన ఆయన 1999–2004 వరకు విజయవాడ తూర్పు ఎమ్మెల్యేగా పనిచేశారు. వృద్ధాప్య సమ స్యల కారణంగా ఇటీవల కాలంలో సినిమాలకు దూరంగా ఉంటు న్నారు.2023లో వచ్చిన 'సువర్ణ సుందరి' ఆయన చివరి చిత్రం. ప్రతిఘటన, గాయం, తీర్పు, లిటిల్ సోల్జర్స్, గణేష్, చిన్నా, ఆ న లుగురు, పెళ్లైన కొత్తలో చిత్రాలకు గాను నంది అవార్డులు అందుకున్నారు.

# రాజ్యసభకు నలుగురు కొత్త సభ్యుల నామినేట్

(మొదటి పేజీ తరువాయి)

లాయర్ ఉజ్వల్ నిగమ్, సదా నందన్, హర్షవర్ధన్, మీనాక్షి జైన్ లను రాజ్యసభ సభ్యులుగా నామి నేట్ చేశారు.నామినేట్ అయిన వారిలో ఉజ్వల్ దేవరావు నికమ్.. 26/11 ముంబై ఉగ్రవాద దాడులతో సహా అనేక ఉన్నత స్థాయి క్రిమినల్ కేసులను వాదించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్.ఇక సదానందన్ మాస్టే కేరళలో అ ట్టడుగు వర్గాలకు దశాబ్దాలుగా సే వలు అందిస్తున్న సామాజిక కార్య కర్త, విద్యావేత్త. హర్ష్ వర్ధన్ శ్రింగ్లా భారత మాజీ విదేశాంగ కార్యదర్శి, దౌత్యవేత్త. డాక్టర్ మీనాక్షి జైన్ ప్ర ముఖ చరిత్రకారిణి, విద్యావేత్త కా వడం గమనార్హం.

# ఉజ్జయిని అమ్మవారికి పట్టువస్త్రాలు

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించి రాష్ట్రం తరపున పట్టువస్త్రాలను సమర్పించారు. ఆలయ అర్చకులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ఘనంగా సత్కరించారు. ముఖ్యమంత్రి వెంట మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, దానం నాగేందర్, ఎంపి అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రాకతో భక్తులను కాసేపు నిలుపుచేశారు. భక్తులకు అభివాదం చేసుకుంటూ అమ్మవారిని దర్శించుకొని వెళ్లిపోయిన తరువాత తిరిగి భక్తులు యదావిధిగా అమ్మవారిని దర్శించుకున్నారు.ద

# మిమ్మల్ని రాజకీయంగా పాతాళానికి తొక్కేస్తాం: తీన్మార్ మల్లన్న

(మొదటి పేజీ తరువాయి)

ఆమె కుటుంబం హత్యయత్నానికి పాల్పడ్డారని ఆరోపించారు. కవిత అనుచరుల దాడిలో తన చేతికి గాయమైందని.. తన గన్‌మెన్ నుంచి తుపాకీ లాక్కొని కాల్పులు జరిపేందుకు ప్రయత్నించారని ఆయన అన్నారు.హైదరాబాద్‌లో మల్లన్న మీడియాతో మాట్లాడుతూ.. "ఈ తరహా దాడులతో బీసీల ను, అణగారిన వర్గాలను అధికారంలోకి తీసుకొచ్చేందుకు మేం చేసే ప్రయత్నం కొంచెం కూడా తగ్గదు. ఇలాంటి వాటికి నేను భయపడను. మరింత ఉత్సాహంతో ముందుకు వెళ్తాం. రాణి పెట్టుకో ండి.. రానున్న ముద్దెల్లో మిమ్మల్ని రాజకీయంగా పాతాళానికి తొక్కే బాధ్యత మాది. బీసీల సమస్య ల పరిష్కారానికి ప్రభుత్వానికి మేం సలహాలు ఇస్తున్నాం. పొరపాట్లు జరిగితే ప్రభుత్వం సరి చేసుకు ంటోంది కవితకు ఎందుకు బాధ. ఉనికి కోసం కెసిఆర్‌ను అడగాలి. కెసిఆర్, కెటిఆర్‌పై ఉన్న కోపం మాపై చూపిస్తామంటే ఎలా? ఇలాంటి దాడులతో ప్రజల్లో చులకన అవుతారు. సహచర ఎమ్మెల్సీపై దాడులకు ప్రేరేపించిన కవిత ఎమ్మెల్సీ సభ్యత్వాన్ని రద్దు చేయాలి" అని అన్నారు.

# బిసి మహిళా నేతలపై నిస్సిగ్గుగా దాడులు చేయిస్తున్నారు: జగన్

**అమరావతి, జూలై 13:** మహిళలపై దాడి శాడిజానికి పరాకాష్ట అని మాజీ సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. వైఎస్‌ఆర్ సిపి నేతలపై వరుస దాడులు చేయించడమే కాదని బిసి మహిళా నేతలపై నిస్సిగ్గుగా దాడులు చేయిస్తున్నారని అన్నారు. టిడిపి గూండాల దాడులపై జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జగన్ మీడియాతో మాట్లాడుతూ..బిసి వర్గానికి



చెందిన ఉప్పాల హారికపై దాడి చేయిస్తారా? ఇలా చేయడం ఏమన్నా గొప్పపనా? అని ప్రశ్నించారు. దీన్ని పరిపాలన అనరు ఎపి సిఎం చంద్రబాబునాయుడు శాడిజం అంటారని అన్నారు.రాజకీయ పార్టీగా తమ కార్యక్రమాలు తాము చేసుకోకూడదా? అని మహిళా నేతల కార్యక్రమానికి హాజరు కాకూడదా అని నిలదీశారు. తమ నేతలను ఎందుకు హౌస్ అరెస్ట్ చేయాల్సి వచ్చిందని, కేతిరెడ్డి పెద్దారెడ్డి విషయంలోనూ తమరు ఇలాగే చేయిస్తున్నారని మండిపడ్డారు. హైకోర్టు ఆదేశాలున్నా సొంతింటికి వెళ్లనీయడం లేదని, నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ ఇంటిపైనా ప్లాన్ ప్రకారం దాడి చేయించారని, ప్రసన్న కుమార్ రెడ్డి ఎదురు కేసు పెట్టారని తెలియజేశారు. దాడి చేయించిన ఎమ్మెల్యేపై, అనుచరులపై ఎలాంటి చర్యలు లేవు అని విమర్శించారు. ఇది శాడిజం? పైశాచికత్వం కాదా? అని రాజకీయ కక్షలతో దుష్ట సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారని జగన్ ధ్వజమెత్తారు.

# గూడ్స్ రైలులో భారీ అగ్నిప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

గురించి సమాచారం అందుకున్న అగ్నిమాపక దళం, వెంటనే భారీ ఎత్తున చేరుకొని మంట లను ఆర్పడానికి చాలా కష్టపడుతోంది. మంట లను ఆర్పడానికి 10కి పైగా అగ్నిమాపక యం త్రాలతో శ్రమించారు. మంటలు కారణంగా అరక్కోణం మీదుగా వచ్చిన సెంట్రల్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను వివిధ ప్రదేశాలలో నిలిపివేశారు. అలాగే, ఉదయం 5.50 గంటలకు బయలుదేరాల్సిన మైసూర్ వందే భారత్ రైలును చెన్నై సెంట్రల్ రైల్వే స్టేషన్‌లో నిలిపివేశారు. ఉదయం 6 గంటలకు బయలుదేరాల్సిన మైసూర్ శతాబ్ది రైలును కూడా నిలిపివేశారు.దీని ప్రకారం చెన్నై సెంట్రల్ నుండి కర్ణాటక, వివిధ ప్రాంతాలకు వెళ్లే రైళ్లను నిలిపివేశారు. దీనితో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురివుతున్నారు.

# సామాజిక న్యాయం చేస్తున్న సిఎంకు బీసీలు అంతా రుణపడి ఉంటారు: కె. వెంకటేష్.



**చాంద్రాయణగుట్ట:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మక నిర్ణయమని రాజకీయాలలో బీసీల దశ మారనుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ ఇంచార్జి కె.వెంకటేష్ అన్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ... దేశ చరిత్రలోనే బీసీలకు అత్యధికంగా రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఆర్డినెన్స్ తీసుకురావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయంతో రాజకీయంగా బీసీలకు మహర్దశ రానుందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ 42 శాతం రిజర్వేషన్లలోను కులవర్గీకరణ చేసి రాష్ట్రంలో సుమారు పదిహేను లక్షల పై ఉన్న మేరు కులస్తును బీసీ డి నుంచి బీసీ ఎ లోకి మార్చి కాంగ్రెస్ పార్టీ తరఫున ఎక్కువ సీట్లు ఇవ్వాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటూ సామాజిక న్యాయం దిశగా పాలన చేస్తు అన్ని వర్గాలకు పెద్ద పీట వేస్తూ సమన్యాయం జరిగేలా నిర్ణయాలు తీసుకుంటూ పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్రంలోని బీసీలు అంతా ఋణపడి ఉంటామన్నారు

# సైబర్ నేరాల పట్ల ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలి

**- ముఖ్యగా ప్రధానమంత్రి కిసాన్ యోజన, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా %ూజూ౧% అనే లింక్ లను వాట్సాప్ ఇతర సోషల్ మాధ్యమాలలో ఓపెన్ చేయరాదని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ జిల్లా ప్రజలకు పలు సూచనలు**



**నల్గొండ 13 జూలై( న్యూస్ : 9** ప్రధానమంత్రి కిసాన్ యోజన పథకం, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రివార్డ్స్ అనే వాట్సాప్ లింక్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని నల్గొండ జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ శరత్ చంద్ర పవార్ఇటీవలి ఓ ప్రకటనలో నల్గొండ జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలనిముఖ్యంగా పీఎం కిసాన్ యోజన, ఎస్బిఐ రివార్డ్స్‌కు సంబంధించిన పేరుతో వాట్సాప్,టెలిగ్రామ్,మరియు వివిధ సోషల్ మీడియా ప్లాట్ ఫారమ్‌ల ద్వారా ప్రసారం చేయబడే అనవసర లింక్‌లపై క్లిక్ చేయకుండా ఉండాలని హెచ్చరించారు. ఈ లింక్‌లు తరచుగా నకిలీ %ూౄాఖ% అనే మొబైల్ అప్లికేషన్ ఫైల్‌లకు దారితీస్తాయని సైబర్ నేరస్థులు పీఎం కిసాన్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రివార్డ్స్ వంటి పేర్లతో ఇటువంటి లింక్‌లను మెసేజింగ్ యాప్‌లు మరియు సోషల్ మీడియా ద్వారా పంపిణీ చేస్తున్నారని పేర్కొన్నారు. ఎవరైనా పొరపాటున ఈ లింక్‌లపై క్లిక్ చేసి యాప్‌ను ఇన్‌స్టాల్ చేస్తే, వారి ఫోన్ హ్యాక్ చేయబడవచ్చునని దీని వలన నేరస్థులకు ఇవి అందుబాటులోకి వస్తాయని వాటి ద్వారా ఓటీపీలు( వన్ టైం పాస్వర్డ్ ) బ్యాంక్ ఖాతా వివరాలు వ్యక్తిగత సమాచారంఫోన్ యాక్సెస్ చేయబడుతుంది ఆ తర్వాత, బాధితుడి వాట్సాప్ ఖాతా హైజాక్ చేయబడవచ్చని మరియు అదే నకిలీ లింక్ బాధితుడి ఫోన్‌లోని కాంటాక్ట్‌లకు దానంతటికీ అదే ఫార్వార్డ్ చేయబడుతుందని, దీనివల్ల స్కామ్ మరింత వ్యాప్తి చెందుతుందని వివరించారు. ఇటువంటి సంఘటనలకు సంబంధించి ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అనేక ఫిర్యాదులు నమోదయ్యాయని. కావున ఈ ఆర్థిక మోసాల బాధితులు ఆర్థిక నష్టాలు,అనధికార లావాదేవీలు మరియు డేటా గోప్యతా ఉల్లంఘనలకు గురయ్యారనే అనుమానాస్పద వాట్సాప్ లింక్‌లపై క్లిక్ చేయవద్దునని వారికైనా పీఎం కిసాన్ యోజన లేదా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రివార్డ్స్ అనే పేరుతో ఏదైనా అనుమానాస్పద %ూౄాఖ% ఫైల్‌లు లేదా లింక్‌లను స్వీకరిస్తే, వాటిని వెంటనే తొలగించాలని తద్వారా మీ వ్యక్తిగత వివరాలు,బ్యాంకింగ్ సమాచారం లేదా బ్యాంకు ఖాతాలను ఎవరితోనూ పంచుకోకూడదని ప్రభుత్వ సంస్థలు అలాంటి సమాచారాన్ని ఎప్పుడూ అడగవని తెలియజేయడం జరిగింది. ఎవరైన అలాంటి సంఘటనలను ఎదుర్కొంటే, వాటిని వెంటనే ఈ అంశాల ద్వారా తెలుసుకోవాలని జిల్లా ప్రజలకు తగిన సలహా ఇస్తున్నామని తెలిచేయ్యటం జరిగింది. అలాగే సైబర్ క్రైమ్ పోర్టల్ లో లేదా టోల్-ఫ్రీ నంబర్ 1930 కు కాల్ చేసి ఫిర్యాదు చెయ్యాలని తెలియజేస్తూఅప్రమత్తంగా ఉండాలని మరియు డిజిటల్ మోసం నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవాలని తెలియజేయడం జరిగింది.

# తీన్మార్ మల్లన్న పై దాడిని తీవ్రంగా ఖండించిన కోట్ల వాసుదేవ్



**హస్తినాపురం జూలై 13** న్యూస్ ఆఫీస్ కు జాగృతి కార్యకర్తలు అధిక సంఖ్యలో వచ్చి దాడి చేయడం తెలంగాణ బిసి పొలిటికల్ జేఏసీ రాష్ట్ర నాయకులు బీసీ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షుడు కోట్ల వాసుదేవ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం ఇది సరైన పద్ధతి కాదు తీన్మార్ మల్లన్న తప్పుగా మాట్లాడి ఉంటే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలి. లేదా కోర్టును ఆశ్రయించాలి. ఇలా దౌర్జన్యం చేయడం మీరు సమాజానికి ఏం చెప్పాలనుకుంటున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి చంద్రశేఖర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు

**మెదక్ రూలర్ జులై 13**



ఆదివారం మెదక్ మండలం పేరూరు గ్రామంలో రైతుల పంట పొలాలను క్షేత్రసాధయిలో కలెక్టర్ పరిశీలించారు. రైతులతో కలెక్టర్ నేరుగా మాట్లాడుతూ నిరంతర విద్యుత్ సరఫరా గురించి, యూరియా ఇతర పురుగు మందుల సరఫరా, గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# వైద్య సిబ్బంది పనితీరు బెశ్ కలెక్టర్

**- అన్ని పని దినాల్లో అందుబాటులో వైద్య అధికారులు సిబ్బంది**
**- పాపన్నపేట మండలం పాడిచాన్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని**
**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్.. పాపన్నపేట మండలం మెదక్ జులై 13**
జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న వైద్యాధికారులు సిబ్బంది పనితీరు బేష్ అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు. ఆదివారం పాపన్నపేట మండలం పొడిచన్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. పీహెచ్ సీలోని హాజరు పట్టికను తెప్పించుకుని పరిశీలించారు. ప్రతి రోజు ఇన్ పేషెంట్లు అవుట్ పేషెంట్లు ఎంత మంది వస్తున్నారు. మందులు అందుబాటులో ఉన్నాయా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. నిరంతరం వైద్యసేవలు అందుతున్నాయని రోగులు చెప్పడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# ఘనంగా శ్రీ మాత నల్ల పోచమ్మ అమ్మవారికి బోనాలు

**- బోనమెత్తిన మెదక్ మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి.**



**మెదక్ జులై 13**
ఆదివారం మెదక్ జిల్లా కేంద్రంలో ఆషాడ మాసం పురస్కరించుకొని పట్టణ ముదిరాజ్ సంఘం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బోనాల పండుగ జాతర వైభవంగా నిర్వహించారు. ఈ బోనాల పండుగ ఉత్సవాలలో మెదక్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం.పద్మ దేవేందర్ రెడ్డి పాల్గొని మహిళలతో కలిసి బోనం ఎత్తుకొని నల్ల పోచమ్మ తల్లికి సమర్పించారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో జీవించాలని తెలంగాణ రాష్ట్రంలో వర్షాల సంవృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని నల్ల పోచమ్మ తల్లిని కురుకున్నారు. అనంతరం ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షులు సున్నం నరేష్,సభ్యులు మాజీ ఎమ్మెల్యే గారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల. మల్లికార్జున్ గౌడ్, పట్టణ పార్టీ కన్వీనర్ మాజీ కౌన్సిలర్ మామిళ్ల. ఆంజనేయులు, కో కన్వీనర్ గడ్డమీద కృష్ణ గౌడ్ లింగారెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఆర్కే శ్రీనివాస్, న్యాయవాది జీవన్ రావు, నాయకులు గౌస్, సంతోష్, ముదిరాజ్ సంఘం నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పాతబస్తీలో అంగరంగ వైభవంగా అమ్మ వారి సామూహిక ఘట స్థాపన ఊరేగింపు







**- పోతురాజు నృత్యాలు...డప్పు చప్పుళ్ల మధ్య కొనసాగిన సామూహిక ఘట స్థాపన ఊరేగింపు...**

**చాంద్రాయణగుట్ట,** : ఆషాడమాసం బోనాల జాతర ఉత్సవాలలో భాగంగా ఆదివారం సాయంత్రం అమ్మవారి ఘటస్థాపన సామూహిక ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది. మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ గోపిశెట్టి రాఘవేందర్ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ ఊరేగింపు మేళతాళాలు... డప్పు దరువులు... బ్యాండ్ మేళాలు.... వేప కొమ్మలతో శివ సత్తులు, పోతురాజులు, కళాకారుల నృత్యాలు దారి పొడవున భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. శాలిబండలోని కాశీ విశ్వనాథ ఆలయం నుంచి ప్రారంభమైన ఈ ఘటస్థాపన ఊరేగింపు లాల్దర్వాజా మోడ్ మీదుగా ఆయా ఆలయాలకు చేరుకుంది. సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా..తెలంగాణ సంస్కృతి, సంప్రదాయం, ఆచార వ్యవహారాలకు అద్దం పట్టే విధంగా పాతబస్తీలో ఆషాడమాసం బోనాల జాతర ఉత్సవాలు ప్రతి ఏటా కన్నుల పండువగా జరుగుతాయి. తెలంగాణ జిల్లాలలోనే అత్యంత వైభవంగా జరిగే ఈ ఉత్సవాలు పాతబస్తీకి ప్రత్యేకంగా నిలుస్తాయి. నిజాం కాలం నుంచి ఇక్కడి అమ్మవారి దేవాలయాలలో పూజలు నిర్వహించి అమ్మవారికి ప్రత్యేకంగా తయారు చేసిన బోనంను సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ నేపథ్యంలోనే ఈసారి కూడా పాతబస్తీలో బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం సాయంత్రం పాతబస్తీ శాలిబండ కాశీ విశ్వనాథ దేవాలయం నుంచి ప్రారంభమైన అమ్మవారి ఘట స్థాపన ఊరేగింపు కార్యక్రమం కన్నుల పండువగా కొనసాగింది. అమ్మవారి ఘటస్థావన సామూహిక ఊరేగింపుకు హాజరైన స్థానిక భక్తులు...దారి పొడవున బారులుతీరి ఘటాలకు సాకపెట్టి టెంకాయలు కొట్టి స్వాగతం పలికారు. సామూహిక ఘటాల ఊరేగింపులో పాల్గొన్న వివిధ దేవాలయాల అమ్మవారి ఘటాలు...లాల్ దర్వాజా సింహవాహిని మహంకాళి ఘటం, ఉప్పుగూడ శ్రీ మహంకాళి అమ్మవారి ఘటం, గౌలిపురా శ్రీ మహంకాళి మాతేశ్వరీ భారతమాత, కోట మైనమ్మ అమ్మవారి ఘటం, సుల్తాన్షాహి జగదాంబ మహంకాళి అమ్మవారి ఘటం, మురాద్ మహల్ శ్రీ మహంకాళి అమ్మవారి ఘటం, సుల్తాన్షాహి బంగారు మైనమ్మ అమ్మవారి ఘటం, గౌలిపురా శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి ఘటం, రాంబక్షి బండ శ్రీ అమ్మవారి ఘటం, బేలా ముత్యాలమ్మ అమ్మవారి ఘటం, హరిబౌలి బంగారు మైసమ్మ అమ్మవారి ఘటం, హరిబౌలి శ్రీ అక్కన్న మాదన్న అమ్మవారి ఘటం, రాంసింగ్పుడా శ్రీ బంగారు మైసమ్మ మహంకాళి దేవాలయం అమ్మవారి ఘటం, సుల్తాన్ హి శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఘటం, గౌలిపురా బంగారు మైసమ్మ అమ్మవారి ఘటాలతో పాటు మరికొన్ని దేవాలయాల అమ్మవారి ఘటాలు భక్తుల కోలాహల నడుమ ముందుకు సాగాయి. అమ్మవారి ఘటాల వెంట ఆయా దేవాలయాల కమిటి ప్రతినిధులున్నారు. ఊరేగింపు సుందరంగా పోలీసులు ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు...దక్షిణ మండలం డీసీపీ స్నేహా మెహ్రా, టాస్క్ ఫోర్స్ డీసీపీ అందె శ్రీనివాస్, ఛత్రినాక ఏసీపీ సిహెచ్.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఊరేగింపు సందర్భంగా ట్రాఫిక్ కు అంతరాయం కలుగకుండా ట్రాఫిక్ పోలీసులు తగిన చర్యలు తీసుకున్నారు. లాల్ దర్వాజ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన స్వాగత వేదికపై నుంచి ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటి అధ్యక్షులు గోపిశెట్టి రాఘవేందర్ పాటు పలువురు ప్రముఖులు అమ్మవారి ఘటాలకు స్వాగతం పలికారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా దక్షిణ మం డలం టాస్క్ ఫోర్స్ పోలీసులు ఊరేగింపు సందర్భంగా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వ్యవహరించారు.

# రైతులకు ఎరువులు సకాలంలో అందేలా పటిష్ట చర్యలు కలెక్టర్

**రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం**
**జిల్లా మొత్తంలో 4675.89 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు**
**జిల్లాలో పుష్కలంగా యూరియా మరియు ఇతర ఫెర్టిలైజర్స్ కలెక్టర్**
**ఎరువుల కొరత లేదు**
**వ్యవసాయ సిబ్బందితో ప్రతిరోజు మానిటరింగ్**
**పాపన్నపేట మండలం లక్ష్మీ నగరం గ్రామంలో పురుగు మందుల దుకాణాన్ని పరిశీలించిన కలెక్టర్**
**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**
**రైతులకు ఎరువులు సకాలంలో అందేలా పటిష్ట చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు**



**పాపన్నపేట,జులై,13,**
ఆదివారం జిల్లా కలెక్టర్ పాపన్నపేట మండలం లక్ష్మీనగరం గ్రామం ఎరువులు, మరియు పురుగు మందుల దుకాణాన్ని కలెక్టర్ పరిశీలించారు .యూరియా, కాంప్లెక్స్ ఎరువుల నిల్వ, అమ్మకాలు ఈ పాస్ యంత్రంలో నమోదు వివరాలు, దుకాణం, గోదాంలోని ఎరువులు, పురుగు మందుల నిల్వలను పరిశీలించారు. ప్రస్తుతం యూరియా, కాంప్లెక్స్ ఎరువులు, పొటాష్ అందుబాటులో ఉన్నట్లు, యూరియాకు ఎలాంటి ఇబ్బంది లేదని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందనిజిల్లాలోని అన్ని గ్రామాలకు ప్రణాళిక బద్ధంగా, వివిధ పంట దశల ఆధారంగా రైతులకు సరిపడా యూరియా మరియు ఎరువులు ప్రభుత్వం నుండి అందజేయబడుతోందని అన్నారు. జిల్లా మొత్తంలో 4675.89 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలుఉన్నాయన్నారు. మండలంలోని వివిధ గ్రామాలను, ఎరువుల విక్రయ కేంద్రాలకు మ్యాపింగ్ చేయాలని, వ్యవసాయ సిబ్బందిని ఆదేశించినారు. ఎరువుల విక్రయ కేంద్రాల నిర్వహకులు ప్రతిరోజు సమయపాలన పాటించి,వచ్చిన ఎరువులను క్రమ పద్ధతిలో రైతులకు అందించాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# రైతులకు ఇబ్బంది లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.

**పాపన్నపేట,జులై,13,**
ఆదివారం పాపన్నపేట మండలం పొడిచాన్ పల్లి సబ్ స్టేషన్ ను పరిశీలించారు. జిల్లాలో విద్యుత్ ఎంత వినియోగం ఉంది, దానికి తగ్గట్లు శాఖ పరంగా తీసుకుంటున్న చర్యల పై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఇబ్బంది లేకుండా ప్రణాళిక బద్ధంగా నిరంతరం విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు తెలిపారువిద్యుత్ సరఫరాలో లోటుపాట్లు తలెత్తినా ఎడల యుద్ధ ప్రాతిపదికన సమస్యను పరిష్కరించడంతోపాటు మళ్లీ సమస్య పునరావృతం కాకుండా ప్రత్యేక బృందాల ద్వారా చర్యలు తీసుకుంటున్నావన్నారు. ఎలాంటి ఓవర్ లోడ్ లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా కు చర్యలు చేపట్టాలని కలెక్టర్ విద్యుత్ అధికారులకు సూచించారు. జిల్లాలో ఎక్కడ విద్యుత్ అంతరాయం ఏర్పడినా



వెంటనే 1912 కు టోల్ ఫ్రీ నెంబర్ కు విద్యుత్ వినియోగదారులు ఫోన్ చేసే విధంగా ప్రజలకు ఈ నెంబర్ తెలిసే విధంగా ప్రచారం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# మెడికల్ మాఫియా చేతివాటం లైసెన్స్ కావాలంటే లంచం పెట్టాల్సిందే



**గద్వాల అర్బన్, జూలై 13:** మెడికల్ షాప్ లైసెన్స్ కావాలంటే లంచం ఇవ్వాల్సిందేనని మెడికల్ అసోసియోషన్ నిర్మొహమాటంగా చెప్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లాలో ఏ మూలాన అయినా సరే మెడికల్ షాపు పెట్టాలంటే వారికి కప్పం కట్టాలని.. లేనట్లయితే లైసెన్స్ జారీ చేసే విషయంలో కాలయాపన చేస్తున్నారని దరఖాస్తుదారులు వాపోతున్నారు. జాప్యానికి కారణమేంటని మెడికల్ అసోసియేషన్ సభ్యులను ఆరతీయగా పలానా వారికి డబ్బులు ముట్టచెప్పారా, లేనట్లయితే లైసెన్స్ ఎలా వస్తుందని అంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కో లైసెన్స్ కోసం రూ.30 వేల నుంచి రూ.50 వరకు ఖర్చవుతున్నట్లు తెలుస్తున్నదిఔషధ నియంత్రణ కార్యాలయానికి సంబంధించి గతంలో అన్నీ తానై వ్యవహారాలు నడిపిన వ్యక్తే.. ప్రస్తుతం లైసన్స్ జారీ చేసే వ్యవహారంలో కూడా కీలకంగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం. దరఖస్తుదారుల వివరాలు సేకరించి వారి వద్ద పైసలు వసూలు చేసి లైసన్స్ ఇచ్చేవారికి ముట్టచెప్పడం అతని వృత్తిలా మారిపోయింది. ఇలా జిల్లాలో కొన్ని వందల లైసెన్సులు జారీ చేసి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసిన్నట్లు సమాచారం. అలాగే తనీఖీలు నిర్వహించిన అనంతరం మెడికల్ షాపు నిర్వహకుల వద్ద వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

# కేసీఆర్ కిట్లను పంపిణీ చేసిన మాజీ సర్పంచ్ మీనాక్షి గాడ్గే

**ఆదిలాబాద్ :** బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేసీఆర్ కిట్లు బాలింతలకు, శిశువులకు ప్రయోజనకరంగా మారగా.. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని నిలిపివేసింది. దీంతో బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు స్వయంగా కేసీఆర్ కిట్ల పంపిణీ శ్రీకారం చుట్టారు. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం ముక్రా( కే )మాజీ సర్పంచ్ మీనాక్షి గాడ్గే, మాజీ ఎంపీటీసీ గాడ్గే సూభాష్ దంపతులు గ్రామంలో 24 మంది బాలింతలకు కేసీఆర్ కిట్లు అందజేశారు. తల్లి, శిశువుకు ఉపయోగపడే అన్ని రకాల వస్తువులను ఈ కిట్లో పొందుపరిచారు.ఒక్కో కిట్టు విలు రూ.7 వేలు ఉంటుందని మాజీ సర్పంచ్ తెలిపారు. ఈ సందర్భంగా మీనాక్షి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని 'గిఫ్ట్ ఏ స్మైల్'లో భాగంగా 24 మంది మహిళలకు కేసీఆర్ కిట్లను పంపిణీ చేశామన్నారు.



బాలింతల కోసం మానవీయ కోణంలో అలోచించి నాడు కేసీఆర్ ప్రభుత్వం డెలివరీ అయినా ప్రతి మహిళలకు కేసీఆర్ కిట్లను పంపిణీ చేసేదన్నారు.కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మహిళలకు కేసీఆర్ కిట్లను ఇవ్వడం బంద్ చేసి రేవంత్ రెడ్డి మోసం చేసాడని విమర్శించారు. ప్రభుత్వ దవాఖానలో ప్రసుతి అయిన ప్రతి మహిళకు కేసీఆర్ కిట్ ఇచ్చి ఆదుకొన్న గొప్ప ముఖ్యమంత్రి కేసీఆర్ అని, అదే మహిళలకు మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. ఇక నుంచి గ్రామంలో డెలివరీ అయిన ప్రతి మహిళకు 'గిఫ్ట్ ఏ స్మైల్' లో భాగంగా కేసీఆర్ కిట్లను పంపిణీ చేస్తామని మీనాక్షి తెలిపారు.

# మిషన్ గోషామహల్ హ్యాట్రిక్ స్థానంపై బీజేపీ ఫోకస్

**హైదరాబాద్:** గ్రేటర్ హైదరాబాద్ లో బీజేపీకి పట్టున్న నియోజకవర్గాల్లో గోషామహల్ ఒకటి. 2014, 2018, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో గోషామహల్ స్థానంలో హ్యాట్రిక్ విజయాలు నమోదు చేసింది ఆ పార్టీ. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో గోషా మహల్ స్థానం ఒకటే బీజేపీ పరువు నిలబెట్టింది. అలాంటి స్థానంపై రాజాసింగ్ రాజీనామాతో పట్టు కోల్పోకూడదని భావిస్తోంది కమలం పార్టీ. అందుకే వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. రాజకీయ వ్యూహంలో భాగంగానే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు అభినందన సభను నేతలు గోషామహల్‌లో ఏర్పాటు చేశారు.ఎంఐఎంకు కంచుకోటలాంటి పాతబస్తీలో తన హిందుత్వ అజెండాతో సై అంటే సై అంటూ రాజకీయం నడిపించారు రాజాసింగ్.. దీంతో గత హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికల్లో గోషా మహల్ పరిధిలోని అన్ని కార్పొరేట్ స్థానాలను కైవసం చేసుకుంది భారతీయ జనతా పార్టీ. వచ్చే ఎన్నికల్లో కూడా అదే ఉత్సాహంతో పనిచేసి పాతబస్తీలో తన పట్టును నిలుపుకోవాలని ఆ పార్టీ భావిస్తోంది. అదే లక్ష్యాన్ని



రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు పార్టీ శ్రేణుల ముందు ఉంచారు.సిట్టింగ్ స్థానంపై పట్టు నిలుపుకునే ప్రయత్నం.. ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్‌లో బీజేపీకి బలమైన నేతలతో పాటు క్యాడర్ ఉంది. హైదరాబాద్ కార్పొరేషన్ కేంద్రమంత్రి కిషన్ రెడ్డితో పాటు ఎంపీ లక్ష్మణ్, ప్రస్తుత రాష్ట్ర చీఫ్ రామ్‌చందర్‌రావు వంటి లీడర్లు భాగ్యనగరం నుంచే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గ్రేటర్‌లో ఆ పార్టీ 40 మందికి పైగా కార్పొరేటర్లు ఉన్నారు. పాతబస్తీలో ఎంఐఎం తర్వాత రెండో స్థానంలో తన ఉనికిని చాటుకుంటోంది బీజేపీ. అందుకే అక్కడ బలమైన రాజకీయ శక్తిగా ఎదగాలని భావిస్తోంది. అక్కడ ఎంఐఎం పార్టీని ఢీకొడితే గ్రేటర్‌లో మంచి పట్టు వస్తుందని లెక్కలు వేసుకుంటోంది అలాగే గోషామహాల్ బీజేపీకి సిట్టింగ్ స్థానం కావడంతో ఆ సీటును ఎలాగైనా నిలబెట్టుకోవాలని భావిస్తోంది. అందుకే పక్కాగా వ్యూహాలు రచిస్తున్నారు. మరి గోషామహాల్‌లో ఓ వైపు రాజాసింగ్‌ను మరోవైపు ఎంఐఎంను ఎదుర్కొనే ఆ నేత ఎవరో చూడాలి.

# కార్మికుల పక్షాన ఎల్లవేళలా పోరాడుతా

## ఆటో డ్రైవర్ల సమస్యలపై ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి, జూలై 13 :** ఎన్నికల ముందు ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ సేఫ్టీ టాక్సీ డ్రైవర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర సమితి కార్మిక విభాగం నూతన కమిటీ సభ్యులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని హృదయపూర్వకంగా కలిసి తమ సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు.వెంటనే ఎమ్మెల్యే నూతన కమిటీ సభ్యులనశాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. కార్మికుల పక్షాన ఎల్లవేళలా పోరాడుతానని మీకు తోడుగా ఉంటానని భరోసా ఇచ్చారు. అదేవిధంగా కార్మికులకు సోషల్ సెక్యూరిటీ ఇన్సూరెన్స్ కింద ఐదు లక్షల ఇన్సూరెన్స్ స్కీమును రెన్యువల్ చేయాలని.. డ్రైవర్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసే విధంగా పోరాడుతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఆత్తిన మోని నగేష్ కుమార్, వీరయ్య, షఫీహుద్దీన్, రాజు యాదవ్, ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్లకు తెలంగాణ ప్రభుత్వం గుడ్‌న్యూస్ ఉచితంగా రూ.50 వేలు అందజేత

**హైదరాబాద్:** దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్లు సామాజికంగా, ఆర్థికంగా స్వావలంబిగా మారేందుకు తెలంగాణ ప్రభుత్వం మరోసారి ముందుకొచ్చింది. వ్యవసాయం, సేవా రంగాలు, స్వయం ఉపాధి పరిశ్రమల ద్వారా వారికీ జీవనోపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి పునరావాస పథకాలను చేపట్టింది. దివ్యాంగులు సాధారణంగా జీవించేందుకు, ఉపాధి అవకాశాలు పొందేందుకు ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రత్యేక సబ్సిడీ పథకం అందిస్తోంది. కరీంనగర్ జిల్లాలో 21 యూనిట్లు మంజూరయ్యాయి.పథకం సబ్సిడీ వివరాలుపథకం వివరాల విషయానికి వస్తే బ్యాంకు లింకేజీ అవసరం లేకుండానే 100 శాతం సబ్సిడీతో రూ.50,000, 80 శాతం సబ్సిడీతో రూ.1,00,000, 70 శాతం సబ్సిడీతో రూ.2,00,000, 60 శాతం సబ్సిడీతో రూ.3,00,000 వరకు లోన్ సదుపాయాన్ని కల్పిస్తోంది. ఈ పథకం కోసం జూలై 14 నుండి 31, 2025 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. మరింత సమాచారం కోసం ఈ లింక్ ను సందర్శించండి.పథకానికి అర్హతలు.అర్హతల విషయానికి వస్తే కనీసం లబ్ధిదారులకు 40%




దివ్యాంగత్వం ఉండాలి. వయసు 21 నుండి 55 సంవత్సరాల మధ్య ఉండాలి. గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.5 లక్షలు లోపు, పట్టణాల్లో రూ.2 లక్షలు లోపుగా ఆదాయ పరిమితి నిర్దేశించారు. గత 5 సంవత్సరాల్లో ఏ ఇతర ప్రభుత్వ సబ్సిడీ తీసుకోకుండా ఉండాలి. దరఖాస్తుల పరిశీలన అనంతరం, జిల్లా స్థాయి సెలెక్షన్ కమిటీ ద్వారా ఎంపిక చేయనున్నట్టు జిల్లా అధికారులు తెలిపారు నిరుద్యోగ ట్రాన్స్‌జెండర్ల కోసం నైపుణ్య శిక్షణ..మరోవైపు నిరుద్యోగ ట్రాన్స్‌జెండర్ల ఆర్థిక స్వావలంబనను పెంపొందించేందుకు ప్రభుత్వం వివిధ రంగాల్లో నైపుణ్య శిక్షణ కల్పించనుంది. ఇందులో భాగంగా డ్రైవింగ్, ఫోటోగ్రఫీ వీడియో గ్రఫీ, బ్యూటీషియన్, జ్యూట్ బ్యాగ్ టైలరింగ్, లాజిస్టిక్స్ సప్లై చైన్ వంటికి కోర్సులను నేర్పించేందుకు ప్రభుత్వ చర్యలు చేపట్టింది. వీటిలో శిక్షణ పూర్తయిన తర్వాత ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించే అవకాశం ఉంటుంది. జూలై 23,2025తో వీటి దరఖాస్తు తేదీ ముగుస్తుంది. తెలంగాణ రాష్ట్రానికి చెందిన నిరుద్యోగ ట్రాన్స్‌జెండర్లకే ఈ అవకాశం ఉంటుంది.సంబంధితశిక్షణపై ఆసక్తి, ప్రాథమిక అర్హత ఉండాలి.

# హెూటల్ రూమ్‌లో భార్యతో గొడవ..

## ఆరేళ్ల కుమారుడ్ని కొట్టి చంపిన తండ్రి




**పాట్నా:** హెూటల్ రూమ్‌లో బస చేసిన భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. ఈ నేపథ్యంలో ఆ వ్యక్తి ఆరేళ్ల కుమారుడ్ని కొట్టి చంపాడు. ఆ తర్వాత అక్కడి నుంచి పారిపోయాడు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆ హెూటల్ వద్దకు చేరుకున్నారు. బీహార్ రాజధాని పాట్నాలో ఈ సంఘటన జరిగింది. ప్రభాకర్ మహతో అనే వ్యక్తి తన భార్య, ఆరేళ్ల కుమారుడితో కలిసి పాట్నా చూసేందుకు శనివారం అక్కడకు చేరుకున్నాడు. పాట్నా రైల్వే స్టేషన్ సమీపంలోని ఒక హెూటల్‌లో వారు బస చేశారు.కాగా, శనివారం రాత్రి ఆ హెూటల్ గదిలో భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. ఈ నేపథ్యంలో ఆగ్రహించిన ప్రభాకర్ ఆరేళ్ల కుమారుడైన సన్నీని దారుణంగా కొట్టాడు. ఆ తర్వాత నేలపైకి అతడ్ని విసిరేశాడు. అనంతరం ఆ హెూటల్ నుంచి పారిపోయాడు.మరోవైపు ఈ సమాచారం అందుకున్న పోలీసులు ఆ హెూటల్‌కు చేరుకున్నారు. తీవ్రంగా గాయపడిన బాలుడ్ని హాస్పిటల్‌కు తరలించారు. అయితే చికిత్స పొందుతూ సన్నీ మరణించాడు. ఈ నేపథ్యంలో భార్య ఫిర్యాదుతో భర్త ప్రభాకర్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

# సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కేసీఆర్ విజన్‌కు సాక్ష్యం: కేటీఆర్

**హైదరాబాద్:** పరిపాలన అంటే కేవలం శంకుస్థాపనలు చేయడం మాత్రమే కాదని.. అభివృద్ధి, ప్రగతి అంటే రాజకీయ హంగులు ఆర్భాటాలు ఏమాత్రం కాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు వ్యాఖ్యానించారు. నిజమైన నాయకుడు ఒక తరం లేదా ఒక ఎన్నిక గురించి మాత్రమే ఆలోచించరని చెప్పుకొచ్చారు. తరతరాలపాటు తెలంగాణ రాష్ట్రానికి ప్రయోజనాలు కలిగించే ప్రణాళికలే నిజమైన నాయకుడి పనితనమని తెలిపారు కేటీఆర్.ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా కేటీఆర్ ట్వీట్ చేశారు. అలాంటి నాయకుడు కేసీఆర్ దూరదృష్టి ఫలితంగా రెండు అద్భుత ఫలితాలను తెలంగాణ ఈరోజు సాధించిందని ఉద్ఘాటించారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కేసీఆర్ విజన్‌కు మరో జీవన సాక్ష్యమని నొక్కిచెప్పారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ మోటార్లు ఆన్ చేయడంతో.. ఖమ్మం జిల్లాలోని ప్రతి ఎకరానికి, వ్యవసాయ భూమికి సాగునీరు అందుతోందని



వెల్లడించారు. కేసీఆర్ హయాంలోని మరో అద్భుతం యాదాద్రి థర్మల్ ప్లాంట్. దామరచర్ల అల్ట్రా మెగా థర్మల్ పవర్ ప్లాంట్‌లోని యూనిట్ వన్‌లో 72 గంటల కోడ్ ని విజయవంతంగా పూర్తి చేసిందని చెప్పుకొచ్చారు. తమ నాయకుడు కేసీఆర్ పాలన, విజన్ మా అందరికీ గర్వకారణమని కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ ముందుచూపుతో ఖమ్మం జిల్లా సస్యశ్యామలం: హరీశ్‌రావుకేసీఆర్ ముందుచూపుతో గోదావరి జలాలను ఖమ్మం జిల్లాకు తరలించి సస్యశ్యామలంగా చేయాలన్న సంకల్పంతో నిర్మించిన సీతారామ ప్రాజెక్టు ఫలాలు రైతులకు అందడం సంతోషంగా ఉందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తెలిపారు. ఎట్టకేలకు సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు మోటార్లు ఆన్ చేసి నీళ్లు అందించడంతో రైతులు కేసీఆర్ కృషిని గుర్తు చేసుకుంటున్నారని చెప్పుకొచ్చారు. గోదావరి జలాలను కృష్ణా జలాలతో అనుసంధానం చేసే ఈ ప్రాజెక్టు విలువ ఏమిటో ఇప్పుడు అనుభవంలోకి వచ్చిందని అన్నారు. నదీ జలాల సద్వినియోగానికి కేసీఆర్ చిత్తశుద్ధితో చేసిన కృషికి సీతారామ ప్రాజెక్టు ఓ సజీవ సాక్ష్యమని ఉద్ఘాటిం చారు. సీతారామ ప్రాజెక్టు మోటార్లు ఆన్ చేసినట్లే, కన్నెపల్లి పంప్ హౌస్ మోటార్లు ఆన్ చేసి సాగు నీటి కోసం ఎదురు చూస్తున్న రైతాంగాన్ని రేవంత్ ప్రభుత్వం ఆదుకోవాలని హరీశ్‌రావు కోరారు.

# రైతులకు సకాలంలో ఎరువులు అందేలా చర్యలు : కలెక్టర్ రాహుల్ రాజ్



**పాపన్నపేట, జూలై 13 :** రైతులకు ఎరువులు సకాలంలో అందేలా పటిష్ట చర్యలు చేపట్టామని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వెల్లడించారు. ఆయన ఆదివారం మండల పరిధిలోని పొడిచానుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు అనంతరం లక్ష్మీ నగర్‌లోని ఫర్టిలైజర్ షాప్‌ను పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. జిల్లా మొత్తంలో 4675.89 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయన్నారు. జిల్లాలో ఎలాంటి ఎరువులొరత లేదని స్పష్టం చేశారు. రైతులకు ఎరువులు సకాలంలో అందేలా పటిష్ట చర్యలు చేపట్టామని తెలిపారు. లక్ష్మీనగర్ ఫర్టిలైజర్ షాప్‌లో యూరియా, కాంప్లెక్స్ ఎరువుల నిల్వ, అమ్మకాలు ఈ పాస్ యంత్రంలో నమోదు వివరాలను ఆయన పరిశీలించారు.ప్రస్తుతం యూరియా, కాంప్లెక్స్ ఎరువులతోపాటు పొటాష్ అందుబాటులో ఉన్నాయని, కాంప్లెక్స్ ఎరువుల నిల్వ, అమ్మకాలుయూరియాకు ఎలాంటి ఇబ్బంది లేదని కలెక్టర్ తెలిపారు. పాపన్నపేట మండలంలోని వివిధ గ్రామాల ఎరువుల విక్రయ కేంద్రాలకు మ్యాపింగ్ చేయాలని, వ్యవసాయ సిబ్బందిని ఆదేశించారు. ఎరువుల విక్రయ కేంద్రాల నిర్వాహకులు ప్రతి రోజు సమయపాలన పాటించి, వచ్చిన ఎరువులను క్రమ పద్ధతిలో రైతులకు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# శాసనమండలి చైర్మన్ గుత్తాకు ఎమ్మెల్సీ కవిత ఫిర్యాదు

**హైదరాబాద్:** ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలపై శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఫిర్యాదు చేశారు. మండలి చైర్మన్ ఇంటికెళ్లి మరీ ఎమ్మెల్సీ ఫిర్యాదు చేశారు. అనంతరం కవిత మీడియాతో మాట్లాడారు. ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుగోబోమని తీన్మార్ మల్లన్నను ఈ సందర్భంగా కవిత హెచ్చరించారు. మహిళలు రాజకీయాల్లో మాట్లాడకూడదా? అంటూ ప్రశ్నించారు.ప్రజలపై కాల్పులు జరిపేంత క్రూరత్వం ఏంటి? అని ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆడబిడ్డను ఇష్టమొచ్చినట్లు మాట్లాడి.. మాండలికం అంటే ఎట్లా? అని కవిత ప్రశ్నించారు. ఆడబిడ్డలను గౌరవించడం నేర్చుకోండన్న కవిత.. తీన్మార్ మల్లన్న తనపై దారుణంగా మాట్లాడారని చెప్పుకొచ్చారు. వెంటనే అతన్ని అరెస్ట్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తి విచక్షణతో మాట్లాడాలని తీన్మార్ మల్లన్నకు కవిత సలహా ఇచ్చారు.మల్లన్నకు కవిత వార్నింగ్‌బీసీ అయినంత మాత్రాన.. మల్లన్న ఏది పడితే అది మాట్లాడితే కుదరదని కవిత అన్నారు. 'నన్ను బయట తిరగనివ్వను అనటానికి మల్లన్న ఎవరు?. ఈరోజు ఏం జరిగిందో చూశారు కదా.. పరుష పదజాలాన్ని తెలంగాణ



ప్రజలు క్షమించరు. వెంటనే తీర్మార్ మల్లన్నను అరెస్ట్ చేయాలని ముఖ్యమంత్రిని డిమాండ్ చేస్తున్నాం.ముఖ్యమంత్రి ఇంటి బిడ్డలకు ఒక న్యాయం. ఇతరులకు మరొక న్యాయమా? మల్లన్నను అరెస్ట్ చేయకుంటే.. మల్లన్న వెనుక ముఖ్యమంత్రి ఉన్నారుకోవాల్సి ఉంటుంది. మల్లన్నపై జాతీయ మహిళా కమిషన్ కు ఫిర్యాదు చేస్తాం. శాసనమండలి చైర్మన్ తన విచక్షణ ఉపయోగించి మల్లన్నను ఎమ్మెల్సీగా డిస్ క్వాలిఫై చేయాలి. ఆడబిడ్డలు అనుకుంటే మల్లన్న ఇంట్లో నుంచి బయటకురారు. ఆవేశం వచ్చి జాగృతి కార్యకర్తలు ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపారు. అంతమాత్రాన కాల్పులు జరుపుతారా?' అని కవిత ప్రశ్నల వర్షం కురిపించారు.రాజకీయాలంటే.. మేకప్ వేసుకుని చేసే డ్రామా కాదని మల్లన్న గుర్తుంచుకోవాలని కవిత ఆక్షేపించారు. 'నేను బీసీ ఉద్యమం చేస్తుంటే మల్లన్న తట్టుకోలేకపోతున్నారా? ఏదైనా ఉంటే.. ఇష్యూ మీద మాట్లాడాలి. ఆడబిడ్డలు రాజకీయాల్లోకి రావొద్దా?. నేను ఏనాడు మల్లన్నను ఒక్క మాట కూడా అనలేదు. నన్ను ఎందుకు టార్గెట్ చేస్తున్నారు? బీసీల కోసం ఆయన మాదిరే నేను పోరాటం చేస్తున్నా. ఘటనపై విచారణ జరపాలని డీజీపీని డిమాండ్ చేస్తున్నా' అని కవిత స్పష్టం చేశారు.కవితకు తీన్మార్ మల్లన్న కౌంటర్ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రెస్ మీట్ అనంతరం తీన్మార్ మల్లన్న కౌంటర్ ఇచ్చారు. 'ఎథిక్స్ కమిటీ సిఫార్స్ చేయాలన్న మీరు ఏ ఎథిక్స్ తో మా మీద దాడికి పంపారు. నా మీద ఎక్కడైనా ఫిర్యాదు చేయండి. మా మీద దాడి చేసి శాసన మండలి చైర్మన్ కు ఫిర్యాదు చేయడం ఏంది?. శాసన మండలి చైర్మన్ దాడి చేయమని చెప్పారా?. బీసీల మీద దాడి చేయమని కవితనే ప్రోత్సహించారు. ఈ ఘటన మీద సీఎం స్పందించాలంటున్న కవిత.. ఆమెనే నా కార్యాలయం మీద దాడి చేయమని చెప్పారా?. ఆమె వెనక్కి తగ్గడం కాదు, రేపటి నుంచి బీసీల తడాఖా ఏంటో చూపిస్తాం' అంటూ కవితపై తీన్మార్ మల్లన్న ఎదురుదాడికి దిగారు.

# ప్రత్యేకాధికారుల పాలనలో గ్రామాల్లో పడకేసిన పారిశుధ్యం

**ఇబ్రహీంపట్నం, జూలై 13:** గ్రామాల్లో పారిశుధ్య సమస్య మళ్లీ మొదటికొచ్చింది. రెండు పర్యాయాల బీఆర్ఎస్ పాలనలో గ్రామాల్లో పారిశుధ్య ఇబ్బందులు ఎక్కడకూడా కనిపించలేదు. పల్లె ప్రగతి కార్యక్రమం కింద గ్రామాల్లో ఎప్పటికప్పుడు సానిటేషన్ కార్యక్రమం నిర్వహించి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామీణ ప్రాంతాల పాలన ముందుకు సాగించారు. కాని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రత్యేకాధికారుల పాలనలో గ్రామాల్లో పారిశుధ్యం పడకేసింది. ఇంటింటికి చెత్తసేకరణ బుట్టలతో పాటు ఇంటింటికి వచ్చి గ్రామపంచాయతీ ట్రాక్టర్ ద్వారాచెత్తను సేకరించేవారు.కాని ప్రస్తుతం ఇదంతా కనిపించటంలేదు. ఇండ్లల్లో చెత్త పేరుకుపోతుంది. ఇంటింటికి ట్రాక్టర్ రావటంలేదు. దీంతో గ్రామాల్లో పారిశుధ్యం పడకేసి దోమలు, ఈగలు స్వైర విహారం చేస్తున్నాయి. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు మంచాన పడి ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో చూద్దామన్న చెత్త కనిపించేది కాదని, ప్రస్తుతం మళ్లీ వెనుకటకాలం వచ్చిందని గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఆరోపిస్తున్నారు. గతంలో పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా గ్రామాల్లో మురుగుకాల్వలను శుభ్రం చేయటం, పిచ్చిమొక్కలు తొలగించటం, దోమలు, ఈగలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో బ్లీచింగ్, ఫాగింగ్ చేయటంతో పాటు ఇతర పారిశుధ్య పనులకు సంబంధించిన కార్యక్రమం నిర్వహించేవారు.ఆయా గ్రామాలకు కేటాయించిన ప్రత్యేకాది .కారులు గ్రామాలవైపు కన్నెత్తి కూడా చూడటంలేదని ఆరోపణల ొస్తున్నాయి. గ్రామాల్లో సమస్యలున్నా పట్టించుకునే నాథుడే లేదని, గతంలో ఏ సమస్య ఉన్నా సర్పంచ్‌కు చెప్పేవారమని, ప్రస్తుతం ఎవరికి చెప్పాలో తెలియని అయోమయ స్థితిలో



ఉన్నామని, ప్రత్యేకాధికారులకు ఫోన్‌చేసినా పట్టించుకోవట ంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా గ్రామాల్లో పారిశు ధ్యం విషయంలో ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరిం చాలని గ్రామీణ ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.దోమలు, ఈగల స్వైర విహారంతో ప్రబలుతున్న వ్యాధులు..గ్రామీణ ప్రాం తాల్లో పారిశుధ్యం పడకేసింది. మురుగునీటి రోడ్లపై పారుతుం డటంతో పాటు చెత్తాచెదారం పేరుకుపోవటంతో దోమలు, ఈగలు స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో గ్రామాల్లో ప్రజలు సీజనల్ వ్యాధులతో మంచాన పడుతున్నారు. పారిశుధ్యంపై పట్టిం చుకోవల్సిన ప్రత్యేకాధికాం ులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవటంతో గ్రామాల్లోని ప్రజలు ఇబ్బందులు పడుతుం ్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని సుమారు 87 గ్రామపంచాయతీలకు ప్రత్యేకాధికారులను నియమించినప్పటికి వారు ఎప్పుడు వస్తున్నారో.. ఎప్పుడు పోతున్నారో తెలియని అయోమయ స్థితిలో రోగాల భారీన పడుతున్నామని ప్రజలు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వ దవాఖానాల్లో అందు బాటులో లేని మందులు..గ్రామీణ ప్రాంతాల ప్రజలకు విషజ్వరాలు ప్రబలుతుండ టంతో పేద ప్రజలు ప్రభుత్వ దవాఖానాకు వెల్తున్నప్పటికి సరైన మందులు, వైద్యచికిత్సలు అందటంలేదని ఆరోపిస్తున్నారు. విషజ్వరాలు వస్తే ప్రైవేటు దవాఖానాకు వెలితే సరైన వైద్యం అందటంలేదని, ప్రైవేటుకు వెలితే ఇష్టానుసార ంగా డబ్బులు గుంజుతున్నారు. దీనిని పట్టిం చుకుని ప్రభుత్వం ప్రభుత్వ దవాఖానాల్లో సరైన మందులతో పాటు వైద్య చికిత్సలు అందించాలని ప్రజలు కోరుతున్నారు.విషయంలో ప్రభుత్వం స్పందించిరోగులకు అందుబాటులో లేని మందులు..గత ప్రభుత్వ హాయాంలో వర్షాలు ప్రారంభం సమయంలో దోమలు, ఈగలు విజృంభించకుండా కేసీఆర్ పల్లె ప్రగతి కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ప్రజలకు ఎలాంటి రోగాలు దరిచేరకుండా దోమలు, ఈగలను ఆదిలోనే అంతం చేయించారని బీఆర్ఎస్ యూత్ నియోజకవర్గ అధ్యక్షుడు జెర్కోని రాజు విమర్శించారు. అనుకోని పరిస్థితిలో రోగాలభారీన పడి ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా రోగులకు సరిపడా మందులను స్థానిక సర్కారు దవాఖానాల్లో అందుబాటులో ఉంచారు. కాని కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో సర్కారు దవాఖానాకు పోవాలంటేనే ప్రజలు జంకుతున్నారు. నేటికి అందుబాటులో మందులు లేక ఇబ్బందులు పడుతున్నారు.

# కూలిన టెంట్లు విరిగిన కుర్చీలు పాలకుర్తి కాంగ్రెస్‌లో భగ్గుమన్న వర్గ విబేధాలు

**పాలకుర్తి :** పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ లో గ్రూప్ వార్ తరాస్థాయికి చేరింది. ఝాన్సీ రెడ్డి, తిరుపతి రెడ్డి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే స్థాయిలో విబేధాలు రాజుకున్నాయి. తాజాగా తొర్రూర్ మండలం చర్లపాలెం గ్రామంలో వర్గ విబేధాలు భగ్గుమన్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. తిరుపతిరెడ్డి వర్గీయులు టెంట్లు కూల్చివేసి కుర్చీలు ధ్వంసం చేశారు. చెర్లపాలెం గ్రామానికి చెందిన తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మెన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డిని పిలవకపోవడంతో తిరుపతి రెడ్డి వర్గం భగ్గుమంది. చిన్నమ్మ ఝాన్సీరెడ్డి మరియు తిరుపతిరెడ్డి వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది.గ్రామాల్లో స్థానిక సమరం షురూ అయ్యింది. సన్నాహక సమావేశాల్లో కార్యకర్తలు ఆవేశానికి లోనవుతున్నారు. కుర్చీలు గాల్లోకి లేస్తున్నాయి.. టెంట్లు, షామియానాలు.. కూలుతున్నాయి. అంతర్గత విబేధాలు ఒక్కసారిగా భగ్గుమంటున్నాయి. ఈ నేపథ్యంలో పాలకుర్తి



నియోజకవర్గంలో సొంత పార్టీ నేతలు అనుచరులు బాహాబాహీకి దిగడం చర్చనీయాంశంగా మారింది. నియోజకవర్గంలో కొద్ది రోజులుగా పార్టీ ఇన్‌ఛార్జ్ ఝాన్సీరెడ్డి, సీనియర్ నేత, తొర్రూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ హనుమండ్ల తిరుపతి రెడ్డి మధ్య ఆదిపత్య పోరు కొనసాగుతోంది.పాలకుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి బదులుగా ఆమె అత్తగారు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీరెడ్డి ఆధిపత్యం శృతి మించుతోందని తిరుపతిరెడ్డి కొంతకాలంగా ఆరోపిస్తూ వస్తున్నారు. పాల కుర్తిలో ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్నారని ప్రజలు అనుకుంటున్నారని ఇటీవల ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సమయంలో ఎన్నో ఇబ్బందులు పడి పార్టీ గెలుపు కోసం పనిచేసిన కార్యకర్తలను పట్టించుకోవడం లేదని విమ ర్శిచారు. ఈ క్రమంలో ఒకే పార్టీకి చెందిన రెం డు వర్గాలు తాజాగా గర్షణ పడటం రాజకీయంగా సంచలనంగా మారింది.

# ఒకే టూర్‌లో ఐదు జ్యోతిర్లింగాల దర్శనంతో పాటు జన్మభూమిని వీక్షించొచ్చు

**మహాకాళేశ్వర్ :** పర్యాటకులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్త చెప్పింది. అంబేద్కర్ యాత్ర విత్ పంచ జ్యోతిర్లింగ దర్శనం పేరుతో ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించింది. ఈ ప్యాకేజీలో పర్యటన తొమ్మిది రోజుల పాటు సాగనున్నది. భారత్? గౌరవ్ రైలులో ప్రయాణం ఉంటుంది. ఈ పర్యటనలో అంబేద్కర్ జన్మభూమితో పాటు మహాకాళేశ్వర్?, ఓంకారేశ్వర్?, త్రయంబకేశ్వర్?, భీమ్?శంకర్?, ఘృష్ణేశ్వర్ జ్యోతిర్లింగాలను దర్శించుకునే అవకాశం ఉంది. సికింద్రాబాద్, కామారెడ్డి, నిజామాబాద్, ధర్మాబాద్, ముద్కేడ్, నాందేడ్, పూర్ణ రైల్వే స్టేషన్లలో పర్యాటకులు రైలు ఎక్కేందుకు వీలు కల్పించింది. ఈ ప్యాకేజీలో పర్యటన ఆగస్టు 16న మొదలు కానున్నది.పర్యటన సాగేదిలా..ఈ నెల ఆగస్టు 16న తొలిరోజు మధ్యాహ్నం 2 గంటలకు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు చేరుతుంది. రెండోరోజు ఉదయం 8 గంటలకు రైలు నాగ్‌పూర్‌కు చేరుతుంది. హోటల్‌కు చేరుకొని దీక్షాభూమిని సందర్శిస్తారు. ఈ దీక్షభూమికి అంబేద్కర్ జీవితంలోనే కాదు బౌద్ధంలోనూ ప్రత్యేక స్థానం ఉంటుంది. 1956 అక్టోబర్ 14న అంబేద్కర్‌తో పాటు సుమారు నాలుగు లక్షల మంది ఇక్కడే బౌద్ధ దీక్ష తీసుకున్నారు. ఇక అదే రోజు అవకాశం ఉంటే స్వామి నారాయణ్ మందిరాన్ని దర్శిస్తారు. తిరిగి రైల్వేస్టేషన్‌కు చేరుకొని రాత్రి 8 గంటలకు నాగ్‌పూర్ నుంచి బయలుదేరుతారు. మూడోరోజు ఉదయం 10 గంటలకు ఉజ్జయినికి చేరుకుంటారు. హోటల్‌కు చేరుకొని ఫ్రెషప్ అయ్యాక ఉజ్జయిని మహాకాళేశ్వర్ దర్శించుకుంటారు. రాత్రి ఉజ్జయినిలోనే బస ఉంటుంది. నాలుగో రోజు ఉదయం బ్రేక్ ఫాస్ట్ అయ్యాక రోడ్డు మార్గం ద్వారా అంబేద్కర్ జన్మస్థలానికి వెళ్తారు.దీన్నే జన్మభూమిగా




పిలుస్తుంటారు. మధ్యాహ్నం తర్వాత ఓంకారేశ్వర్ జ్యోతిర్లింగ దర్శనానికి వెళ్తారు. అక్కడి నుంచి నాసిక్‌కు బయలుదేరుతారు. ఐదోరోజు సాయంత్రం నాసిక్‌కు చేరుకొని రాత్రి అక్కడే హోటల్‌లో బస ఉంటుంది. ఇక ఆరో రోజు ఉదయం బ్రేక్‌ఫాస్ట్ అయ్యాక హోటల్ రూమ్ చెక్ అవుట్ చేసి త్రయంబకేశ్వర్ జ్యోతిర్లింగాన్ని దర్శించుకుంటారు. తిరిగి నాసిక్ రైల్వ్స్టేషన్‌కు చేరుకొని పుణేకు బయలుదేరి వెళ్తారు. ఏడోరోజు వేకువ జామున పుణే చేరుకొని హోటల్‌కు వెళ్తారు. రెడీ అయ్యాక భీమ శంకర్ జ్యోతిర్లింగ క్షేత్రం దర్శానికి వెళ్తారు. ఆ తర్వాత తిరిగి రైల్వేస్టేషన్‌కు చేరుకొని ఔరంగాబాద్‌కు ప్రయాణం మొదలుపెడుతారు. ఎనిమిదో రోజు ఉదయం ఔరంగాబాద్‌కు చేరుకుంటారు. అనంతరం హోటఅల్‌కు చేరుకొని.. అనంతరం ఘృష్ణేశ్వర్ దర్శనానికి వెళ్తారు. దర్శనం అయ్యాక తిరిగి సాయంత్రం 4గంటలకు తిరుగు ప్రయాణం మొదలవుతుంది. తొమ్మిదో రోజు ఉదయం సికింద్రాబాద్‌కు రైలు చేరుకోవడంతో పర్యటన ముగుస్తుంది.టికెట్ ధరలు ఇలా..ఈ అంబేద్కర్ యాత్ర విత్ పంచ జ్యోతిర్లింగ దర్శనం ప్యాకేజీని మూడు కేటగిరిల్లో ఐఆర్‌సీటీసీ అందుబాటులో ఉంచింది. ఎకానమి కేటగిరిలో డబుల్, ట్రిపుల్ షేరింగ్‌లో రూ.14,700 చెల్లించాల్సి ఉంటుంది. ఐదేళ్ల-11 సంవత్సరాల మధ్య పిల్లలకు రూ.13,700 చెల్లింస్తే సరిపోతుంది. స్టాండర్డ్ కేటగిరిలో డబుల్, ట్రిపుల్ షేరింగ్‌లో రూ.22,900.. పిల్లలకు రూ.21,700 ఉండగా.. కంఫర్ట్ కేటగిరిలో రూ.29,990.. పిల్లలకు రూ.28,400 ధర నిర్ణయించారు. ఎకానమి కేటగిరిలో రైలులో స్లీపర్ క్లాస్‌లో ప్రయాణం, నాన్ ఏసీ గదుల్లో వసతి ఉంటుంది. హోటల్ రూమ్ చెక్ అవుట్ చేసి త్రయంబకేశ్వర్ జ్యోతిర్లింగాన్ని స్టాండర్డ్ కేటగిరిలో థర్డ్ ఏసీ క్లాస్‌లో ప్రయాణం, ఏసీ రూమ్‌లో వసతిని ఏర్పాటు చేస్తారు. కంఫర్ట్ కేటగిరిలో సెకండ్ ఏసీలో ప్రయాణం, ఏసీ గదుల్లో వసతి సౌకర్యం ఉంటుంది. ఈ ప్యాకేజీలోనే హోటల్‌లో వసతి, టీ, టిఫిన్?, లంచ్?, డిన్నర్ సౌకర్యం ఉంటుంది. అలాగే, ట్రావెల్

# నాగార్జున సాగర్‌కు జలకళ

**నందికొండ, జులై 12 :** నాగార్జునసాగర్ రిజర్వాయర్‌కు శ్రీశైలం రిజర్వాయర్ నుండి గత 15 రోజులుగా కొనసాగుతున్న వరద నీటితో నాగార్జునసాగర్ రిజర్వాయర్‌లో నీటి మట్టం 550.80 (211.5434 టీఎంసీలు) అడుగులకు చేరుకుంది. పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులకు గాను ఇంకా 40 అడుగుల మేర నీరు చేరవలసి ఉంది. శ్రీశైలం నుండి నాగార్జునసాగర్ రిజర్వాయర్‌కు వరద ఉధృతి పెరిగితే, నాగార్జునసాగర్ డ్యాం నీటి మట్టం పూర్తి స్థాయికి చేరే లోపే నాగార్జునసాగర్ డ్యాం క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదలను ఎన్నెస్పీ అధికారులు చేపడుతారు. రోజుకు రిజర్వాయర్‌లో 5 అడుగుల మేర నీరు వచ్చి చేరుతుంది. ఇదే విధంగా కొనసాగితే రానున్న వారం రోజులలో నాగార్జునసాగర్ డ్యాం ఎడమ కాల్వ, డ్యాం క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల చేసే అవకాశం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. నాగార్జునసాగర్ రిజర్వాయర్‌కు శ్రీశైలం



క్రస్ట్,లోపే నాగార్జునసాగర్ జలవిద్యుత్ కేంద్రాల ద్వారా 62983 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండగా, నాగార్జున సాగర్ రిజర్వాయర్ నుండి ఎస్-ఎల్‌బీసి ద్వారా 1650 క్యూసెక్కుల అవుట్ ఫ్లో కొనసాగుతుంది. ఎడవ ుకాల్వ, కుడికాల్వ, జలవిద్యుత్ కేంద్రాల నీటి విడుదల లేదు. శ్రీశైలంకు 111070 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతుండగా, డ్యాం 1 క్రస్ట్ గేట్ల ద్వారా 27295 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

# కొంపల్లి జయభేరిలో గుంతల మయంగా మారిన అంతర్గత రోడ్లు

**కుత్బుల్లాపూర్, జూలై 13 :** కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో జయభేరిలో అంతర్గత రోడ్లు అధ్వానంగా మారాయి. ఇటీవల వర్షాలు పడుతున్న క్రమంలో గుంతల మయంగా మారిన రోడ్లపై గుంతల్లో వర్షపు నీరు నిండిపోయి బురదమయంగా దర్శనమిస్తుంది. వాహనదారులు, పాదాచా రులు కాలనీలో రోడ్లపై రాకపోకలు సాగించాలంటే ఇబ్బందులు పడుతు న్నారు.పలుమార్లు అధికారులకు కాలనీవా సులు ఫిర్యాదులు చేసినా పట్టించుకున్న



పరిస్థితి లేదని వాపోతున్నారు. ఎటు చూసినా బహుళ అంతస్థుల నిర్మాణాలు, 60 ఫీట్ల రోడ్లు ఈ కాలనీలో ఉంటాయి. కానీ మౌలిక సదుపాయాలు కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలం చెందుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గుంతలమయంగా మారిన రోడ్లతోపాటు డ్రైనేజీ, వీధిలైట్ల సమస్యతో సతమతమవుతున్నమని.. దీనికితోడు వర్షాకాలంలో దోమల బెడద అధికంగా ఉంటుందని నివారణచర్యలకు కొంపల్లి మున్సిపాలిటీ అధికారులు చొరవ చూపాలని స్థానికులు కోరుతున్నారు.

# ప్రభుత్వ హాస్టళ్లలో సీట్లు దొరక్క బీసీ విద్యార్థుల ఇక్కట్లు.. సీఎంకు లేఖ

**ముషీరాబాద్, జూలై 13 :** గ్రేటర్ హైదరాబాద్‌లో సహా జిల్లాల్లోని బీసీ హాస్టళ్లలో సీట్లు లభించక బీసీ విద్యార్థులు అష్టకష్టాలు పడుతున్నారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య తెలిపారు. వెంటనే ప్రభుత్వం 20 శాతం సీట్లను పెంచాలని, కొత్తగా 100 బీసీ హాస్టల్స్‌ను మంజూరు చేయాలని



ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొత్తగా హాస్టళ్లు మంజూరు చేసి బీసి విద్యార్థులను ఆదుకోవడానికి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రికి లేఖ రాశారు.గ్రేటర్ హైదరాబాద్‌లో హాస్టల్ సీట్లు లభించక విద్యార్థులు కాచిగూడ, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లలో నిద్రపోతున్నారని, అక్కడే స్నానాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ కమిషన్ కార్యాలయం నిర్లక్ష్యం మూలంగా విద్యార్థుల జీవితాలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అధికారులు సమస్య తీవ్రతను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం లేదని, మహబూబ్ నగర్, నల్గొండ, వరంగల్, కరీంనగర్, ఖమ్మం, నిజామాబాద్, మెదక్ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున దరఖాస్తులు పెట్టుకున్నారని తెలిపారు. సీట్లు రాక విద్యార్థులు అష్టకష్టాలు పడుతున్నారని, ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని ప్రస్తుతం కొనసాగుతున్న హాస్టళ్లల్లో 20 శాతం సీట్లు పెంచాలని ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు.కాంప్లెక్స్ ఎరువుల నిల్వ, అమ్మకాలు


# ప్రజల గుండెల్లో పదిలం కోట శ్రీనివాసరావు : నిర్మాత భరత్‌కుమార్

**ఇబ్రహీంపట్నం :** పద్మశ్రీ అవార్డు గ్రహిత, విలక్షణ సీనియర్ సినీ నటుడు, మాజీ ఎమ్మెల్యే కోట



శ్రీనివాసరావు తెలుగు ప్రజల గుండెల్లో స్థానం సంపదించుకోన్నారని సినీ నిర్మాత అంకతి భరత్ కుమార్అన్నారు. కోట శ్రీనివాసరావు మృతి పట్ల ఆదివారం ఇబ్రహింపట్నం మండలం వేములకుర్తి గ్రామ కూడలి వద్ద కోట చిత్ర పటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1978లో ప్రాణం ఖరీదు సినిమాతో సినీరంగ ప్రవేశం చేసిన కోట 'ఆహా నా పెళ్లంట' సినిమాతో తిరుగులేని నటుడిగా కొనసాగిన కోట ప్రతిఘటన చిత్రంతో మంచి గుర్తింపు పొందారన్నారు. నాలుగు దశాబ్దాల సినీ ప్రయాణంలో ఎన్నో విలక్షణ పాత్రలు పోషించిన కోట శ్రీనివాసరావు మరణం సినిమా రంగంలోనేకాక ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లో తీవ్ర విషాదం నింపిందన్నారు.నివాళి అర్పించిన వారిలో సినీ ఆర్టిస్టులు రాధరపు ప్రభాకర్, అరె రమేష్, కళాభిమానులు కారం ఇంద్రయ్య, అరె సురేందర్, పుప్పాల రాజేష్, బుక్య కైలాష్, అందుగుల నాగేష్, బస మల్లేశ్, అందుగుల ప్రవీణ్, దోనికెన జగదిష్ ఉన్నారు.

# న్యాయవాది కాల్చివేత



## బీహార్‌లో నాలుగుకు చేరిన కాల్పుల మృతులు

**పాట్నా:** బీహార్‌లో కాల్పుల మోత మోగుతున్నది. తాజాగా ఒక న్యాయవాదిని దుండగులు కాల్చి చంపారు. దీంతో గత 24 గంటల్లో కాల్పుల్లో నలుగురు మరణించడం కలకం రేపింది. పాట్నాలోని సుల్తాన్‌పూర్ ప్రాంతంలో నివసిస్తున్న 58 ఏళ్ల జితేంద్ర కుమార్ మహతో న్యాయవాది. ఆదివారం యథావిధిగా టీ తాగేందుకు రోజూ వెళ్లే షాపు వద్దకు అతడు వెళ్లాడు. టీ తాగిన తర్వాత ఇంటికి తిరిగి వెళ్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు ఆయనపై మూడు రౌండ్లు కాల్పులు జరిపారు.కాగా, ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన జితేంద్ర కుమార్‌ను హాస్పిటల్‌కు తరలించగా అతడు మరణించాడు. కాల్పులు జరిగిన ప్రాంతం నుంచి మూడు బుల్లెట్ షెల్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు గత రెండేళ్లుగామూడు రౌండ్లు కాల్పులు జరిపారు.కాగా, ఈ సమాచారం తెలుసుకున్న న్యాయవాది వృత్తిలో చురుగ్గా లేడని పోలీస్ అధికారి తెలిపారు. మరోవైపు అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న బీహార్‌లో గత 24 గంటల్లో కాల్పుల సంఘటనల్లో నలుగురు మరణించడం కలకలం రేపింది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telangana@gmail.com www.news9-india.com
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# డీజిల్ లోడుతో వెళ్తున్న గూడ్స్ రైలులో మంటలు



**చెన్నై:** తమిళనాడులోని తిరువల్లూరు సమీపంలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. డీజిల్ తరలిస్తున్న గూడ్స్ రైలులో మంటలు అంటుకున్నాయి. ఇండియన్ ఆయిల్ కంపెనీ డీజిల్‌తో 52 వ్యాగన్లతో కూడిన గూడ్సు రైలు చెన్నై పోర్టు నుంచి బెంగళూరుకు వెళ్తున్నది. ఈ క్రమంలో తిరువల్లూరు సమీపంలో రైలోలోని ఓ వ్యాగన్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్రమంగా అవి ఐదు వ్యాగన్లకు వ్యాపించడంతో భారీగా మంటలు ఎగసిపడుతున్నాయి. దీంతో ఆ ప్రాంతంలో నల్లటి పొగలు దట్టంగా అలముకున్నాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపుచేసేందుకు యత్నిస్తున్నారు. రెండు ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. కాగా, ప్రమాదం నేపథ్యంలో అప్రమత్తమైన రైల్వే అధికారులు ముందు జాగ్రత్త చర్యగా విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. అదేవిధంగా చెన్నై-అరక్కోణం మధ్య రైళ్ల రాకపోకలను ఆపివేశారు. ప్యాసింజర్ రైళ్లను దారిమళ్లిస్తున్నారు. ఈఘటనకుసంబంధించిపూర్తి వివరాలు తెలియ్సా ఉన్నది.

# వృద్ధుల కోసం బహుళ సేవల డే కేర్ కేంద్రాల ఏర్పాటుకు దరఖాస్తుల స్వీకరణ



**మెదక్ రూరల్ జూలై 13:** మెదక్ జిల్లాలో వృద్ధుల కోసం బహుళ సేవల డే కేర్ కేంద్రాల ఏర్పాటు కోసం ఎన్జీఓలు దరఖాస్తులు చేసుకోవాలని మహిళా శిశు సంక్షేమ అధికారి హైమావతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళా, శిశు ,దివ్యాంగుల, వృద్ధుల సంక్షేమ శాఖ, ఆధ్వర్యంలో డే కేర్ కేంద్రాలలో వృద్ధులకు ఆరోగ్య పరీక్షలు, వినోద కార్యక్రమాలు, కౌన్సెలింగ్, పోషకాహారం దినసరి జీవన సహాయ సేవలు అందించబడతాయి. కనుక మెదక్ జిల్లాలో ప్రతి కేంద్రంలో 50 మంది వృద్ధుల కోసం బహుళ సేవల డే కేర్ కేంద్రాల స్థాపనకు ఏర్పాటు చేయుటకు అర్హత గల స్వచ్ఛంద సంస్థల (ఎన్జీఓ లు) దరఖాస్తులను నేటి నుండి జూలై 17. సాయంత్రం 5.00 గంట లోపు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం నందు సమర్పించాలి. కావున అర్హులైన ఎన్జీఓ లు ఇట్టి సదావకాశా న్ని సద్వినియోగం చేసుకోగలరని అన్నారు.

# రూ.500 కోట్ల ప్రాజెక్టుకు పగుళ్లు కూలిన ఎయిర్‌పోర్ట్ గోడ



**భోపాల్:** కొత్తగా నిర్మించిన విమానాశ్రయం సరిహద్దు గోడలోని కొంత భాగం కూలిపోయింది. దీంతో రూ.500 కోట్ల వ్యయంతో చేపడుతున్న ఎయిర్‌పోర్ట్ అభివృద్ధి పనుల నాణ్యతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బీజేపీ పాలిత మధ్యప్రదేశ్‌లో ఈ సంఘటన జరిగింది. కొన్ని నెలల కిందట ప్రారంభమైన రేవా విమానాశ్రయం చుట్టూ సరిహద్దు గోడ నిర్మిస్తున్నారు. శనివారం రాత్రి కురిసిన వర్షానికి కట్టిన గోడలోని కొంత భాగం కూలిపోయింది. కింద ఉన్న మట్టి కుంగిపోవడంతో ఆ గోడ భాగం కూలినట్లు స్థానికులు తెలిపారు. ఎయిర్‌పోర్ట్ చుట్టూ కడుతున్న గోడ నిర్మాణం నాణ్యతపై అనుమానం వ్యక్తం చేశారుకాగా, భారీ వర్షాలకు ఎయిర్‌పోర్ట్‌లోని రన్‌వేతోపాటు చాలా భాగం నీట మునిగింది. అలాగే ప్రారంభానికి ముందు కూడా గత ఏడాది వర్షాలకు ఎయిర్‌పోర్ట్‌కు నష్టం వాటిల్లింది. అయితే రికార్డు స్థాయిలో 18 నెలల్లో ఎయిర్‌పోర్ట్ నిర్మాణాన్ని పూర్తి చేశారు. ప్రస్తుతం భోపాల్ నుంచి ఖజురహో, జబల్పూర్‌ను రేవాతో అనుసంధానించారు. 19 సీట్లు ఉన్న రెండు విమానాలు నడుపుతున్నారు. రాబోయే నెలల్లో ఇక్కడి నుంచి 72 సీట్ల విమానాలు నడిపేందుకు ప్రణాళికలు చేస్తున్నారు.

# కార్మికులకు రూ.5 వేలు ఈపీ ఎఫ్ ఇవ్వాలి : శివంది సత్యం



**రామాయంపేట, జూలై 13 :** బీడీలు చేసే కార్మికులకు కేంద్ర ప్రభుత్వం ఈపీఎఫ్‌ను నెలకు రూ. 5 వేలకు తగ్గకుండా ఇవ్వాలని నూతన బీడీ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివంది సత్యం పేర్కొన్నారు. ఆదివారం రామాయంపేట పట్టణంలోని బీడీ కారా?నలోకి వెళ్లి కార్మికులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం బీడీ కార్మికుల పట్ల పూర్తి వివక్షను చూపిస్తుందని అన్నారుపొద్దంతా కష్టపడితే వెయ్యి బీడీలకు కనీస వేతనం కూడా రావడం లేదని అలాంటి కార్మికులపై పక్షపాత ధోరణిగా వ్యవహరించడం కేంద్రంకు తగదన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే బీడీ పరిశ్రమల యాజమాన్యాలతో మాట్లాడి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బీడీలు చుట్టేవారితో పాటు గంపచాట్, ప్యాకర్స్ వారికి కూడా ఈపీఎస్ ఐదువేలు వర్తించే విదంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవలాన్నారు. బీడీలు చుట్టే కార్మికులకు నెలలో 25 రోజులపాటు పనులను కల్పించాలన్నారు. సమాన పనికి సమాన వేతనాన్ని కార్మికులకు ప్రభుత్వం పరిశ్రమల యాజమాన్యాలతో ఇప్పించాలన్నారు.

# కస్టోడియల్ డెత్‌పై నటుడు విజయ్ నేతృత్వంలో టీవీకే భారీ నిరసన



**తమిళనాడు:** కస్టోడియల్ డెత్ ను ఖండిస్తూ నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం పార్టీ భారీ ఎత్తున నిరసన వ్యక్తం చేసింది. విజయ్ సమక్షంలో కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. పోలీస్ కస్టడీ లో మరణించిన అజిత్ కుమార్‌కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అజిత్ కుమార్ తమిళనాడు రాష్ట్రం శివగంగయ్ జిల్లాలోని మాదపురం ఆలయంలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుగా పనిచేసేవాడు. ఈ క్రమంలో ఓ మహిళ అతడు తన నగలు దొంగిలించాడని పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ కేసులో అజిత్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు తీవ్రంగా కొట్టడంతో మరణించాడు. ఇది రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది. రాష్ట్రవ్యాప్తంగా ఈ ఘటనపై తీవ్ర నిరసనలు వ్యక్తం కావడంతో సీఎం స్టాలిన్ కేసును సీబీఐకి అప్పగించారు. సీబీఐ అధికారులు శనివారం ఈ కేసును టేకప్ చేశారు. ఇదిలావుంటే లాకప్ డెత్‌కు బాధ్యులైన ఐదుగురు పోలీసులను స్థానిక పోలీసులు అరెస్ట్ చేశారు. స్టాలిన్ కేసును ఉన్నతా ధికారులు డీఎస్పీని సస్పెండ్ చేశారు. అజిత్‌కుమార్‌ను పోలీసులు అనధికా రికంగా కస్టడీలోకి తీసుకుని చిత్రవధ చేసి చంపినట్లు సెషన్స్ జడ్జి తన నివేదికలో నిర్ధారించారు. దాంతో మద్రాస్ హైకోర్టు మధురై బెంచ్.. ఆగస్టు 20 లోగా తుది నివేదికను అందజేయాలని సీబీఐని ఆదేశించింది. అజిత్ కుమార్ కుటుంబానిక కాగా నటుడు విజయ్ టీవీకే పార్టీని స్థాపించిన తర్వాత ఇంత పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన చేయడం ఇదే తొలిసారి. కాగా విజయ్ పొలిటికల్ మైలేజీ కోసం ఇంత పెద్ద ఎత్తున నిరసనకు పథక రచన చేశాడని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. 2026లో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో విజయ్ బల ప్రదర్శన చేశాడని అంటున్నారు.

# రాజ్యసభకు నలుగురు కొత్త సభ్యులు నామినేట్ చేసిన రాష్ట్రపతి ముర్ము



**ఢిల్లీ :** రాజ్యసభకు నలుగురిని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నామినేట్ చేశారు. ప్రముఖ న్యాయవాది ఉజ్వల్ నికం, మాజీ దౌత్యవేత హర్ష్‌వర్ధన్ శ్రింగ్లా, చరిత్రకారిణి డాక్టర్ మీనాక్షి జైన్‌తో పాటు కేరళకు చెందిన సామాజికవేత్త, ఉపాధ్యాయుడు సదానంద్ మాస్టర్‌ను రాజ్యసభకు నామినేట్ అయ్యారు. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. నలుగురు వివిధ రంగాల్లో విశేష సేవలను గుర్తించి పెద్దలకు సభకు నామినేట్ చేశారు. రాష్ట్రపతి రాజ్యసభకు 12 మంది సభ్యులను నామినేట్ చేసే అధికారం ఉంటుంది. కళలు, సాహిత్యం, సామాజిక సేవ తదితర రంగాల్లో అందించిన సేవలను గుర్తించి నామినేట్ చేస్తుంటారు. న్యాయ రంగంలో ఉజ్వల్ నికం సేవలు..ఉజ్వల్ నికం దేశంలో ప్రముఖ న్యాయవాదుల్లో ఆయన ఒకరు. ఆయన కీలకమైన కేసులను వాదించారు. 26/11 ముంబయి ఉగ్రదాడుల కేసు విచారణ, ఇతర హై-ప్రొఫైల్ క్రిమినల్ కేసుల్లో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పని చేశారు. 1993 ముంబై బాంబు పేలుళ్ల కేసును సైతం వాదించి.. దోషులకు శిక్షలు పడేలా చేశారు. న్యాయ వ్యవస్థపై ఆయనకున్న నిబద్ధత, నిశితమైన వాదన సామర్థ్యం దేశానికి ఎంతో ప్రఖ్యాతిని తీసుకువచ్చాయి. ఆయన 2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ తరఫున తరఫున ముంబయి నార్త్ సెంట్రల్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి వర్ష గైక్వాడ్ చేతిలో ఓటమిపాలయ్యారు. మాజీ దౌత్యవేత్త హర్ష్ వర్ధన్ శ్రింగ్లాహర్ష్ వర్ధన్ భారత మాజీ విదేశాంగ కార్యదర్శి. అమెరికా, బంగ్లాదేశ్, థాయిలాండ్ రాయబారిగా విధులు నిర్వర్తించారు. ఆయన సీనియర్ దౌత్యవేత్త. అంతర్జాతీయ సంబంధాలు, విదేశాంగ విధానంలో ఆయనకు అనుభవం ఉన్నది. విదేశాంగ కార్యదర్శిగా ఆయన పదవీ కాలంలో అనేక కీలకమైన దౌత్యపరమైన సంప్రదింపుల్లో పాల్గొన్నారు. అంతర్జాతీయ వేదికలపై భారతదేశ స్థానాన్ని పటిష్టం చేయడంలో గణనీయమైన కృషి చేశారు. 2023లో భారతదేశ జీ20 ప్రెసిడెన్సీకి చీఫ్ కోఆర్డినేటర్‌గా సేవలందించారు. సీ సదానందన్ మాస్టర్.. కేరళకు చెందిన సీ సదానందన్ మాస్టర్ ఉపాధ్యాయుడిగా పని చేశారు. సామాజిక కార్యకర్తగా, బీజేపీ నేతగా సవలందిస్తున్నారు. 1994లో సీపీఎం నేతలదోషులకు శిక్షలు పడేలా చేశారు. న్యాయ వ్యవస్థపె దాడిలో ఆయన రెండు కాళ్లను కోల్పోయారు. ఈ ఘటన అప్పట్లో రాజకీయంగా తీవ్ర దుమారం రేపింది. 2021 కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన బీజేపీ తరఫున బరిలోకి దిగారు. మీనాక్షి జైన్మీనాక్షి జైన్ ప్రముఖ చరిత్రకారిణిగా గుర్తింపు పొందారు. అసోసియేట్ ప్రొఫె సర్‌గా విధులు నిర్వర్తించారు. విద్యారంగంలో ఆమె చేసిన కృషికి 2020లో పద్మశ్రీ అవార్డును అందుకున్నారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ హిస్టారికల్ రీసెర్చ్ సభ్యురాలిగా పని చేశారు. భారతీయ సంస్కృతి, సామాజిక అంశాలపై ఆమె చేసిన లోతైన పరిశోధనలు, రచనలు విద్యా రంగ ంలో ఆమెకు విశేష గౌరవం తెచ్చిపెట్టాయి. ఆమె రచించిన అనేక పుస్తకాలు చారిత్రక పరిజ్ఞానాన్ని పెంపొందించడంలో, భారతీయ వారసత్వాన్ని అర్థం చేసుకోవడంలో దోహదపడ్డాయి. శుభాకాంక్షలు తెలిపిన నరేంద్ర మోదీరాజ్యసభకు నామినేట్ అయిన నలుగురు ఎంపీలకు ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాం క్షలు తెలిపారు. మాజీ విదేశాంగ కార్యదర్శి హర్ష్ వర్ధన్ శ్రింగ్లా, 26/11 ముంబై ఉగ్రవాద దాడి కేసులో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఉజ్వల్ నికమ్, కేరళ బీజేపీ నేత సీ సదానందన్ మాస్టర్, చరిత్రకారిణి మీనాక్షి జైన్‌కు ప్రధాని శుభాకాంక్షలు తెలిపారు.

# బీజేపీకి నమ్మకం లేకే రాజ్యాంగంపై నిర్లక్ష్యం : మాజీ ఎంపీ సుభాషిణి ఆలీ




**జోగులాంబ గద్వాల :** భారత రాజ్యాంగం పై బీజేపీ నమ్మకం లేదని అందుకనే రాజ్యాంగం అమలులో నిర్లక్ష్యం చేస్తుందని మాజీ ఎంపీ సుభాషిణి ఆలీ ఆరోపించారు. ఆవాజ్‌రాష్ట్ర 3 వ మహాసభల సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని మక్కా మసీదు నుంచి పట్టణ పుర విధులలో ర్యాలీ నిర్వహించి, తేరు మైదానంలో బహిరంగ సభను నిర్వహించారు. ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతికూర్ రెహమాన్ సభాధ్యక్షతన నిర్వహించిన సభలో ఆమె మాట్లాడారు. రాజ్యాంగం స్థానంలో బీజేపీ మనుస్మృతి అమలులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తుందని దుయ్యబట్టారు. సీఏఏ చట్టం వల్ల మైనార్టీ హక్కులకు భంగం కలిగిందని అన్నారు. పరదచాటున ఉన్న మైనార్టీ మహిళలు తమ హక్కుల కోసం రోడ్ల పైకి వచ్చి ఉద్యమాలు చేస్తున్నారని పేర్కొన్నారు. మైనారిటీ ల దేశభక్తిని ఎవరూ గుర్తించవలసిన అవసరం లేదని తెలిపారు. తాము భారతదేశ పౌరులమని అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా తమకు సర్వ హక్కులు కల్పించారని అన్నారు. స్వశక్తి తో అన్ని రంగాలలో మహిళలు ముందుకు వెళుతుంటే బీజేపీ మాత్రం మహిళ హక్కులను నిరాకరిస్తున్నదని విమర్శించారు. భేటీ పడావో.. భేటీ బచావో అంటూ నినాదాలు ఇస్తున్న బీజేపీ అధికారంలో ఉన్న యూపీ, బీహార్, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో ఆడ పిల్లలపై జరుగుతున్న అరాచకాలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారుతెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్, కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జి సరితమ్మ , గద్వాల జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాస్, ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్బాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండీ జబ్బార్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు, జేపీసీ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఉపాధ్యక్షుడు

# ప్రియుడితో లేచిపోయిన భార విడాకులు తీసుకుని భర్త ఏం చేశాడంటే



**అసోం:** కట్టుకున్న భార్యమాటిమాటికి ప్రియుడితో లేచిపోతుండటంతో అతడు విసిగిపోయాడు. ఆమెతో తాను కాపురం చేయలేనని, విడాకులు కావాలని కోర్టు ను ఆశ్రయించాడు. అతడి మొర ఆలకించిన కోర్టు ఎట్టకేలకు విడాకులు మంజూరు చేసింది. ఈ సందర్భాన్ని అతడు వినూత్నంగా సెలెబ్రేట్ చేసుకున్నాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియా లో వైరల్‌గా మారింది. వివరాల్లోకి వెళ్తే.. అసోం రాష్ట్రం నల్బరి జిల్లాకు చెందిన మానిక్ అలీ అనే వ్యక్తి తన భార్య ప్రవర్తనతో విసిగిపోయాడు. పెళ్లయిన తర్వాత ఆమె రెండు సార్లు ప్రియుడితో లేచిపోయినా తిరిగొచ్చిన తర్వాత మందలించి అక్కున చేర్చుకున్నాడు. తాజాగా మరోసారి ఆమె లేచిపోయింది. దాంతో మానిక్ అలీ ఆమెతో కాపురం వద్దని నిర్ణయించుకున్నాడు .అనుకున్నదే తడవుగా కోర్టులో విడాకుల కోసం పిటిషన్ వేశాడు. పలు దఫాల వాయిదాల అనంతరం కోర్టు అతడికి విడాకులు మంజూరు చేసింది. మానిక్ అలీ ఈ విషయాన్ని తన లాయర్ ద్వారా తెలుసుకున్నాడు. అంతే ఇక అతడి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఈ శుభ సందర్భంలో అతడు పాలతో స్నానం చేశాడు. తన ఇంటి ముందు ఓ ప్లాస్టిక్ సీట్లో నాలుగు పాల బకెట్లు పెట్టుకుని, ఒకటి తర్వాత ఒకటి నాలుగు బకెట్ల పాలతో స్నానం చేసుకున్నాడు. ఈ రోజు తనకు స్వేచ్ఛ లభించిందని చెప్పుకుంటూ పాలు నెత్తిలో పోసుకున్నాడు. ఆమె ప్రియుడితో లేచిపోయినా తన కుటుంబ శాంతి కోసం భరించానని చెప్పాడు. ఈ ఘటనను మొత్తం తన మొబైల్‌లో బంధించాడు. ఆ తర్వాత ఆ

# మంత్రి బెడ్‌రూమ్‌లో బ్యాగు నిండా నోట్ల కట్టలు



**ముంబై:** ఒక మంత్రి తన ఇంట్లోని బెడ్‌రూమ్‌లో స్మోక్ చేశారు. ఎవరితోనో ఫోన్‌లో మాట్లాడారు. ఆయన బెడ్ సమీపంలో ఉన్న బ్యాగులో డబ్బుల కట్టలున్నాయి. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. బీజేపీ పాలిత మహారాష్ట్రలో ఈ సంఘటన జరిగింది. శివసేన షిండే వర్గానికి చెందిన సామాజిక న్యాయ శాఖ మంత్రి సంజయ్ శిర్సాత్ తన ఇంట్లో బెడ్‌పై కూర్చొన్నారు. ఒక చేతిలోని సిగరెట్‌ను స్మోక్ చేస్తూ మరో చేతిలోని మొబైల్‌ఫోన్‌లో ఎవరితోనో మాట్లాడుతున్నారు. ఆ బెడ్ పక్కన నేలపై ఉన్న తెరిచిన ట్రావెల్ బ్యాగ్ నిండా నోట్ల కట్టలు కనిపించాయి. మరో ట్రావెల్ బ్యాగ్ కూడా అక్కడ ఉన్నది. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో ఆయనపై ఆరోపణలు వెల్లువెత్తాయి. కాగా, శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్ ఈ వీడియో క్లిప్‌ను షేర్ చేశారు. ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ వీడియో చూడాలని కోరారు. 'దేశంలో ఏం జరుగుతోంది? మహారాష్ట్ర మంత్రికి సంబంధించిన ఈ వీడియో చాలా చెబుతోంది' అని విమర్శించారు. ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌కు ట్యాగ్ చేశారు మరోవైపు మహారాష్ట్ర మంత్రి సంజయ్ శిర్సాత్ సంపద రూ.31 కోట్లకు పెరుగడంపై ఆదాయపు పన్ను శాఖ నుంచి ఆయనకు నోటీస్ అందింది. ఒక రోజు తర్వాత ఈ వీడియో క్లిప్ వైరల్ కావడంపై ఆయన స్పందించారు. ఉద్దేశపూర్వకంగా తనను టార్గెట్ చేశారని ఆరోపించారు. 'వీడియోలో కనిపిస్తున్న ఇల్లు నాదే. అది నా ఇంటి బెడ్‌రూమ్. ఆ వీడియోలోని కుక్క కూడా నాదే. నేను రిలాక్స్‌గా కూర్చున్నా. డబ్బు ఉంటే, దానిని ఉంచడానికి నా ఇంట్లో అల్మారాలు ఉన్నాయి. ఇలా బ్యాగ్‌లో నేను డబ్బు ఎందుకు ఉంచుకోవాలి?' అని ప్రశ్నించారు. కాగా, శివసేన ఎమ్మెల్యేలను లక్ష్యంగా చేసుకుని నిఘా పెడుతున్నారని మంత్రి సంజయ్ శిర్సాత్ ఆరోపించారు. 'నా ఇల్లు ఎల్లప్పుడూ తెరిచి ఉంటుంది. చాయ్, స్నాక్స్ కోసం అందరూ వస్తారు. పార్టీ కార్యకర్తలు వచ్చి సందర్శిస్తారు. ఎవరి కోసమో ఇలా చేసి ఉంటారు' అని ఆరోపించారు. మరోవైపు కొంతమంది ఫిర్యాదు వల్ల తనకు ఐటీ నోటీస్ వచ్చిందని మంత్రి సంజయ్ శిర్సాత్ తెలిపారు. ఆ నోటీసుకు సమాధానం ఇవ్వడానికి సమయం అడిగినట్లు చెప్పారు. 'కొంతమందికి నాతో సమస్య ఉంది. నేను వారికి సమాధానం ఇస్తా. వ్యవస్థ దాని పని చేస్తుంది. నాకు ఎలాంటి సమస్య లేదు. నేను ఎలాంటి ఒత్తిడిలో లేను' అని ఆయన అన్నారు.

## బిజెపి సింగనమల అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో బండారు శ్రావణి కి వినతిపత్రం




**అనంతపురం :** బిజెపిశింగనమల నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ సింగనమల నియోజకవర్గం, అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ముఖ్య ఉద్దేశం సింగనమల నియోజక వర్గంలోనిప్రతి మండల కేంద్రంలో ఉన్నటువంటి లైబ్రరీలో ఉద్యోగ ప్రిపరేషన్ కోసం కావలసిన పుస్తకాలను ఉంచవలసిందిగా ఉదాహరణకు టీ ఇ టి. డి ఎస్ సి, గ్రూప్1, గ్రూప్ 2, గ్రూప్ 3,గ్రూప్4,రైల్వే జాబ్స్,సాఫ్ట్ వెర్ ఇంజినీరింగ్, ఐఏఎస్,ఐపీఎస్ జాబ్ లకు పుస్తకాలు లైబ్రరీలో అందుబాటులో ఉంచవలసిందిగా మరియు పుట్టుకతో అంగవైకల్యం. కలిగినవికలాంగులకు, ఇంటర్ టు పీజీ వరకు ఉన్న వికలాంగులకు పించిని 6000 నుండి 10000 వరకు పెంచాలని, వారి ఖర్చుల దృష్ట్యా మరియు గవర్నమెంట్ హాస్టల్లో ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని పుట్లూరు మండల కేంద్రంలో ఆర్ డబ్ల్యూ ఎస్ డిపార్ట్మెంట్ ద్వారా వంగనూరు నుండి పుట్లూరు మరియు నిట్టూరు నుండి పుట్లూరు మధ్యలో ఉన్న పల్లెలకు ఈ పైపు లైన్లు మరమ్మత్తు చేసి నీరు తాగునీరు ఇబ్బంది లేకుండా ఇవ్వవలసిందిగా రైతులకు అదనపు ఆదాయ కొరకు,పొలం గట్టులలో ఈత చెట్లు, కొబ్బరి చెట్లు, టేకు, శ్రీ గంధం, తాటి చెట్లు ఇష్టంగా రైతులకు ఇవ్వవల సిందిగా భారతీయ జనతా పార్టీ నాయకులు ఎమ్మెల్యే బండారు శ్రావణ శ్రీ కి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, స్వరూపు, మొద్దుగల గంగాధర్, గురజాల రాజశేఖర్ రెడ్డి,ఉపాధ్యక్షుడు ఎంవి.సుబ్బయ్య,రమేష్ మరియుకార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## కురబలకోట మండల జనసేనా పల్లె బాటలో పాల్గొన్నా ఇంఛార్జి పోతుల సాయి నాథ్




**మదనపల్లి :**ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి జనసేనా పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా తంబళ్ళ పల్లి నియోజకవర్గం లోని కురబలకోట మండల వ్యా ప్తంగా నిన్న రాత్రి జనసేన పార్టీ తంబళ్లపల్లి నియోజకవర్గ ఇన్చార్జి పోతుల సాయినాథ్ ఆధ్వర్యంలో కురబలకోట మండలం అంగళ్ళు గ్రామం లో మండల జనసేనా టిం పల్లె బాట కార్యక్రమం మలిపెద్ది వారిపల్లెలో ఇండ్లు ఇండ్లు తిరిగి ప్రజల పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు గ్రామంలో సమస్యలు పెన్షన్ల్లు వస్తున్నాయాని అడిగి తెలుసుకున్నారు ఈ జనసేనా పల్లె బాట కార్యక్రమంలో గల్లా అంజి. కాకర్ల సుదీర్ శెట్టి రంగనాథ్. అంజి. ఇర్ఫాన్. పూల రామచంద్ర. బండి వినోద్. ఉదయ్ కుమార్ రెడ్డి. పత్తేహరిబాబు. శెట్టి చంద్రశేఖర్. తదితరులు పాల్గొన్నారు

## నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు



**కర్నూలు :** చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూర ంగా ఉండండి. కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారి ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు

## భక్తులతో కిటకిటలాడిన దేవరగట్టు మాల మల్లేశ్వర స్వామి




**హాలగుంద :** ఆదివారం సందర్భంగా దేవరగట్టు భక్తులతో కిట కిట శ్రీ మళమాల్లేశ్వర స్వామి వారికి అభిషేకం బిల్వ అర్చన బండారు అర్చన అమ్మా వారికి కుంకుమ అర్చన ఆకు పూజ అర్చకులు గిరిస్వామి మనోహర్ స్వామి పూజలు చేశారు చిన్నరాలు కుంకుమ బండారు అట్టిస్తూ వచ్చిన భక్తులకు అన్నదాన్నం చేసారు భారీ సంఖ్యలో భక్తులు హాజరు కావడం జరిగింది ఏర్పాటు చేశారు

## దేవీపట్నం : గోదావరి వరద కారణంగా పర్యటక బోట్లు నిలిపివేత



**అల్లూరు జిల్లా :** దేవీపట్నం మండలంలో గోదావరి వరద అత్యంత ప్రమాదకరంగా ఉండటంతో పర్యాటకబోట్లు గోదావరి నదిలో తిరగకూడదని, ఉన్నత స్థాయి అధికారుల నుంచి ఆదేశాలు రావడంతో నిలిపివేసినట్లు టూరిజం శాఖ అధికారి ఆదివారం తెలిపారు. పాపికొండలు విహారయాత్రను తాత్కాలికంగా నిలిపివేయడం జరిగిందని తెలిపారు. గోదావరి వరద తగ్గే వరకు పర్యాటక బోట్లు తిరగవని తెలిపారు.

## అడ్డతీగల: రెండు కార్లు ఢీ



**అల్లూరు జిల్లా :** అడ్డతీగల మండలం మిట్లపాలెం సమీపంలో జాతీయ రహదారిపై ఆదివారం ప్రమాదం చోటు చేసుకుంది. ఎదురెదురుగా ప్రయాణిస్తున్న కార్లు ఢీకొనగా నలుగురు వ్యక్తులు స్వల్ప గాయాలతో బయటపడ్డారని స్థానికులు తెలిపారు. రంప చోడవరం నుంచి రాజా వొమ్మంగి వెళ్తున్న వాహనం, అడ్డతీగల నుంచి రంపచోడవరం వస్తున్న వాహానాలు ఢీకొన్నయని స్థానికులు వెల్లడించారు

# మానవజాతికి అత్యంత సమీప బంధువులు

**(14 జూలై "ప్రపంచ చింపాంజీల దినం" సందర్భంగా)**

మానవజాతితో 98 శాతం వరకు అత్యంత సమీప పోలికలతో జన్యువులను కలిగి ఉంటాయి చింపాంజీలు. కేంద్ర ఆఫ్రికా దేశాల్లో అధికంగా కనిపించే చింపాంజీలు వన్య ప్రాణులుగా అడవుల్లో నివసిస్తూ ఉంటాయి. చింపాంజీలను అధ్యయనం చేయడానికి, పరిశోధనలు చేయడానికి తన జీవితాన్ని ఆసాంతం అర్పించిన డా జానె గుడ్ఆల్ అనే వనిత చింపాంజీల ఉనికి, జీవనశైలి పట్ల చేసిన కృషి అనన్య సామాన్యం. 65 ఏండ్ల క్రితం 14 జూలై 1960 రోజున టాంజానియాలోని గోంబె నేషనల్ పార్కులోకి ప్రవేశించి తన పరిశోధనలను ప్రారంభించింది. అడవుల్లో చింపాంజీల ప్రవర్తన, సమూహాల మధ్య సమన్వయ సహకారం,ఆ అరుదైన జంతువుల జీవన సరళి, వాటిని కాపాడ వలసిన అవసరం పట్ల అవగాహన కల్పించడానికి జానె చేసిన సాధన వెలకట్టలేనిది.డా: జానె గుడ్ఆల్ చేసిన కృషిని గుర్తించిన అంతర్జాతీయ సమాజం ప్రతి ఏట 14 జూలై రోజున "ప్రపంచ చింపాంజీల దినం" పాటించడం ఆనవాయితీగా మారింది.

**అంతరించే జాతుల జాబితాలో చింపాంజీలు:**

ప్రపంచవ్యాప్తంగా చింపాంజీల సంఖ్య పరిమితంగా ఉండడమే కాకుండా క్రమంగా తగ్గడం గమనించబడింది. అందువల్లనే చింపాంజీలను అంతరించే జాతుల జాబితాలోకి చేర్చడం జరిగింది. నేడు ప్రపంచ దేశాల్లో 1.7 నుంచి 3.0 లక్షల వరకు చింపాంజీలు ఉండవచ్చని అంచనా. వీటి సంఖ్య సాలీనా 3,000 వరకు తగ్గడం జరుగుతున్నాయి. ఇలా క్రమంగా తగ్గడానికి కారణాలుగా అక్రమ రవాణా, వేట, అడవుల నరికివేత, అక్రమ వ్యాపారం, ఆవాసాల కొరత, కార్చిచ్చులు, అక్రమంగా సాధు జంతువులుగా పెంచుకోవడం,పలు రకాల వ్యాధులకు గురి కావడం లాంటివి పేర్కొనబడినవి. సగటున 50 ఏండ్ల వరకు బతక గలిగే చింపాంజీలు అడవుల్లో దాదాపు 12 నుండి 150 వరకు గుంపులు, గుంపులుగా సహజీవనం చేస్తుంటాయి. చింపాంజీలు అడవుల్లో పండ్లు, ఆకులు, చెట్ల ఇతర భాగాలను తినడమే కాకుండా క్రిమికీటకాలు, పక్షులు, గుడ్లు, ఇతర చిన్న చిన్న జంతువులను కూడా తింటూ సర్వభక్షకులుగా వర్గీకరించబడ్డాయి.మానవుల డిఎన్ఏ జన్యువులతో 98 శాతం పోలి ఉన్న మన అత్యంత సమీప బంధువులు చింపాంజీలు మాత్రమే అని గమనించి వాటిని కాపాడుకోవడానికి అడవులను కాపాడడం, అతిక్రమించి వేట లేదా రవాణాను కట్టడి చేయడం, వాటికి వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవడం,వాటి ఆవాసాల ను కాపాడడం, కార్చిచ్చులు రాకుండా చూడడం లాంటి చర్యలు తీసుకొని అంతరించకుండా రాబోయే తరాలకు అనేక లక్షల చింపాంజీల జాతిని బహుకరిస్తూ, అతి ముఖ్యమైన జీవ వైవిధ్యాన్ని కాపాడుకుందాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# నటనకు 'కోటలు' కట్టిన కోట శ్రీనివాస రావు

**(ప్రముఖ సినీ నటుడు కోట శ్రీనివాసరావు తుది శ్వాస విడిచిన సందర్భంగా అక్షర నివాళి)**

10 జూలై 1942న ఆంధ్ర ప్రదేశ్‌లోని కంకిపాడు గ్రామంలో జన్మించారు. కోట శ్రీనివాసరావును వైద్యుడిని చేయాలని తలిచిన తండ్రి ప్రముఖ వైద్యులు సీతారామాంజనేయులు ఆకాంక్షకు వ్యతిరేకంగా నటనలో మక్కువతో కళాశాల జీవితంలోనే నాటకాల్లో పలు పాత్రలను వేయడం, ప్రేక్షకులను మెప్పించడంతో నటననే వృత్తిగా మార్చుకోవడం జరిగింది. బి. ఎస్సీ. పూర్తి చేసిన పిదప నాటకాలు ఆడుతూనే స్టేట్ బ్యాంక్ ఉద్యోగిగా సేవలు అందించారు. రుక్మిణిని వివాహమాడిన కోట శ్రీనివాసరావుకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. తన సోదరుడు కోట శంకర్రావు కూడా సినీ నటుడిగానే పేరు తెచ్చుకున్నారు. తన 83వ ఏట 13 జూలై 2025న వేకువ జామున హైదరాబాదులో తుది శ్వాస విడిచిన వేళ తెలుగు సినిమా తల్లి కన్నీరు కార్చుతున్నది.

**750కి పైగా సినిమాల ఘన చరిత్ర:**

1978లో క్రాంతి కుమార్ నిర్మించిన "ప్రాణం ఖరీదు" అనే సినిమాతో సినీ రంగ ప్రవేశం చేసి మొత్తంగా తెలుగు, కన్నడ, తమిళ,మళయాళీ,హిందీ సినిమాల్లో కలుపుకొని దాదాపు 750కి పైగా సినిమాల్లో నటించిన కోట శ్రీనివాసరావు అసమాన ప్రతిభను ప్రదర్శించిన కోట వారు తెలుగు నాటక రంగాన్ని కూడా సుసంపన్నం చేశారు. రాజకీయ నాయకుడిగా 1999 – 2004 మధ్య ఎంఎల్‌ఏగా కూడా ప్రజా సేవ చేసిన కోట సినీ నటుడిగా ప్రతినాయకుడు, క్యారెక్టర్ నటుడు, హాస్య, సహాయ నటుడిగా తన సత్తా చాటుకొని తొమ్మిది రాష్ట్ర నంది అవార్డులు, అల్లు రామలింగయ్య పురస్కారం, సైమీ అవార్డులతో పాటు 2015లో భారత ప్రభుత్వం చేత పద్మశ్రీ పురస్కారం కూడా పొందారు.

**పాత్ర ఏదైనా, ప్రతిభ అనన్య సామాన్యమే :**

నటనకు జీవం పోశారు.అసమాన ప్రతిభను తెరపై పండించారు. కోట శ్రీనివాస్ రావు నటనకు పెట్టింది పేరు. కరుడుగట్టిన విలన్, తండ్రి, హాస్య నటన, తాత, క్యారెక్టర్ ఆర్టిస్టుగా ఏ పాత్రలోనైనా అవలీలగా ఒదిగిపోయే ప్రతిభ ఆయనకే సొంతం. నటనకు కోట్లు కట్టిన కోట శ్రీనివాస్ రావు కుమారుడు కోట వెంకట ఆంజనేయులు 2010లో రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడంతో మానసికంగా కుంగి పోయారు. తాను నటించిన వందల సినిమాల్లో అనగనగా ఒక రోజు, మామ గారు, బొమ్మరిల్లు, ఛత్రపతి, రెడీ, ఆ నలుగురు, ఆమె, హలో బ్రదర్, గాయం, శివ, ప్రతిఘటన, అర నా పెళ్లంటా, గణేష్, మల్లీశ్వరి, అతడు, అత్తారింటికి దారేది, సన్ ఆఫ్ సత్యమూర్తి, రక్త చరిత్ర, రేపటి పౌరులు లాంటి అనేక సినిమాల్లో నటించి విమర్శకుల ప్రశంసలు సహితం పొందారు. అహ నా పెళ్లంటా సినిమాలో పిసినారి ప్రతినాయక ప్రాత్రలోనైనా, మామ గారు సినిమాలో హాస్య నటుడి పాత్రలోనైనా, యోగి సినిమాలో విలన్ పాత్రలోనైనా, గబ్బర్ సింగ్ సినిమాలో క్యారెక్టర్ పాత్రలోనైనా చక్కగా ఒదిగిపోతూ ప్రేక్షక లోకం అభిమానాన్ని చూరగొన్నారు. విడుదలకు సిద్ధంగా ఉన్న హరిహర వీరమల్లు సినిమాలో కూడా కోట నటించారు.అలనాటి రంగారావు, నాటి సత్యనారాయణ లాంటి ప్రతి నాయకులకు ప్రత్యామ్నాయంగా విలన్ పాత్రలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిపోయారు. నటనకు కోట్లు కట్టిన కోట, నేటి తరం నటులకు మార్గ నిర్దేశనం చేస్తూ, తన అద్భుత ప్రతిభ నటులకు పాఠాలుగా మారాలని, వారి ఆత్మ శాంతికి ప్రార్థనలు చేస్తూ,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేద్దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

## సిపిఐ రంగయ్య ఆధ్వర్యం లో గణంగ కామ్రేడ్ యెంగమ నాయుడు 28వ వర్ధంతి

**తాడిపత్రి :** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా తాడిపత్రి నియోజకవర్గం నంద్యాల రోడ్డు నందు కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జరిగినది కావున ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు టి రంగయ్య మాట్లాడుతూ కేంద్రంలో కార్మిక వ్యతిరేక నాలుగు కార్మిక లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని కనీసం వేతనం నెలకి 26,000 చెల్లించాలని కాంట్రాక్టు కార్మికులను స్కీం వర్కర్ ని రెగ్యులర్ చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు రంగానికి బదిలీ చేయడం ఆపాలి జాతీయ ఆస్తులు అమ్మకాని నిలిపివేయాలని ఉపాధిని ప్రాథమిక హక్కుగా చేయాలి ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని అలాగే గతంలో ఉన్నటువంటి కార్మిక చట్టాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రద్దు చేస్తూ కొత్త చట్టాలన్నీ తేవడం ద్వారా అనేక రకమైనటి కార్మికులకు దుర్భారమైనటువంటి చట్టాలు తీసుకురావడంతోటి ఆదాని అంబానీ లకు ఉపయోగపడేలా చట్టాలను చేస్తూ కేంద్ర రాష్ట్రాలు పరిపాలిస్తున్నటువంటి గౌరవ నాయకులకు వివిధ రకాల లో పనిచేస్తున్నటువంటి కార్మికులు విన్నపం ఏమంటే మీరు తెచ్చినటువంటి చట్టాలలో మాకు ఎలాంటి ఉపయోగాలు లేవు కాబట్టి ముందున్నటువంటి చట్టాల ను పునరుద్ధించాలని యావత్ ప్రజలు కార్మికులు కోరుకుం టున్నా అటువంటి విషయాలు మీ దృష్టికి రాలేదేమో కానీ ఇక్కడ ప్రజలు పూర్తిగా ప్రజానీకానికి సరైనటువంటి పద్ధతిలో వారికి న్యాయం చేకూర్చే విధంగా చట్టాలు తీసుకుని రావాలని కోరుకుంటున్నాం ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు టి రంగయ్య సిపిఐ తాడిపత్రి మండల కార్యదర్శి ఏ నాగ రంగయ్య ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ ఓబులేసు ఎర్రప్ప నాగార్జున మహిళా నాయకులు రాములమ్మ మంగమ్మ లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు



## తాడపత్రి ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె కు మద్దతు తెలిపిన తాడపత్రి పట్టణ సిపిఐ నాయకులు చిరంజీవి యాదవ్

**తాడిపత్రి :**తాడిపత్రి పట్టణం లో సి ఐ టి యూ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ కార్మికులకు సమాన వేతనం ఇవ్వాల ని చేపట్టిన నిరసన సమ్మె దీక్ష కు తాడిపత్రి పట్టణ సిపిఐ సమితి కార్యదర్శి చిరంజీవి యాదవ్ బృంద పాల్గొని మద్దతు తెలుపుతూ సంగీబావంతెల్పుతు చిరంజీవి మాట్లాడుతూ ఇంజనీరి కార్మికులకు సమాన పనికి సమానవేతనం జీ ఓ నెంబర్ 36 ప్రకారం ఇవ్వాలని ప్రోగ్రాంలో పాల్గొని తాడపత్రి పట్టణ సిపిఐ పార్టీ సమితి ద్వారా మద్దతు తెలపడం జరిగినది పట్టణ సహాయ కార్యదర్శులు, శ్రీరాములు, నాగేంద్ర, అబ్రహం, నాగార్జున తదితరులు. పాల్గొన్నారు




# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ జిపిఆర్ఎస్ మండల, డివిజనల్, మున్సిపల్ స్థాయిలకు విస్తరణ

**ఏలూరు :** ప్రజా ఫిర్యాదుల పరిష్కారాన్ని మరింత వేగవంతంగా, ప్రజల దృష్టికి మరింత చేరువ చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (PGRS) సేవలను సోమవారం 14.7.2025 మండల, డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిల్లో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. అదేవిధంగా జిల్లా స్థాయిలో కలెక్టరేట్ గోదావరి సమావేశం మందిరంలో జూలై 14వ తేదీ సోమవారం ఉదయం 10.00 గంటల నుంచి యధావిధిగా పిజి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహించబడుతున్నారు. ఇప్పటివరకు జిల్లా స్థాయిలో అమలవుతున్న ఫిర్యాదుల స్వీకరణ వ్యవస్థను ప్రభుత్వం ఇప్పుడు వికేంద్రీకరించింది.ఇది ద్వారా ప్రజలు తమ



ఫిర్యాదులను సమీప మండల కార్యాలయాల్లో, డివిజనల్ కార్యాలయాల్లో, లేదా మున్సిపల్ కార్యాలయాల్లో నేరుగా సమర్పించుకోవచ్చు.అలాగే, ఇంటి నుంచే ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు, ప్రభుత్వం అందించిన అధికారిక వెబ్సైట్ ఫిర్యాదు నమోదు, ఫిర్యాదుల స్థితి తదితర సమాచారం తెలుసుకోవాలంటే, 1100 (డబుల్ వన్ డబుల్ జీరో) టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేయవచ్చు.ఈ వ్యవస్థ వల్ల ప్రజల సమస్యలు తక్షణమే సంబంధిత అధికారులకు చేరి, సమయానుకూలంగా పరిష్కారమవుతాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు గుర్తించి పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని ఆమె కోరారు.

## చింతలపూడి మండలం గెలగలపల్లి ఊర చెరువు దగ్గర అదుపుతప్పి చెట్టును ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

**ఏలూరు :**ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గంలో అదుపుతప్పి చెట్టును ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు. ఏలూరు జిల్లా చింతలపూడి మండలం వెలగలపల్లి ఊర చెరువు దగ్గర తెలంగాణ రాష్ట్రానికి చెందిన సత్తుపల్లి డిపో ఏపీ 20 జెడ్0029గల ఆర్టీసీ బస్సు సత్తుపల్లి నుండి ఏలూరు వెళుతుండగా రోడ్డుపై పెద్ద గొయ్యను తప్పించబోగ స్టీరింగ్ కంట్రోల్ అవ్వక పక్కనే ఉన్న మామిడి చెట్టును ఢీ కొట్టిందని డ్రైవర్ మీడియా తెలిపారు. బస్సులో 30 మంది ప్రయాణించగా వారిలోసుమారు 12 మందికి ప్రయాణికులకు స్వల్ప గాయాలు కాగా వారిని108 లో చింతలపూడి గవర్నమెంట్ హాస్పటల్ కు తరలించారు. మిగతా ప్రయాణికులను వేరే ఆర్టీసీ బస్సులో తరలించారు ప్రస్తుతం ఎవరికీ ఎటువంటి ప్రాణ నష్టం లేదు.




న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# హుస్సేన్ నగర్ లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయండి

**కోరుట్ల ఎమ్మెల్యేను కోరిన ఎంఐఎం ఉమ్మడి జిల్లా ఇంచార్జి గులాం అహ్మద్ హుస్సేన్**

**హుస్సేన్ నగర్లో ఎంఐఎం పార్టీ జెండా ఆవిష్కరణ**

**మల్లాపూర్, జూలై 13:-**కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో మల్లాపూర్ మండలం హుస్సేన్ నగర్ గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కు విజ్ఞప్తి చేశారు. ఆదివారం హుస్సేన్ నగర్ గ్రామంలో పార్టీ నాయకుడు సయ్యద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎంఐఎం పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో గులాం అహ్మద్ హుస్సేన్ పాల్గొన్నారు. ఎంఐఎం పార్టీ జెండాను ఆవిష్కరించిన గులాం అహ్మద్ హుస్సేన్ కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో ఫోన్లో మాట్లాడారు. హుస్సేన్ నగర్ గ్రామంలో సైడ్ డ్రైనేజీ లేక పలుచోట్ల సీసీ రోడ్లు నిర్మాణం కాలేక గ్రామస్తులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని సైడ్ డ్రైనేజ్ లేకపోవడంతో మురుగునీరు రోడ్డుపై పారి పారిశుద్ధ్య సమస్యలకు విష జ్వరాలకు నిలయంగా మారే ప్రమాదం ఉందని ఎమ్మెల్యే దృష్టికి గులాం అహ్మద్ తీసుకెళ్లగా సానుకూలంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ స్పందించి హుస్సేన్ నగర్ గ్రామాన్ని ఆదర్శ వంతంగా తీర్చిదిద్దేందుకు తన శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు గులాం అహ్మద్ తెలిపారు ఈ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి మొదటిసారి హుస్సేన్ నగర్ కు విచ్చేసిన గులాం అహ్మద్ హుస్సేన్ కు గ్రామస్తులు ఎంఐఎం పార్టీ గ్రామ కమిటీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆత్మీయంగా సన్మానించారు. హుస్సేన్ నగర్ వెళ్ళిన వారిలో గులాం అహ్మద్ హుస్సేన్ వెంట జగిత్యాల ఎంఐఎం అధ్యక్షుడు యునస్ నదీమ్, కోరుట్ల అధ్యక్షుడు అబ్దుల్ రఫీ, మెట్పల్లి అధ్యక్షుడు మహమ్మద్ అఖిల్, మాజీ కౌన్సిలర్ రజియుద్దీన్ తదితరులు ఉన్నారు.

# వికె పార్వతమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించిన సిపిఐ నాయకులు



**అనంతపురం :** కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థాపకులు, స్వాతంత్ర సమర యోధులు కీర్తిశేషులు గుత్తి మాజీ శాసన సభ్యులు వికె ఆది నారాయణరెడ్డి సతీమణి వికే పార్వతమ్మ (100 రెండు నెలలు) వారి స్వగృహము 1వ రోడ్ అనంతపూర్ నందు తుది శ్వాస విడిచారు. విషయాన్ని తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి సి. జాఫర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సీ జాఫర్ మాట్లాడుతూ. సోమవారం ఉదయం 10 గంటలకు పార్వతమ్మ స్వగృహం నుండి అంతిమయాత్ర స్థానిక గుత్తి రోడ్డులో ఉన్న హరిశ్చంద్ర ఘాటులో అంత్రక్రియలు నిర్వహిస్తున్నట్లు వారి కుటుంబ సభ్యులు తెలియజేశారు అన్నారు.ఈ సందర్భంగా పార్వతమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు నారాయణస్వామి,మల్లికార్జున్, .వికే రంగారెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యులు రాజారెడ్డి, కేశవ రెడ్డి, నగర కార్యదర్శి శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు కత్తి నారాయణస్వామి, నగర సహాయ కార్యదర్శులు రమణ, కృష్ణుడు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి, నగర కార్యవర్గ సభ్యులు ఎల్లట్ల నారాయణస్వామి చిత్తర్చేడు రామాంజనేయులు శ్రీనివాసులు, బుక్కరాయసముద్రం మండల కార్యదర్శి మరియు స్వామి, సిపిఐ నాయకులు సుబ్రాజు తదితరులు ఘనంగా నివాళులర్పించారు.

# ఎమ్మిగనూరు పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శ్రీ బుట్టా శివ నీలకంఠ ని సన్మానం చేసిన పి.ఉసెని

**విద్యార్థుల సమస్యలపై నిరంతర పోరాటమే నా లక్ష్యం పట్టణ విద్యార్థి విభాగ అధ్యక్షుడు పి. హుస్సేన్**



**ఎమ్మిగనూరు జూలై 13:** ఎమ్మిగనూరు పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతనంగా పట్టణ విద్యార్థి విభాగ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన శ్రీ పి. హుస్సేన్ , పార్టీ సీనియర్ నాయకులు శ్రీ బుట్టా శివ నీలకంఠ ని, నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు మరియు మున్సిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ అహమ్మద్ ని, పార్టీకి అందురాలిన సేవలందిస్తున్న గువ్వలదొడ్డి మల్లేష్ ని ప్రత్యేకంగా సన్మానించారు. పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తున్న ఈ నేతలందరికీ కృతజ్ఞతగా ఈ సన్మానాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా హుస్సేన్ గారు మీడియాతో మాట్లాడుతూ "నాపై నమ్మకాన్ని ఉంచి పట్టణ విద్యార్థి విభాగ అధ్యక్ష పదవిని అప్పగించిన మన ప్రియ నాయకుడు, పార్టీ అధినేత, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానాయకుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి కి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. అలాగే, నియోజకవర్గ అభివృద్ధిలో అనూహ్యంగా పాలు పంచుకుంటూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి నమ్మిన సైనికురాలిగా ఎదిగిన మన నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక , పార్టీ సీనియర్ నేతగా అనేక యువ నాయకులను స్ఫూర్తిగా తీర్చిదిద్దిన బుట్టా శివ నీలకంఠ , రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులుగా యువతకు మార్గదర్శకులైన బుట్టా ప్రతుల్ యువతను ఏకతాటిపై నడిపిస్తున్న డి. నజీర్ అహమ్మద్ కు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను" అని తెలిపారు.

తాను చేపట్టబోయే కార్యాచరణపై పి. హుస్సేన్ గారు వివరంగా తెలియజేస్తూ "వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువతకు ఇచ్చిన ప్రాధాన్యం అంతులేనిది. వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి పాలనలో విద్యార్థులకు ఉచిత విద్య, వసతిగృహాలు, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, జేఎన్‌టీయూ వేదికగా నిర్వహించిన జాబ్ మేళాలు వంటి అనేక విధానాలు అమలయ్యాయి. కానీ ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం విద్యార్థుల పట్ల ఎలాంటి కట్టుబాటుతో లేదన్నది తెవేలైన విషయమే. విద్యార్థులకు ఇచ్చిన హామీలను విస్మరించడం, గ్యారంటీగా ఇచ్చిన ఉపాధి అవకాశాలపై నిశ్చలత కొనసాగించడం, స్కాలర్‌షిప్‌ల పట్ల నిర్లక్ష్యం చూపడంపై మేము ప్రశ్నించకుండా ఉండలేము. పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా, విద్యార్థి సమాజం హక్కులను కాపాడేందుకు నిరంతరం పోరాడతాను" అన్నారు."ఎమ్మిగనూరు పట్టణంలో ఉన్న అన్ని కాలేజీలు,కోచింగ్ సెంటర్లు, హాస్టళ్లు, విద్యార్థి వసతిగృహాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న వాస్తవ పరిస్థితులపై అధ్యయనం చేసి, వాటిని అధికారికంగా ప్రతినిధులకు తెలియజేసే విధంగా ప్రత్యేక కార్యాచరణ రూపకల్పన చేస్తున్నాను. విద్యార్థుల్లో నాయకత్వ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు వారిని చైతన్యపరిచే కార్యక్రమాలు, అవగాహన సెమినార్లు, స్ఫూర్తిదాయక సమావేశాలు నిర్వహిస్తాను. విద్యార్థులు సామాజిక నైతికతతో కూడిన సమగ్ర వ్యక్తిత్వం కలిగి ఎదగాలనే దృక్పథంతో విద్యార్థి విభాగాన్ని ముందుకు నడిపిస్తాను" అని హుస్సేన్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గిడ్డయ్య,పి రసూల్ ,కే లింగన్న ,జి రంగస్వామి ,ఈ అంజి ,కే పాండు,కే ఆంజనేయులు ,బి చంద్ర,బి వెంకటేష్,మోజిబ్,మహేష్,ఉదయ్,హర్ష తదితరులు పాల్గొన్నారు.

# దళితులు దేవాలయంలోకి వెళ్లకూడదని అడ్డగించి దాడి అగ్రవర్ణాలు



**అనంతపురం :**దళితులు దేవాలయంలోకి వెళ్ళినందుకుబయటకు గెంటివేసి దాడి చేసి అవమానపరిచిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సీ ఎస్టీ జేఏసీ తాలూకా చిలిమప్ప డిమాండ్ చేశారు హాస్పిటల్లో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శిస్తు అనంతపురం జిల్లా సెట్టూరు మండలం మాకోడికి గ్రామంలో రాత్రి 10 గంటల సమయంలో మొహరం పండుగ సందర్భంగా దళితుల దేవాలయంలోకి ప్రవేశం లేదని వెళితే తీవ్ర పరిణామాలు ఉంటాయని అదే గ్రామానికి చెందిన కొంతమంది బేసి సామాజిక వర్గం వాళ్లు అడ్డుపడడంతో దళిత గంగాధర్ అనే వ్యక్తి దేవాలయంలో కి వెళ్లడంతో ఆవేశంతో ఊగిపోయిన బీసీ సామాజిక వర్గం వాళ్ళు దళిత గంగాధరను చొక్కా పట్టుకొని బయటికి తోసి దాడి చేశారని అడ్డు వచ్చిన దళిత మహిళలను కించపరిచి హేళన చేసి మాట్లాడారని దళిత కాలిని లోకి వెళ్లి దళితులను భయపెట్టారని దళితులు భయపడి ఇంటిలోకి వెళ్లి దాచుకోవడంతో దళితుల తలుపులను బాధరని మీ అంత చూస్తామని బెదిరింపులతో భయ్యాబ్రాంతులకు గురిచేశారని గాయపడిన దళిత గంగాధర్ మహేష్ దళిత మహిళ కళ్యాణదుర్గము ప్రభుత్వం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని ఈ విషయం తెలుసుకున్న ఎస్సీ ఎస్టీ జేఏసి తాలూకా అధ్యక్షుడు చెలమప్ప పరామర్శిస్తూ జరిగిన సంఘటనను అడిగి తెలుసుకోవడం జరిగింది దళితులను అవమానపరిచి దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఎస్సీ ఎస్టీ జేఏసీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో న్యాయ పోరాటాలకు ముందుకు వెళతామని తెలియ జేస్తున్నాము ఈ కార్యక్రమంలో గంగాధర రామాంజనేయులు మహేష్ మా కోడికి యూత్ తదితరులు పాల్గొన్నారు

# అధిక వడ్డీల దౌర్జన్యాలు అరికట్టండి

**ఆత్మహత్యలు వద్దు న్యాయపోరాటం చేద్దాం సాకే హరి**

**అనంతపురం :** పేద ప్రజలను జలగల్ల పట్టిపీడిస్తున్న అధిక వడ్డీ వ్యాపారస్తుల దౌర్జన్యాలు అరికట్టాలని అధిక వడ్డీల వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షుడు సాకే హరి పేర్కొన్నారు.ఆదివారం ఆర్ బి అతిథి గృహంలో అధిక వడ్డీల వసూళ్ల కోసం చేస్తున్న దాడులు,దౌర్జన్యాలు,వేధింపులు ఆపాలని సమావేశం నిర్వహించారు.అవసరాలు నిమిత్తం చేసిన అప్పులకు వారం,నెల వడ్డీలను అధిక మొత్తంలో వసులు చేస్తున్నారని కట్టలేని పేదలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నా రన్నారు.అధిక వడ్డీలను కట్టి తీరాల్సిందేనని ఇళ్ల దగ్గరకు వచ్చి దుర్భాషలాడుతూ దాడులు చేయడానికి వెనుకాడడం లేదన్నారు.వీరి దౌర్జన్యాలు ఆగడాలను భరించలేక ఇల్లు వదిలి పెట్టి పోవడం ఆత్మహత్నాలకు పాల్పడడం బాధాకరమన్నారు. ఇప్పటికే అనేకమంది ప్రాణాలు కోల్పోవడం అలాగే మహబూబ్ భాషా అనే వ్యక్తి పురుగుల మందు తాగి చావు బతుకుల మధ్య కొట్టమిట్టాడుతున్నారని ఆవేదన చెందారు.ఖాళీ ప్రామిసరీ నోట్లు,చెక్కులు తీసుకొని ఇష్టానుసారం వాళ్లే రాసుకొని అక్రమంగా వసూలు చేయడం మంచిది కాదన్నారు.బాధితులు ఇల్లు వదిలి పోకుండా ఆత్మహత్యలు చేసుకోకుండా చట్ట ప్రకారంగా న్యాయం కోసం పోరాటం చేయడానికి ముందుకు వస్తే అండగా ఉంటామన్నారు.అధిక వడ్డీ వ్యాపారస్తుల అరాచకాలకు పోలీసులు కళ్లెం వేయాలని అలాగే అధిక వడ్డీ ప్రాంతాలను గుర్తించి బాధితులకు భరోసా కల్పించే విధంగా చైతన్యం తీసుకురావడానికి కృషి చేయాలని కోరారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి సింగం సదాశివరెడ్డి. కార్యదర్శులు జేఎం భాష సుగమంచి శ్రీనివాసులు.కోశాధికారి మనోహర్ రెడ్డి.సభ్యులు రాకెట్ల సూర్యనారాయణ.మహమ్మద్ రఫీ. ఏసుపాదం.శివానంద



బాధితులు పాల్గొన్నారు.

# జీడిపల్లి నుంచి పేరూరుకి భూములు ఇచ్చిన రైతులకు నష్టపరిహారము అందించి కాలువను తక్షణమే మే లో పూర్తిచేసి నీరు ఇవ్వాలి

**సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున**

**అనంతపురం :** హంద్రీనీవా ద్వారా పంట పొలాలకు నీరు ఇవ్వాలని జిల్లాలో హంద్రీనీవా ద్వారా పంట పొలాలకు తక్షణమే నీరు ఇవ్వాలని అలాగే జీడిపల్లి నుంచి పేరూరు డ్యాంకు రైతులు ఇచ్చిన భూములకు తక్షణమే పరిహారం అందించి డ్యాముకు నీరు ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున నియోజకవర్గ కార్యదర్శి పి రామకృష్ణ డిమాండ్ చేశారు సిపిఐ ఆత్మకూరు మండలం జనరల్ బాడీ సమావేశం ఆర్ డి టి స్కూల్ నందు శివ అధ్యక్షత జరిగినది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సి మల్లికార్జున నియోజకవర్గం కార్యదర్శి పి రామకృష్ణ మండల కార్యదర్శి నీళ్ల పాల రామకృష్ణ హాజరైనారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూకూటిమి ప్రభుత్వము ఇచ్చిన హామీలు ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని ముఖ్యంగా రైతులకు ఇచ్చిన హామీలు పెట్టుబడి సాయం కింద 20 వేల రూపాయలు రైతులకు ఇవ్వాలని ఇప్పటికే రైతులు వ్యవసాయము గిట్టబాటు దారులు లేక వ్యవసాయము సంక్షేమంలోకి నెట్టు బడిందని





వారిని ఆదుకోలేక ప్రభుత్వాలు చర్యలు చేపట్టలేదని మన నియోజకవర్గ హంద్రీనీవా కాలువను కింద నివసించే ఆకట్టుకు సాగునీరు అందించడానికి మే,తక్షణమే ప్రభుత్వాలు పిల్ల కాలువను తీసి పంట పొలాలకు సాగునీరు అందించాలని లేనిపక్షంలో ఆందోళన చేస్తామని ప్రభుత్వం కాలువకు లైనింగ్ వేసి రైతులకు అన్యాయం చేస్తుందన్నారు అలాగే పేరూరు డ్యామ్ కు మీరు ఇస్తామని గతంలో హామీ ఇచ్చిన చంద్రబాబు నేటికీ కాలవ,పూర్తి చేయలేదని కాల్వకు భూములు ఇచ్చిన రైతులకు ఇంతవరకు నష్టపరిహారం కూడా అందించలేదని మళ్లీ ఎప్పుడు రైతులకు నష్టపరిహారం ఇస్తారో కాలువను ఎప్పుడు పూర్తి చేస్తారో చెప్పాల న్నారు రైతులకు నష్టపరిహారం అందించక పోతే రైతులను సమీకరించి ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలోరైతు సంఘం మండల కార్యదర్శి బి రామాంజ నేయులు, సిపిఐ నాయకులు ఓబులేసు, గోపాల్ నాయక్, కృష్ణమూర్తి, రామన్న, తెలిసే నాయక్, తిప్పయ్య, చౌడప్ప, మహిళా సమైక్య నాయకురాలు సరస్వతి, లక్ష్మీదేవి, నల్లమ్మ, నారాయణమ్మ, రాయమ్మ, గోవిందు, ఈశ్వరయ్య, ముత్యాలు, శివ, మల్లికార్జున, రమణ , నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు

# ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ తల్లి మరియు పెద్దమ్మ తల్లి బోనాల జాతర

**కరీంనగర్ :** కరీంనగర్ పట్టణంలోని నూతన 26వ డివిజన్ సుభాష్ నగర్ పట్టణ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న పోచమ్మ తల్లి మరియు పెద్దమ్మ తల్లి బోనాల జాతరలో భాగంగా మొదట యావత్ ముదిరాజు కుల బంధువులంతా శ్రీ శ్రీ పోచమ్మ తల్లికి బోనాలు ఎత్తడం జరిగింది ఎంతో భక్తిశ్రద్ధలతో పోచమ్మ తల్లికి బోనాలు తీసి కానుకలు సమర్పించినారు ఎందులో భాగంగా స్థానిక నాయకులు కాంగ్రెస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు వైద్యుల శ్రీదేవి అంజన్ కుమార్ గారు మరియు చిగిరి రవీందర్ గారు ఎట్లా వేణు కొనగల అనిల్ తదితరులు పాల్గొని శ్రీ పోచమ్మ తల్లిని దర్శించుకున్నారు ఈ యొక్క బోనాల జాతరను ఇంత ఘనంగా నిర్వహించిన పట్టణ ముదిరాజ్ సంఘం కార్యవర్గ కమిటీ అధ్యక్షులు బాస వేణి భాను ప్రకాష్ ఉపాధ్యక్షులు బోయిన సంతోష్ కుమార్ ప్రధాన కార్యదర్శి నెల్లి శ్రీనివాస్ కోశాధికారి ఏంట్రా శ్యామ్ మరియు కార్యవర్గ సభ్యులు వెంకటేష్ తిరుపతి తిరుమలేష్ రాజు బోయిని రాజన్న పిట్టల సంతోష్ గౌరవ అధ్యక్షులు రాజానర్సి, నెల్లిపెద్దలు సంఘ ప్రతినిధులు పాల్గొని ఈ యొక్క బోనాల పండుగను విజయవంతం చేసినారు ఇట్టి ఎత్తి బోనాల పండుగ ఘనంగా నిర్వహించడం జరిగింది యావత్తు ఆషాడమాసం సందర్భంగా స్థానిక ప్రజలు అధిక సంఖ్



# మెట్ పల్లి మున్సిపల్ పై ఎంఐఎం జెండా ఎగురవేయాలి

**స్థానిక సంస్థల, మున్సిపల్ ఎన్నికలకు ఎంఐఎం సిద్ధం**
**ఎంఐఎం కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి గులాం అహ్మద్ హుస్సేన్**
**100మంది యువకులు..సీనియర్ సిటీజన్స్ ఎంఐఎంలో చేరిక**

**మెట్ పల్లి, జూలై 13:-**రాబోయే స్థానిక సంస్థల, మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీని జగిత్యాల జిల్లా వ్యాప్తంగా, ముఖ్యంగా కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గంలో కలిసికట్టుగా ఉండి రెట్టింపుగా బలోపేతం చేస్తే, మెట్ పల్లి, కోరుట్ల మున్సిపల్ కౌన్సిల్ పై ఆకుపచ్చ జెండా ఎగరడం ఖాయమని ఉమ్మడి ఎంఐఎం పార్టీ జిల్లా ఇన్చార్జ్, కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. ఆదివారం ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు మెట్ పల్లి పట్టణంలో ఎంఐఎంలో చేరికల కార్యక్రమానికి హాజరైన గులాం అహ్మద్ హుస్సేన్, ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఓఫంక్షన్ హాల్ లో ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ అఖీల్ ఆధ్వర్యంలో యువకులు, సీనియర్ సిటిజన్స్, ప్రజలు స్వచ్ఛందంగా ఎంఐఎం పార్టీలో చేరారు. వారందరికీ ఎంఐఎం పార్టీ గులాం అహ్మద్ హుస్సేన్ పార్టీలో చేరిన యువకులకు, పెద్దలకు ఎంఐఎం కండువా వేసి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికలే లక్ష్యంగా పార్టీని బలోపేతం చేయాలని కోరారు.స్థానిక సంస్థల, మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం, ఏరాజకీయ పార్టీతో పొత్తు పెట్టుకోకుండా,



ఎక్కువ స్థానాల్లో పోటీ చేయబోతుందని, కోరుట్లలో కనీసం 10స్థానాల్లో గెలిచి తాము సత్తా చాటుతామని సూత్రప్రాయంగా చెప్పారు. గడచిన రెండు అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు, ఓటములను నిర్ణయించే శక్తిగా ఎదిగిన ఎంఐఎం పార్టీ, రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు పనిచేస్తామన్నారు. ఎంఐఎంలో చేరిన వారు టికెట్ ఆశించి రావద్దని పార్టీని బలోపేతం చేయడంతో పాటు పేద ప్రజల సేవే లక్ష్యంగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కృషి చేయాలని, పార్టీలో చేరినటువంటి నాయకులకు హితబోధ చేశారు. ఉమ్మడి జిల్లాలో మెట్ పల్లి, రామగుండం, పెద్దపల్లి, జగిత్యాల, గోదావరి ఖని, సిరిసిల్ల, హుజురాబాద్, కరీంనగర్ మున్సిపల్ కౌన్సిల్ ల పరిధిలో తమ అధినేత ఆదేశాల మేరకు విస్తృతంగా ఎంఐఎంలో చేరికలు ఉంటాయన్నారు. ఎంఐఎం ముస్లింల పార్టీ కాదని, దళిత, అణగారిన, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడే పార్టీ అన్నారు. అన్ని వర్గాలను కలుపుకొని సామాజిక న్యాయమే లక్ష్యంగా రాబోయే ఎన్నికల్లో ప్రజల్లోకి





వెళతామన్నారు. పార్లమెంట్ వేదికగా బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ దళిత, పీడితుల పక్షాన పోరాడే నాయకుడన్నారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ కు, కోరుట్ల ఎంఐఎం పట్టణ కమిటీ నాయకులు ఆత్మీయంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో..ఎంఐఎం జగిత్యాల అధ్యక్షుడు యునూస్ నదీమ్, కోరుట్ల అధ్యక్షుడు అబ్దుల్ రఫీ, మాజీ కౌన్సిలర్ రజియుద్దీన్, నాయకులు వాజిద్, హాఫీజ్ ఖురేషీ, రహీం, సురేష్, కరీం, మెట్ పల్లి నాయకులు చాంద్ పాషా, షెహబాజ్, మహమ్మద్ ఇర్ఫాన్, హుస్సేన్, గఫార్, చాంద్, షోయబ్, అబ్దుల్ ఘనీ, షకీల్ తో పాటు పట్టణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అబ్బురం అమోఘం చిన్నారి నృత్యం



**షాద్ నగర్ జులై13:**షాద్ నగర్,మధురమైన గానాలతో చేసిన చిన్నారి అక్షయ కూచిపూడి నృత్యం చూపారులను ఎంతగానో అలరించింది. గురు పూర్ణిమ ను పురస్కరించుకొని హైదరాబాద్ బిల్లా ఆడిటోరియం లో శ్రీ రాజరాజేశ్వరి భరత కళా సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలో ప్రబోదయ డాన్స్ అండ్ మ్యూజిక్ షాద్నగర్ పట్టణానికి చెందిన ప్రముఖ నృత్య గురువు రంజు ప్రవీణ శిష్యురాలు అక్షయ ఒక పరి ఒక పరి వయ్యారమే.. అంటూ అభినయ ఆహాభావాలతో అలభరిచిన నృత్యం చూపరులను ఎంతగానో అలరించింది. ఈ కార్యక్రమంలో నాట్య గురువు మాట్లాడుతూ... సాంప్రదాయ మైనటువంటి ఈ కళ పట్ల అభిమానంతో శిక్షణ అందిస్తున్న తల్లిదండ్రులను వారు అభినందిస్తూ. విద్యార్థులు మంచి ఉన్నత శిఖరాలకు చేరుతారని అన్నారు. నాట్య గురువు రంజు ప్రవీణ ను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందించారు. అలాగే చక్కటి ప్రదర్శనను ప్రదర్శించిన విద్యార్థులకు, ప్రశంసా పత్రం, మెమెంటోళ్లను శ్రీ రాజరాజేశ్వరి భరత కళ సేవా సమితి నిర్వాహకుల చేతుల మీదుగా అందించారు.

# శ్రీశ్రీమైసమ్మ,తాయమ్మ,పూజలో పాల్గొన్ననర్వ మాజీ సర్పంచ్,బంగ్లా స్వాతి లక్ష్మీకాంత్ రెడ్డి



**నారాయణపేట జిల్లా:**నర్వ మండల కేంద్రంలోని గ్రామ దేవతలు శ్రీ శ్రీ శ్రీ మైసమ్మ. తాయమ్మ, కర్రెమ్మ, కెంచమ్మ వార్ల పూజలో పాల్గొని మొక్కులు తీర్చుకుంటున్న నర్వ మాజీ సర్పంచ్ శ్రీమతి బంగ్లా స్వాతి లక్ష్మికాంత్ రెడ్డి గారు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ,డాక్టర్, బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు, అనంతరం డాక్టరేట్ అవార్డు పొందిన బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి గారిని సన్మానించిన ,,,డాక్టర్ .కృష్ణయ్య గారు

# పద్మశాలి సంఘం నూతన అధ్యక్షులుగా కంచె భాస్కర్



**నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం:** శ్రీ భక్త మార్కండేయ స్వామి కమ్యూనిటీ హాల్ లో ధన్వాడ పద్మశాలి సంఘం నూతన అధ్యక్ష ఎన్నికలో కంచె భాస్కర్ ను అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా పద్మశాలి కులస్తులు నూతన అధ్యక్షుడికి సన్మానం నిర్వహించారు

# నేషనల్ స్టార్ ఎక్సెలెన్స్ అవార్డు ఎన్నికైన న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్

### శబాష్ మాస్టర్ అహ్మద్ ఖాన్




**షాద్ నగర్ జులై 13:**వై ఎమ్ సిఅకాడ మీ అధ్యర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్టంలో ని విజయవాడ పట్టణం లో ఈ నెల 20 వ తారీకు జరగనున్న నేషనల్ స్టార్ ఎక్సెలెన్స్ అవార్డ్స్ కు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం లోని న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ యంగ్ అండ్ డైనమిక్ మాస్టర్ అహ్మద్ ఖాన్ ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా మాస్టర్ అహ్మద్ఖాన్ మాట్లాడు తూ నేషనల్ స్టార్ ఎక్సెలెన్స్ అవార్డు కు నన్ను ఎన్నుకున్నందుకు వై ఎమ్ సి అకాడ మీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ నెల 20 వ తేదిన విజయవాడ లోని గజ్జల సరోజినీ దేవి ఫంక్షన్ హాల్లో సినీ హీరో భానుచందర్ చేతులమీదుగా ఈ అవార్డ్స్ అందజేస్తున్నారని తెలిపారు.

# మక్తల్ లో,వాటర్ హీటర్ షార్ట్ సర్క్యూట్

### కావడంతో ఇంట్లో మంటలు చెలరేగి 13 ఏళ్ల బాలిక సజీవ దహనమైన విషాద ఘటన



**నారాయణపేట జిల్లా:** మక్తల్ పట్టణం నందిని నగర్లో ఆది వారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మక్తల్ శివారులోని నందిని నగర్కు చెందిన కిష్టప్ప, సుజాత దంపతులు చిన్న పాటి ఇంట్లో ని వాసం ఉంటున్నా రు. మేస్త్రీ పని చేస్తూ జీవనాన్ని కొనసాగిస్తున్న ఈ దంపతులు రోజు మాదిరిగా ఉదయం పనుల కోసం బయటకు వెళ్లారు. వారి పెద్ద కుమార్తె భానుప్రియ అలియాస్ భవాని (13) ఇంట్లో ఉండగా, చిన్న కూతురు సమీపంలోని పిల్లలతో ఆడుకోవడానికి బయటకు వెళ్లింది.భానుప్రియకు మతిస్థిమితం అంతంత మాత్రంగానే ఉండి, సరిగా కండ్లు కనిపించని భానుప్రియ ఇంట్లోనే ఉండిపోయింది. తల్లిదండ్రులు ఇంట్లోని వాటర్ హీటర్ ఆన్ చేసి వదిలి వెళ్లి ఉండొచ్చని అనుమానం వ్యక్తమవుతోంది. కరెంట్ తిరిగి వచ్చినప్పుడు హీటర్ అధికంగా వేడెక్కి షార్ట్ సర్క్యూట్ కావడంతో ఇంట్లో మంటలు చెలరేగాయి. పరిస్థితిని అర్థం చేసుకోలేని భానుప్రియ ఇంట్లోనే ఉండిపోయి మంటల్లో చిక్కుకొని సజీవ దహనమైంది. ఇంటికి కొంత దూరంలో ఆడుకుంటున్న చెల్లెలు ఇంటి వైపు మంటలు వస్తున్నట్లు గమనించి, పొరుగు వారికి సమాచారం ఇచ్చింది.

# జిల్లాలో పుష్కలంగా యూరియా ఇతర ఫెర్టిలైజర్స్: కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్,జూలై13 :**జిల్లాలో పుష్కలంగా యూరియా ఇతర ఫెర్టిలైజర్స్ రైతులకు అందుబాటులో ఉన్నట్లు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.పాపన్నపేట మండలం లక్ష్మీ నగరం గ్రామంలో ఆదివారం పురుగుల మందుల దుకాణాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎరువులు సకాలంలో అందేలా పటిష్ట చర్యలు చేపట్టామని పేర్కొన్నారు.యూరియా,కాంప్లెక్స్ ఎరువుల నిల్వ,అమ్మకాలు ఈ పాస్ యంత్రంలో నమోదు వివరాలు,దుకాణం, గోదాంలోని ఎరువులు, పురుగు మందుల నిల్వలను పరిశీలించారు.ప్రస్తుతం యూరియా,కాంప్లెక్స్ ఎరువులు,పొటాష్ అందుబాటులో ఉన్నట్లు, యూరియాకు ఎలాంటి ఇబ్బంది లేదని కలెక్టర్ తెలిపారు.రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని జిల్లాలోని అన్ని గ్రామాలకు ప్రణాళిక బద్ధంగా,వివిధపంట దశల ఆధారంగా రైతులకు సరిపడా యూరియా, ఎరువులు ప్రభుత్వం నుండి అందజేయబడు తోందన్నారు. జిల్లా



మొత్తంలో 4675.89 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయన్నారు. మండలంలోని వివిధ గ్రామాలను,ఎరువుల విక్రయ కేంద్రాలకు మ్యాపింగ్ చేయాలని, వ్యవసాయ సిబ్బందిని



ఆదేశించినారు. ఎరువుల విక్రయ కేంద్రాల నిర్వహకులు ప్రతిరోజు సమయపాలన పాటించి, వచ్చిన ఎరువులను క్రమ పద్ధతిలో రైతులకు అందించాలని తెలిపారు.ఈకార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా:జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్,జూలై13 :**రైతులకు నిరంతరాయంగా విద్యుత్ ను సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విద్యుత్ అధికారులను ఆదేశించారు. ఆదివారం మెదక్ జిల్లా పాపన్నపేట మండల పరిధిలోని పొడిచన్ పల్లి విద్యుత్ సబ్ స్టేషన్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో విద్యుత్ ఎంత వినియోగం ఉంది,దానికి తగ్గట్లు శాఖ పరంగా తీసుకుంటున్న చర్యల పై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా ప్రణాళిక బద్దంగా నిరంతరం విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.విద్యుత్ సరఫరాలో లోటు పాట్లు తలెత్తినా ఎడల యుద్ధ ప్రాతిపదికన సమస్యను



పరిష్కరించడంతో పాటు మళ్లీ సమస్య పునరావృతం కాకుండా ప్రత్యేక బృందాల ద్వారా చర్యలు తీసు కుంటున్నామన్నారు. ఎలాంటి ఓవర్ లోడ్ లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా కు చర్యలు చేపట్టాలని కలెక్టర్ విద్యుత్ అధికారులకు సూచించారు. జిల్లాలో ఎక్కడ విద్యుత్ అంతరాయం ఏర్పడినా వెంటనే 1912 కు టోల్ ఫ్రీ నెంబర్ కు విద్యుత్ వినియోగదారులు ఫోన్ చేసే విధంగా ప్రజలకు ఈ నెంబర్ తెలిసే విధంగా ప్రచారం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో కలెక్టర్ వెంట విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సిబ్బంది పనితీరు భేష్: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్,జూలై13 :** అన్ని పని దినాల్లో అందుబాటులో వైద్య అధికారులు సిబ్బంది సేవలు బాగున్నాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు కితాబు నిచ్చారు. మెదక్ జిల్లా పాపన్నపేట మండల పరిధిలోని పొడిచన్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆదివారం రోజు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న వైద్యాధికారులు, సిబ్బంది పనితీరు బేష్ అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు.పీహెచ్ సీ లోని హాజరు పట్టికను పరిశీలించారు.ప్రతి రోజు ఇన్ పేషెంట్లు ( Inpatients ) , అవుట్ పేషెంట్లు (Outpatients )ఎంత మంది వస్తున్నారు. మందులు అందుబాటులో ఉన్నాయా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం రోగులతో మాట్లాడి వైద్య సేవలపై



ఆరా తీశారు. నిరంతరం వైద్యసేవలు అందుతున్నాయని రోగులు చెప్పడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో



వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# గణపతి దేవాలయ నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన: రాజ్ కుమార్ రెడ్డి

### గురుస్వాములతో కలిసి దేవాలయ నిర్మాణ కొలతల పరిశీలన

**నారాయణపేట జిల్లా / :**నారాయణపేట జిల్లా కేంద్రంలోని వల్లంపల్లి రోడ్డులో ఉన్న శబరి పీఠం దేవాలయ ఆవరణలో భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో త్వరలో నిర్మించనున్న శ్రీ గణపతి దేవాలయ నిర్మాణానికి సంబంధించిన కొలతలను ఆదివారం దేవాలయ నిర్వాహకులు, గురుస్వాములతో కలిసి భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి



పరిశీలించారు. త్వరలోనే శ్రీ గణపతి దేవాలయ నిర్మాణానికి గురుస్వాములు, భక్తులతో కలిసి శంకుస్థాపన చేస్తామని రాజ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. శబరి పీఠం ప్రాంగణంలో గణపతి ఆలయాన్ని నిర్మించాలని జనవరి మాసంలో రాజ్ కుమార్ రెడ్డిని కలిసి విన్నవించడం జరిగిందని, కోరిన వెంటనే గణపతి దేవాలయ నిర్మాణానికి సహకరించారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు కాకర్ల భీమయ్య, అప్పి, జంగిటి వెంకటేష్, బాబు, తిప్పన్న, కృష్ణ, బాలు, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, గోపాల్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి: ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ బాలరాజు

**నారాయణపేట జిల్లా /** నారాయణపేట జిల్లా ప్రజలు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మరియు రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ బాలరాజు తెలిపారు.నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఓల్డ్ బస్టాండ్ వద్ద ప్రజలకు రోడ్డు భద్రత నియమాల పై, దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగల పట్ల జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ బాలరాజు మాట్లాడుతూ.ప్రజలు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు తప్పకుండా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని తెలిపారు. రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వివిధ గ్రామాల నుండి సంతకు వచ్చే సమయంలో ఇంట్లో ఒకరు తప్పకుండా ఉండేలా చూసుకోవాలని లేని యెడల బంగారు విలువైన వస్తువులను బ్యాంక్ లాకర్లలో దాచుకోవాలని సూచించారు. షాపింగ్కు , బ్యాంక్ కు వచ్చే సమయంలో



అప్రమత్తంగా ఉంటూ తమ విలువైన వస్తువులను డబ్బులను జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. ఇటీవల కాలంలో సైబర్ నేరగాళ్లు అనేక రూపాలలో ప్రజలను మోసం చేస్తున్నారని ముఖ్యంగా బ్యాంక్ ఖాతాల వివరాలు ఓటీపీలు, ఆధార్, పాన్ వంటి వ్యక్తిగత సమాచారం పొంది ఖాతాలో డబ్బులు కాజేస్తున్నారు సోషల్ మీడియా ఫోన్ కాల్స్, ఫేక్ లింక్స్ ద్వారా మోసాల పాల్పడుతున్నారు. అలాంటి వారి పట్ల



అప్రమత్తంగా ఉండాలని ఒకవేళ సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ కానిస్టేబుల్ నరేష్ , ఇమానియల్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**నారాయణపేట జిల్లా / :** నారా యణపేట ప్రభు త్వ జూనియర్ కళాశాలలో అభ్య సించిన ఇంటర్ 2008-2010 బ్యాచ్ విద్యార్థులు 15 సంవత్సరాల తర్వాత మాధ్యమిక విద్య పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం రోజు లక్ష్మీబాంకెట్స్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. తమ గురువులను పూలతో ఆహ్వానించి స్వాగతం పలకడం జరిగింది. వందమంది విద్యార్థులతో జ్ఞాపకాలని అనుభవాలను స్మృతులను గుర్తు చేసుకుంటూ ఎంత ఉత్సాహంతో ఆనందంతో రకరకాల అభిరుచులను పంచుకుంటూ ఎంతో ఆప్యాయంగా మృదువుగా సామాజిక స్పృహ తోటి ఆర్థిక అసమాన తలం తొలగించే విధంగా భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా, నిలిచే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ఆనాటి ఉపాధ్యాయులు వసంత శ్రీలత శోభారాణి, సతీష్ రెడ్డి, నరసింహారెడ్డి, సత్యనారాయణ హాజరు కావడం జరిగింది. జీవితంలో ఎదుర్కొనే సమస్యలను సమర్థవంతంగా ఎదురుకునేందుకు ప్రేరణ కల్పించిన ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# మండల రెడ్డి సేవా సమితి అధ్యక్షులుగా చీరల సుధాకర్ రెడ్డి

**నారాయణపేట జిల్లా:** ధన్వాడ మండ లం రెడ్డి సేవాసమితి కార్య వర్గం ఎన్నికలు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు వై వెంకట రామారెడ్డి నాయకులు రాఘవేందర్ రెడ్డి చిట్టెం మాధవరెడ్డి సారధ్యంలో ఆదివారం నాడు వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఏకగ్రీవంగా జరిగాయి మండల రెడ్డి సేవా సమితి అధ్యక్షులుగా చీరల సుధాకర్ రెడ్డి ఉపాధ్యక్షులుగా టీ దామోదర్ రెడ్డి ఏ గోపాల్ రెడ్డి అనంతరెడ్డి ప్రధాన కార్యదర్శిగా వై సుదర్శన్ రెడ్డి సంయుక్త కార్యదర్శిగా రఘువీరా మనోహర్ రెడ్డి కోశాధికారిగా టీ నాగిరెడ్డి ఎన్నికయ్యారు సలహాదారులుగా ఆర్ వెంకట్ రెడ్డి గూడూరు సుదర్శన్ రెడ్డి సంజీవరెడ్డి తదితరులు ఎన్నికయ్యారు

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# బీసీ వాదమే నిజమైన ప్రజాస్వామ్యవాదం

భారతదేశ ప్రజాస్వామ్యం "ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు" అనే నినాదంపై ఆధారపడింది. వాస్తవికంగా చూస్తే, ఈ దేశంలో తరతరాలుగా కొంతమంది వర్గాలు అధికారం, వనరులు, అవకాశాల పైన అధిపత్యాన్ని చూపిస్తూ వస్తున్నాయి. ఈ సందర్భంలో బీసీ వాదం అనేది ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువులాంటి ఒక సూత్ర తత్వంగా ఎదిగింది. ఎందుకంటే ఇది ప్రజాస్వామ్యానికి నిఖార్సైన ఆచరణాత్మక రూపాన్ని కలిగించే సామర్థ్యం కలిగి ఉంది.దేశ జనాభాలో సింహ భాగం మైన వెనుకబడినవర్గాల అస్తిత్వం పై పెద్దఎత్తున చర్చ జరుగుతున్న సందర్భంలో బీసీ వాదం అనేది ఒక ప్రజాస్వామిక డిమాండ్‌గా చెప్పవచ్చు. బీసీ వాదం అనగా బ్యాక్‌వర్డ్ క్లాసుల ఆర్థిక, సామాజిక, రాజకీయ అస్తిత్వాన్ని గుర్తించి, వారిని సమాజంలో సమానస్థాయికి తీసుకురావడమే. ఇది కేవలం ఓ రక్షణాత్మక వాదం మాత్రమే కాదు. ఇది చారిత్రకంగా వెనుకబడిపోయిన వర్గాల హక్కులను ప్రజాస్వామ్య పద్ధతుల్లో సాధించాలనే సిద్ధాంతం.ఒక సమూహం లోని మెజార్టీ ప్రజల జీవనం లో మెరుగైన సాధికారత కోసం వచ్చే డిమాండ్ పూర్తి ధర్మ బద్ధమైనది. ప్రజాస్వామికమైనది. ప్రజాస్వామ్యానికి బీసీ వాదం అనేది పునాది అంశం.. నిజమైన ప్రతినిధిత్వం: ప్రజాస్వామ్యంలో పాలన అనేది ప్రజల చేతులలో ఉండాలి. కానీ ఏకపక్ష వర్గాల ఆధిపత్యంతో ప్రతినిధిత్వం అసమానంగా మారుతుంది. బీసీ వాదం ద్వారా వెనుకబడిన వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం లభించడంతో ప్రజాస్వామ్యం స్థిరతకు నాంది పలుకుతుంది. ప్రజాస్వామ్యం ప్రజ్వరిల్లుతుంది. సామాజిక న్యాయం: బీసీలు సామాజికంగా తరతరాలుగా బహిష్కరించబడిన వర్గాలు. ఈ



వర్గాలకు విద్య, ఉద్యోగం, రాజకీయం మొదలైన రంగాలలో సమాన అవకాశాల కోసం పోరాటం చేయడం ప్రజాస్వామ్య విలువలకే నిబంధిత విధానం.బీసీ వాదం కేవలం సామాజిక హక్కులకే పరిమితం కాదు. ఇది ఆర్థికంగా బలహీన వర్గాల సాధికారతకూ పునాది వేస్తుంది. ఇది ఆర్థిక న్యాయానికి దారి తీస్తుంది ఇది ప్రజాస్వామ్య సుస్థిర స్థాపనకు దారితీస్తుంది.బీసీ వాదం ఒక ప్రజాస్వామిక డిమాండ్ గా ప్రారంభమై అది బడుగు వర్గాల రాజ్యాధికారానికి దారి చూపుతుంది.ప్రజాస్వామ్యంలో శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థలపై సమాన ఆధిపత్యం కోసం ప్రశ్నిస్తుంది. బీసీ వాదం దిశగా ఉద్యమాలు, సంఘాల సమన్వయం, రాజకీయ పార్టీల పై ఉద్యమాల వత్తిడి ప్రభావం బీసీ వర్గాల ప్రాతినిధ్యం ఆయా పార్టీలో పెరగడం ఇవన్నీ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం లో కీలక పాత్ర పోషిస్తాయి. బీసీ వాదం కుల పునాదులను గుర్తించినా, అది వర్గ చైతన్యం సామాజిక సమానత్వంపై దృష్టి పెడుతుంది. ఇది బహుళత్మక సమాజానికి అనుగుణంగా, అన్ని వర్గాల స్వాభిమానాన్ని గుర్తించే విధంగా పని చేస్తుంది.బీసీ వాదం అనేది ప్రజా ఒక సమూహ డిమాండ్ గా కనిపిస్తున్నప్పటికి అది ప్రజలోని మెజార్టీ ప్రజల డిమాండ్ గా చూడాలి. అప్పుడే బీసీ వాదం లోని విస్తృతిని మనం అర్థం చేసుకోగలుగుతాం.బీసీ వాదం అనేది కేవలం వెనుకబడిన వర్గాల కోసం మాత్రమే కాదు. ఇది సమాజంలోని ప్రతీ వర్గం, ప్రతీ వ్యక్తి హక్కులను కాపాడే ప్రజాస్వామ్య పరిరక్షక వేదిక. ఇది సమానత్వం, న్యాయం, స్వరాజ్యం అనే త్రిసూత్రాలను నిజంగా అమలు చేసే మార్గం. అందుచేత, బీసీ వాదమే ఈ దేశంలో నిజమైన ప్రజాస్వామ్యవాదం అని ఖచ్చితంగా చెప్పొచ్చు. బిసి వాదం ఒక డిమాండ్ మాత్రమే కాదు అది ప్రజాస్వామ్య పరిపుష్టికి దోహదకారి.



- దొమ్మాట వెంకటేష్
ఫ్రీలాన్స్ జర్నలిస్ట్

# అధికారమే "ఆయన" ఏకైక సిద్ధాంతం

దాని కోసం ఏమైనా చేస్తారాయన. దాన్ని పొందడానికి, నిలబెట్టుకోవడానికి ఎన్ని రూపాలైనా ధరిస్తారాయన. ఎప్పటికప్పుడు ఆయా సందర్భాలను బట్టి రకరకాల సిద్ధాంతాలను చెబుతూ ఉంటాడాయన.కుడి, ఎడమ, మధ్య, అతివాద, మితవాద నిమ్న, అధమ, ఉన్నత, సనాతన, పురాతన ఆధుని క, చాంధస భావాలు, అత్యాధునిక సిద్ధాం తాలను ఒకేలా చూస్తారు. ఆయన దృష్టి, దృక్పథంలో ఇవి అన్నీ ఒక్కటే. అన్నిటి పట్లా ఆయన సమ దృష్టినే ప్రదర్శిస్తారు. దేని పట్ల వివక్ష చూపరు.ప్రత్యేక ఆపేక్షనూ ప్రదర్శి ంచరు. అయితే దానికి సందర్భ శుద్ధి అని ఒకటి ఉంటుంది కదా. అలా సమయం, సం దర్భం, అవసరం అనే వాటికి అనుగుణంగా అర్థాలు, అన్వయాలు, వివరణలు, నిర్వచనాలు సకలం మారిపోతూ ఉంటాయి. కాలానుగుణంగా మారి పోవాలి కదా. అది మాత్రమే అసలు సంగతి..అలా ఎప్పటికెయ్యది అవసరమో దాన్ని బాగానే పసిగడతారు. ఆ అవసర సమయాన సరితూగే సిద్ధాంతానికి జై కొడతారు.దాన్ని ఆయన భుజానికి ఎత్తుకుంటారు. ఆకాశానికి ఎత్తుతారు.దానికి మించిన సిద్ధాంతం మొత్తం భూ ప్రపంచంలోనే లేదు అని ప్రకటిస్తారాయన. ఆ మాటలకు విస్తృత ప్రచారం కల్పించే వందిమాగధ మీడియా ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుంది కదా. దానికి వేరే పని ఏమీ లేదు.అదే ఏక్కైక కర్తవ్యం కూడా. ఎందుకంటే.. తమ నాయకుడు ఆ సందర్భంలో భుజానికి ఎత్తుకున్న అంశం, సిద్ధాంతానికి విస్తృత ప్రచారం కల్పించడంలోనే సకల వ్యక్తిగత, కుల, వర్గ ప్రయోజనాలు దాగి ఉన్నాయి. ఉంటాయి కదా. అంతే కాదు.. సందర్భానుసారం ఆయన కొత్త, కొత్త సిద్ధాంతాలనూ కనిపెడుతూ ఉంటారు. రెండు కళ్ల సిద్ధాంతం వినే ఉంటారు. కొబ్బరి చిప్పల సిద్ధాంతం గురించి చాలా మంది వినే ఉంటారు. చాలా మందికి గుర్తుండే ఉంటుంది ఇవి ఆయన గారి మానస పుత్రికలే.వ్యవసాయం దండగ అనే ఆణిముత్యపు పలుకులు ఆయన గారివే. అర్ధ శాస్త్రం చదువుకున్న ఆయన చరిత్ర చదవడం దండగ అప్పట్లో ప్రకటించారు.అన్ని ఇజాలకు కాలం చెల్లింది, ఇప్పుడు మిగిలిన ఏకైక ఇజం టూరిజం మాత్రమే అని ప్రవచించి%శీ%ది ఆయన మొబైల్ ఫోన్ ను కనిపెట్టింది ఆయనేనట. ఐటీ %ళి%ఇన్ఫర్మేషన్ టెక్నలాజీ%ఠి%ని కూడా కనిపెట్టింది ఆయనేనట.చారిత్రాత్మక హైదరాబాద్ నగరాన్ని నిర్మించింది కూడా ఆయనేనట.ఒకానొక కాలంలో ఆయన ఢిల్లీలో జాతీయ రాజకీయ చక్రాన్ని గిర గిరా తిప్పారని చెబుతారు. ఆయనే 40 ం ఇయర్స్ పొలిటికల్ ఇండస్ట్రీ. వన్ అండ్ ఓన్లీ సీనియర్ మోస్ట్ చీఫ్ మినిస్టర్ ఇన్ ద కంట్రీ.ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత, విభజిత రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత, మళ్ళీ ఇప్పుడు ముఖ్యమంత్రిగా అనేక పదవులను అలంకరించిన అత్యంత సీనియర్ రాజకీయ నేత ఆయన. రాజనీతిజ్ఞుడిని అని తనకు తానుగానే ప్రకటించించుకున్న ఏకైక రాజకీయ నాయకుడాయన. ఆయన అతి పెద్ద విజనరీ అని ఒక సెక్షన్ మీడియా తెగ ఊదర గొడుతుంది. ఇప్పుడాయనే.. "ఎక్కువ మంది పిల్లలను కనాలి"అనే సరికొత్త, వినూత్న సిద్ధాంతాన్ని ప్రవచించారు.ముగ్గురి కంటే ఎక్కువ మంది పిల్లలను కనేవాళ్లు మాత్రమే దేశ భక్తులని, అలా కనని, కనలేని వాళ్లు అందరూ దేశ ద్రోహులు అని సిద్ధాంతీకరించారాయన. అయితే.. ఆశ్చర్యకరమైన ఒక సంగతిని ఇక్కడ తప్పని సరిగా ప్రస్తావించాలి. అధిక జనాభా సిద్ధాంతాన్ని ప్రవచిస్తున్న ఈయన గారికి ఒకే ఒక్క మగ సంతానం. తన "సుదీర్ఘ రాజకీయ వారసత్వ కీర్తి కిరీటా"న్ని బుద్ధావతారం లాంటి సదరు పుత్ర రత్నానికి ఎలాగైనా తగిలించే%శీ%దుకు ఆయన, ఆయన గారి అనుంగు మీడియా



ఆపసోపాలు పడుతున్నది. ప్రజాస్వామ్య పరిరక్షణ అనే పేరిట మామ నుంచి పార్టీ సారథ్యాన్ని, అధికారాన్ని స్వాధీనం చేసుకున్న ఆయన గారు భవిష్యత్తులో తనకు ఎవరూ పోటీ రాకుండా దిగ్విజయంగా మంత్రాంగం నడిపి ఎలాంటి రాజకీయ అడ్డు లేకుండా చేసుకోగలిగారు.నట సింహంగా ప్రచారం పొందిన బావమరిదిని తెలివిగా వియ్యంకుడిగా మార్చి వేసుకొని నోరు మూయించారు. పెద్ద బావమరిదికి అప్పట్లోనే ఒక ఆరు నెలల మంత్రి పదవిని ఎరవేసి రాజకీయ శూన్యుడినిగా చేశారు. మామను అధికారానికి దూరం చేసిన అతి స్వల్ప కాలానికే పెద్ద తోడల్లుడిని మాయ చేసి రాజకీయంగా మూలన కూర్చో బెట్టారు. అలాంటి వ్యక్తి ఎవరో ప్రత్యేకించి వివరించనక్కర లేకుండా అందరికీ అర్థమైపోయే ఉంటుందనుకుంటా. ఇదండీ సంగతి. **గందె గోవర్ధన్**



# ఆ మహానేతకు మార్గదర్శక మండలి నియమం వర్తించేనా?

భారత రాజకీయాలు చూస్తున్న, తెలిసిన వారికి ఈ మాట తెలిసే ఉంటుంది. 75 యేళ్ళు నిండిన వారిని క్రియాశీల రాజకీయాలకు దూరం చేయడం కోసం ప్రస్తుత అధికార పార్టీ రూపొందించిన ఒక నియమం. ఎల్ కే అద్వానీ, మురళీ మనోహర్ జోషి లాంటి కీలక వృద్ధ నాయకులను క్రియాశీల రాజకీయాల నుంచి వెలి వేయడం కోసం రూపొందించిన నియమం. అని అందరికీ నాడే అర్థమై ఉంటుంది. 75 యేళ్ళు నిండిన ఆ పార్టీ నాయకులు ఈ నియమం పేరిట ఏర్పడిన సదరు మార్గదర్శక మండలిలో పని చేస్తూ యువ నాయకత్వానికి దిశా నిర్దేశనం చేయాలి. ఎలాంటి అధికార పదవులకు పోటీ పడ కూడదు. ఇదే విషయాన్ని ఈ దేశ పాలక పార్టీ మాతృ సంస్థ ఆర్. ఎస్. ఎస్. సర్ సంఘ చాలక్ మోహన్ భగవత్ ప్రస్తావించారు. ఆయన ప్రస్తావనలోని ఆంతర్యాన్ని తెలియదు గాని, దాన్ని ఎవరి కోణంలో వారు విశ్లేషించు వచ్చు అన్వయం చేసుకో వచ్చును అలాంటి వృద్ధ నాయకులు ఆ పార్టీకి చెందిన యువ నాయకత్వానికి మార్గదర్శనం చేయాలి. అదే ఇప్పుడు చర్చలోకి వచ్చిన అంశం. ఈ యేడాది సెప్టెంబర్ 17 న ప్రధాన మంత్రికి 75 యేళ్ళు నిండి 76 వ యేడాదిలోకి ప్రవేశించనున్నారు. ఈ నియమం రూపొందించిన నాయకులకు వర్తిస్తుందా? లేదా?అనేదే ఇక్కడ ప్రస్తుత ప్రస్తావన. ఇక్కడ సందర్భం, చర్చ కూడా అదే. ఈ కోణంలో..సదరు మార్గదర్శక మండలి కొందరిని తప్పించడం, తమ దారి నుంచి అడ్డు తొలగించు కోవడం కోసమేననే ఒక అభిప్రాయం ఉన్నది. దానిలోని నిజానిజాల ప్రస్తావన మాత్రమే ఇక్కడి సందర్భం అది అన్ని వేళలా, సకల సందర్భాల్లో, అందరికీ అన్వయించే యూనివర్సల్ సూత్రం, నియమం,చట్టం ఎంత మాత్రం కాదు.నా లాంటి వారికి కూడా అలాంటి నియమం ఏమిటి?అందరికీ ఆ నియమాన్ని వర్తింపజేయాలంటే ఎలా?అవగాహన లేదు.అర్థం చేసుకోరు.అది కేవలం ఒక ఆపద్ధర్మం లాంటి నియమం మాత్రమే. అవసరాలను బట్టి కొన్ని ప్రత్యేక సందర్భాల్లో అలాంటి తాత్కాలిక నియమాలను రూపొందించుకోవలసి ఉంటుంది. అదే అంతిమ నిర్ణయం, తీర్పు, చట్టం ఎలా? దాన్ని అలా అర్థం చేసుకోకూడదు.నాకు 75 యేళ్ళు నిండాయని పదవిని వదులుకోమంటే ఎలా? అది ఒక పిచ్చి ప్రశ్న. లోకం తీరు



తెలియని, అర్థం చేసుకోలేని, లౌక్యం తెలియని అర్భకులు మాట్లాడే మాటలు మాత్రమే.ఆ మాటలకు ఏ విలువా లేదు. నా విషయంలో ఆ నియమం ఎంత మాత్రం వర్తించదు. సాధారణ మానవులకు, నా లాంటి "కారణ జన్ములకు" ఒకే నియమం ఏమిటి?అలా ఎలా ఉంటుంది? వాటిని పట్టించుకోనక్కరలేదు. అధికార సోపానానికి పదే పదే అడ్డుతగిలే చాంధస వృద్ధ జంబూకాలను అడ్డు తొలగించుకోవడానికి, అలాంటి నియమాలు నిబంధనలు అవసరం, అనివార్యం అవుతాయి. వాటి రూపకల్పనే అందుకోసం.అధికార సోపాన మార్గం ఒక వైకుంఠ పాళి లాంటిదని తెలియకపోతే, తెలుసుకోకపోతే ఎలా!? ఆ మార్గంలో అడ్డు తగిలిన వారందరినీ తప్పించడానికి అలాంటి అనేక నిబంధనలు అవసరం కదా. అధికార సోపానానికి పానకంలో పుడక లాగా అడ్డు తగిలే కొన్ని వృద్ధ జంబూకాలను తొలగించడానికి తప్పించడానికి ఇలాంటి నిబంధనలు తప్పనిసరి కదా. అది రాజకీయ లౌక్యం కదా. ఆ లౌక్యాన్ని అర్థం చేసుకోకుంటే ఎలా?ఈ కనీస ప్రాథమిక జ్ఞానం లేకుండా తన లాంటి లాంటి మానవాతీత, నాన్ బయోలాజికల్ %ళి%అయోనిజ%ఠి% శక్తులకు అలాంటి సాధారణ నియమాలను వర్తింప జేయమని చెప్పడం ఒక అర్థం లేని ముచ్చట మాత్రమే అవుతుంది. అలాంటి నియమాలు, నిబంధనలను అడ్డుపెట్టుకొని "తన"ను అధికారం నుంచి దిగిపోమంటే ఎలా?ఇదో అర్థం లేని పిచ్చి డిమాండ్ మాత్రమే అవుతుంది."తాను" ఏమిటి ?తన స్థాయి ఏమిటి? అనేది తెలుసుకోవాలి.అర్థం చేసుకోవాలి. అటు తరువాత మాత్రమే..ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలి. అర్థమైంది కదా.జాగ్రత్త మరి.

# నటనకు ప్రత్యేక కోటను కట్టిన కోట



తెలుగు సినిమా చరిత్రలో కొంతమంది నటులు తమ అభినయ పటిమతో, ప్రత్యేక శైలితో, పాత్రలకు ఊపిరి పోసే నైపుణ్యంతో శాశ్వత గుర్తింపు పొందారు. అలాంటి నటుల్లో కోట శ్రీనివాసరావు అగ్రగణ్యులు. మూడు దశాబ్దాలుగా తెలుగు చిత్రసీమలో విలన్, క్యారెక్టర్ ఆర్టిస్ట్, హాస్య నటుడు, నాయక పాత్రలలోనూ తనదైన ముద్ర వేసిన అద్భుత నటనా శిరోమణి ఆయన.750కి పైగా చిత్రాల్లో విభిన్నమైన పాత్రలతో తెలుగు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిన కోట, తాపత్రయంగా కాక తపస్సుగా నటనను అర్థం చేసుకుని, ఆరాధించి, ప్రతి పాత్ర లోనూ కొత్త ప్రయోగాలు చేసి, నటనకు ఒక కోటను కట్టిన వారు.కోట శ్రీనివాసరావు 1942 జూలై 10న కృష్ణా జిల్లాలోని కంకిపాడు గ్రామంలో జన్మించారు. చిన్నతనం లోనే నాటకాల పట్ల ఆసక్తితో రంగస్థలంపై నటనను అభ్యసించారు. ఉద్యోగంగా స్టేట్ బ్యాంకులో పని చేసిన ఆయన, నటన పట్ల ఉన్న వ్యామోహం వదలకుండా, రాత్రిపూట నాటకాలకు, స్వతంత్ర ప్రదర్శనలకు ప్రాధాన్యం ఇచ్చారు. ఈ రంగస్థల అనుభవమే ఆయనను వెండితెరపై అజరామర నటుడిగా మలిచింది.తెలుగు సినిమా రంగంలోకి ఆయన ప్రవేశం 1978లో 'ప్రాణం ఖరీదు' చిత్రంతో జరిగింది. మొదట చిన్న చిన్న పాత్రలతో ప్రారంభమైన ఆయన ప్రస్థానం, 1985లో 'ప్రతిఘటన' చిత్రంలోని నికృష్టమైన విలన్ పాత్రతో మలుపు తిరిగింది. అప్పటి నుంచి ఆయన నటించిన ప్రతి చిత్రంలో ప్రత్యేకత, ప్రజ్ఞ స్పష్టంగా కనిపించాయి.కోట నటనలో నాటకీయతకు, సహజత్వానికి మధ్య సుమధుర సమతుల్యత ఉంటుంది. ఆయన సంభాషణ పఠనం... స్పష్టతతో, భావ వ్యక్తీకరణలో, పటుత్వంతో శ్రోతలను తడబడేలా చేస్తుంది. హాస్యానికి కొత్త ఉప మానం ఇచ్చిన ఆయన, బాబు మోహన్‌తో చేసిన ద్వి పాత్రలలో పలు సినిమాలు నవ రసాలకు ఊత మిచ్చాయి. కామెడీ, క్రూరత, కుయుక్తి, సమవేదన %-% అన్ని భావాలను ఆయన అత్యద్భుతంగా పోషించ గలిగిన మేటి నటులు.'ఆహా నా పెళ్లంట!', 'ఖైదీ నంబర్ 786', 'శివ', 'యమలీల', 'మనీ', 'గాయం', 'బొమ్మరిల్లు', 'అతడు', 'లీడర్', 'అత్తారింటికి దారేది', 'రక్త చరిత్ర' వంటి ఎన్నో చిత్రాలలో ఆయన నటన ప్రేక్షకుల మదిలో నిలిచి పోయింది. ఒక్కో పాత్ర ఒకో కోణాన్ని, ఒక్కడే చేయగల నైపుణ్యాన్ని సూచించాయి.కోట రాజకీయ ప్రస్థానమూ ప్రశంసనీయమే. 1999లో భారతీయ జనతా పార్టీ తరఫున విజయవాడ తూర్పు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ప్రభుత్వ విప్‌గాను పనిచేశారు. సినిమా ద్వారా వచ్చిన లోక జ్ఞానం ఆయనను ప్రజా జీవితం లోనూ సేవాకర్తగా నిలిపింది. అయితే తరువాత రాజకీయాల నుండి నిష్క్రమించారు.సినీ రంగంలో చేసిన సేవలకు గాను ఆయనకు ఎన్నో గౌరవాలు, పురస్కారాలు లభించాయి. 2015లో భారత ప్రభుత్వం ఆయనకు 'పద్మశ్రీ' పురస్కారాన్ని ప్రకటించింది. తొమ్మిది నంది అవార్డులతో పాటు, సైమా అవార్డు, ఇతర రాష్ట్రస్థాయి గౌరవాలు కూడా పొందారు. తెలంగాణ ప్రభుత్వం ఆయనకు 'రఘుపతి వెంకయ్య అవార్డు' ప్రకటించి సత్కరించింది.అయితే 2025 జూలై 13న కోట శ్రీనివాసరావు అనారోగ్య కారణాలతో తుదిశ్వాస విడిచారు. 83 ఏళ్ల వయసులో తెలుగు సినీ ప్రేక్షకులు ఓ విలక్షణ నటుడిని కోల్పోయారు. ఆయన మరణం తెలుగు చిత్రసీమకు తీరని లోటు.కోట చేసిన ప్రతి పాత్ర, ప్రతి సంభాషణ, ప్రతి హావ భావం %-% ఇవన్నీ నటనకే నిధులు. ఆయన పాత్రల జ్ఞాపకాలు తెలుగువాళ్ల భావజాలంలో చిరకాలం నిలిచి ఉంటాయి. అభినయ పాఠశాలలకే ఆదర్శంగా నిలిచే నటనామూర్తి కోట శ్రీనివాసరావు జీవితం, వారసత్వం భారతీయ నటనకే ఒక విలువైన అధ్యాయం.

రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ కాలమిస్ట్...
సెల్: 9440595494

# డోపింగ్ కేసు, తాతయ్య మరణం.

## ఏడాదంతా గడ్డు రోజుల్ని దాటి ఛాంపియన్‌గా



**పోలాండ్:** బ్యూటీ ఇగా స్వియాటెక్ గోడకు కొట్టిన బంతిలా తిరిగొచ్చింది. ఏడాదంతా కష్టాల కడలి, గడ్డు రోజులు వెంటాడినా.. సంకల్ప బలంతో రాకెట్ అందుకుంది. వింబుల్డన్‌లో అద్భుతంగా రాణించి మహిళల సింగిల్స్ విజేతగా అవతరించింది స్వియాటెక్. తద్వారా చీకటి తర్వాత వెలుగుదారి ఉంటుందనడానికి తానే ఉదాహరణ అని చాటిందీ చాంపియన్. శనివారం జరిగిన ఏకపక్ష పోరులో అమెరికాకు చెందిన అమందా అమ్నీసిమోవాను చిత్తుగా ఓడించి తొలిసారి టైటిల్‌ను ముద్దాడిందీ టాప్ సీడ్.వింబుల్డన్ విజేతగా నిలిచిన స్వియాటెక్ ఒక్క ఏడాదిలో అసాధ్యాన్ని సుసాధ్యం చేసింది. 2024లో డోపింగ్ టెస్టులో పట్టుబడిన ఆమె అదృష్టవశాత్తూ నిషేధం నుంచి తప్పించుకుంది. జెట్ ల్యాగ్, నిద్రలేమి నుంచి బయట పడేందుకు తీసుకున్న మందుల కారణంగానే తన శాంపిల్ పాజిటివ్ వచ్చిందని అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్యకు వివరణ ఇచ్చింది. అలా బతికిపోయిన స్వియాటెక్ ఆటపై దృష్టిసారించింది. అంతలోనే వాళ్ల తాత మరణించాడు. ఆ బాధ నుంచి తేరుకునేలోపు ర్యాంకింగ్స్‌లో వెనకబడింది టెన్నిస్ స్టార్. పైగా ఏడాదిలో ఒక్క ట్రోఫీ కూడా గెలవలేకపోయింది. అయినా సరే నిరుత్సాహపడలేదు అందుకే.. వింబుల్డన్ ట్రోఫీ అందుకున్నాక ఈ ప్రయాణం చాలా కష్టంగా సాగింది. తొలిసారి ఇక్కడ టైటిల్ అందుకున్నందుకు చాలా సంతోషంగా ఉంది అని స్వియాటెక్ తెలిపింది. ఫైనల్లో పోలాండ్ భామ ధాటికి అమందా చేతులెత్తేసింది. వరుసగా రెండు సెట్లలో ఒక్క పాయింట్ కూడా సాధించలేకపోయింది. 57 నిమిషాల పాటు సాగిన పోరులోప్రత్యర్థి ఏమాత్రం అవకాశం ఇవ్వని స్వియాటెక్ 6-0, 6-0తో జయకేతనం ఎగురవేసి తమ దేశం తరఫున వింబుల్డన్ సాధించిన తొలి ప్లేయర్‌గా చరిత్ర సృష్టించింది. మొత్తంగా ఆరో గ్రాండ్‌స్లామ్ ట్రోఫీతో మెరిసిన స్వియాటెక్ విక్టరీ తర్వాత కోర్టులో గెంతులు వేస్తూ సంబురాలు చేసుకుంది.

# లంచ్‌లోపే నాలుగు వికెట్లు డౌన్



లార్డ్స్ మైదానంలో భారత జట్టు పట్టుబిగించే దిశగా సాగుతోంది. పేసర్ల విజృంభణతో రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ నడ్డవిరిచింది టీమిండియా. మహ్మద్ సిరాజ్ (2-10) తొలి రెండు వికెట్లతో జోష్ నింపగా.. ఆ తర్వాత నితీశ్ కుమార్ రెడ్డి (1-20), ఆకాశ్ దీప్(1-23)లు కీలక బ్యాటర్లను ఔట్ చేసి ఆతిథ్య జట్టును ఒత్తిడిలోకి నెట్టారు. రిస్కీ షాట్లు ఆడుతూ పైచేయి సాధించాలనుకున్న హ్యారీ బ్రూక్(23)ను బౌల్డ్ చేసిన ఆకాశ్ ఇంగ్లండ్‌ను ఆత్మరక్షణలో పడేశాడు. లంచ్ టైమ్‌కు జో రూట్ (17 నాటౌట్), బెన్ స్టోక్స్ (2 నాటౌట్)లు అజేయంగా నిలవగా 4 వికెట్ల నష్టానికి 98 రన్స్ చేసిన స్టోక్స్ సేన 98 ఆధిక్యంలో ఉంది.లార్డ్స్‌లో నాలుగో రోజు తొలి సెషన్‌లో భారత బౌలర్లు ఇంగ్లండ్ బ్యాటర్లకు ముచ్చెమటలు పట్టించారు. దాంతో ఇంగ్లీష్ ఆటగాళ్లు తమదైన బజ్ బాల్ ఆడలేక అవస్థలు పడ్డారు. పేసర్ సిరాజ్ ఆదిలోనే రెండు వికెట్లు పడగొట్టి ఆతిథ్య జట్టుకు షాకిచ్చాడు. డేంజరస్ ఓపెనర్ బెన్ డకెట్(12)ను ఔట్ చేసిన అతడు.. ఆ తర్వాత ఓలీ పోప్(4)ను ఎల్బీగా వెనక్కి పంపాడు. డీఎస్పీ ధాటికి 42 పరుగుల వద్ద స్టోక్స్ సేన రెండో వికెట్ కోల్పోయింది.దాంతో ఇంగ్లీష్ ఆటగాళ్లు తమదైన కష్టాల్లో పడిన జట్టును ఆదుకోవాలనుకున్న జాక్ క్రాలే (22)ను నితీశ్ రెడ్డి బోల్తా కొట్టించాడు.ఆ తర్వాత బజ్ బాల్ తరహా ఆటతో ఒత్తిడి పెంచాలనుకున్న హ్యారీ బ్రూక్ (23)ను ఆకాశ్ దీప్ బౌల్డ్ చేసి నాలుగో వికెట్ అందించాడు. చూస్తుండగానే కీలక బ్యాటర్లు పెవిలియన్ చేరడంతో జట్టును గట్టెక్కించే బాధ్యతను జో రూట్(4), బెన్ స్టోక్స్(2 )లు భుజాన వేసుకున్నారు. వీళ్లిద్దరూ లంచ్ టైమ్‌కు ఐదో వికెట్‌కు రన్స్ జోడించారు. భోజన విరామం తర్వాత ఈ ద్వయాన్ని, జేమీ స్మిత్‌ను త్వరగా ఔట్ చేస్తే ఐదు టెస్టుల సిరీస్‌లో గిల్ సేన ముందంజ వేసే అవకాశముంది.

## మళ్లీ టెస్టులు ఆడాలని ఉంది.. ఒక్క ఛాన్స్ ఇవ్వండి



ఆస్ట్రేలియా పర్యటనలో సారథిగా చిరస్మరణీయ విజయాలు అందించిన అజింక్యా రహానేజట్టుకు దూరమై రెండేళ్లు కావొస్తుంది. అతడు చివరిసారిగా వెస్టిండీస్‌తో మ్యాచ్‌లో వైట్ జెర్సీ వేసుకున్నాడు. దేశవాళీ టోర్నీలు, ఐపీఎల్‌లో అదిరిపోయే బ్యాటింగ్‌తో చెలరేగుతున్న ఈ మాజీ కెప్టెన్ మరోసారి టెస్టుల్లో ఆడాలనుకుంటున్నాడట. సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వీడ్కోలుతో తనకు అవకాశం ఇవ్వాలని సెలెక్టర్లను కోరుతున్నాడు రహానే.ఇంగ్లండ్ పర్యటనతో శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా ఎంపికవ్వడంతో పునరాగమనంపై ఆశలు పెంచుకుంటున్నాడు రహానే. తనకు ఒక్క ఛాన్స్ ఇస్తే చాలు సుదీర్ఘ ఫార్మాట్‌లో మెరుపులు మెరిపిస్తానంటున్నాడీ 37 ఏళ్ల క్రికెటర్. ఈమధ్యే స్కై స్పోర్ట్స్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'నాకు టెస్టు క్రికెట్ ఆడాలని ఉంది. ఇప్పటికీ నాకు సుదీర్ఘ ఫార్మాట్ అంటే చాలా ఇష్టం. అందుకే.. సెలెక్టర్లతో మాట్లాడేందుకు ప్రయత్నించాను. కానీ, వాళ్ల నుంచి ఎలాంటి స్పందన రావడం లేదు. కమ్ బ్యాక్ కోసం చూస్తున్న నాకు తలుపులు మూసేశారు' అని ఈ ముంబై సారథి వాపోయాడు.

## టాటా ఈవీలపై భారీ డిస్కౌంట్ రూ.50 వేల వరకు రాయితీ ఇస్తున్న సంస్థ




న్యూఢిల్లీ, జూలై 12: కొనుగోలుదారులను ఆకట్టుకోవడానికి ఆటోమొబైల్ దిగ్గజాలు విశ్వప్రయత్నాలు చేస్తున్నాయి. ఒకవైపు ధరలను పెంచుతూనే మరోవైపు రాయితీల రూపంలో కస్టమర్లను కొనుగోళ్ల వైపు ఆకర్షిస్తున్నాయి. దీంట్లోభాగంగా ప్రముఖ ఆటోమొబైల్ దిగ్గజం టాటా మోటర్స్..తన ఈవీ మాడళ్లపై రూ.50 వేల వరకు రాయితీ ఇస్తున్నట్టు ప్రకటించింది.ప్రస్తుతం సంస్థ కర్వ్ ఈవీ, హారియర్ ఈవీలను తగ్గింపు ధరతో విక్రయిస్తున్నది. స్వల్పకాలం మాత్రమే అందుబాటులోవుండనున్న ఈ ఆఫర్ ఎంపిక చేసిన నగరాల్లో అందిస్తున్నది. టాటా టియాగో ఈవీపై రూ.40 వేల వరకు ప్రయోజనాలు పొందవచ్చునని తెలిపింది. దీంట్లో రూ.20 వేలు నగదు రూపంలో డిస్కౌంట్, మరో రూ.20 వేలు ఎక్స్ఛేంజ్ బోనస్ కింద పొందవచ్చునని తెలిపింది.అలాగే టాటా పంచ్ ఈవీపై కూడా రూ.20 వేల నగదు ప్రయోజనాలు, మరో రూ.20 వేలు ఎక్స్ఛేంజ్ బోనస్ కింద లభించనున్నాయి. అలాగే మార్కెట్లో అత్యంత ప్రజాదరణ పొందిన నెక్సాన్ మాడల్‌పై రూ.30 వేలు డిస్కౌంట్ కల్పిస్తున్నది. దీంతోపాటు అదనంగా ఆరు నెలలపాటు ఉచితంగా చార్జింగ్, లాయల్టీ ప్రయోజనాలు కూడా అందిస్తున్నది. అలాగే కర్వ్ ఈవీపై రూ.50 వేల వరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించింది. దీంతోపాటు ఆరు నెలలపాటు టాటా పవర్ చార్జింగ్ స్టేషన్లలో ఉచితంగా చార్జింగ్ చేసుకునే అవకాశాన్ని కల్పించింది.

## ఆఖరి ఓవర్ థ్రిల్లర్‌లో ఇంగ్లండ్‌దే గెలుపు

# తెలుగమ్మాయికి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్



ఇంగ్లండ్ గడ్డపై తొలి టీ20 సిరీస్ విజయంతో చరిత్ర సృష్టించిన భారత మహిళల జట్టు చివరి మ్యాచ్‌లో ఓటమి పాలైంది. ఓపెనర్ షఫాలీ వర్మ(75) అర్ధ శతకంతో పోరాడినా మిడిలార్డర్ వైఫల్యంతో భారీ స్కోర్ చేయలేకపోయింది. ఆఖరి ఓవర్ వరకూ ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో ఇంగ్లండ్ 5 వికెట్ల తేడాతో ఓదార్పు విజయం సాధించింది. ఇప్పటికే మూడింటా గెలిచిన హర్మన్‌ప్రీత్ కౌర్ సేన ఐదు టీ20ల సిరీస్‌ను 3-2తో కైవసం చేసుకుంది. ఆద్యంతం గొప్పగా రాణించి 10 వికెట్లు తీసిన తెలుగమ్మాయి శ్రీ చరణికి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు దక్కింది.నామమాత్రమైన ఐదో టీ20లో భారత మహిళల జట్టు పేలవ ప్రదర్శన కనబరిచింది. ఓపెనర్ స్మృతి మంధాన(8) విఫలమైనా.. షఫాలీ వర్మ(75) అర్ధ శతకంతో మెరుపు ఆరంభం ఇచ్చింది. ఆమె జోరుతో భారీ స్కోర్ అందుకోవడం ఖాయమనిపించింది. కానీ, చార్లీ డీన్ టాపార్డర్‌ను కూల్చి పరుగుల వేగాన్ని అడ్డుకుంది. జెమీమా రోడ్రిగ్స్(1), కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(15), హర్లీన్ డియోల్(4) స్వల్ప స్కోర్‌కే వెనుదిరిగగా.. రీచా ఘోష్(24), రాధా యాదవ్(14 )ల పోరాటంతో నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 167 పరుగులు చేసింది టీమిండియా

# ట్రెండింగ్ పేజీని మూసివేయనున్న యూట్యూబ్.




ఎ ప్రముఖ వీడియో షేరింగ్ ప్లాట్‌ఫామ్ యూట్యూబ్ ట్రెండింగ్ పేజీని మూసివేస్తున్నట్లు ప్రకటించింది. ట్రెండింగ్ పేజీని 2015లో ప్రారంభించగా.. వైరల్ వీడియోలు, బ్రేకింగ్ న్యూస్, టాప్ మ్యూజిక్ రిలీజ్‌లను హైలైట్ చేసేందుకు అవకాశం ఉండేది. దాదాపు దశాబ్దకాలం పాటు యూజర్లకు ట్రెండింగ్ కంటెంట్‌ను అందించిన ఈ ఫీచర్‌ను ఈ ఏడాది జులై 21 నుంచి వీడ్కోలు పలుకనున్నది. వినియోగదారుల వ్యూయింగ్ హ్యాబిట్స్‌లో వచ్చిన మార్పులతో పాటు ప్లాట్‌ఫామ్ అభివృద్ధికి అనుగుణంగా మూసివేయాలని నిర్ణయించినట్లు యూట్యూబ్ పేర్కొంది. యూట్యూబ్ ట్రెండింగ్ పేజీ గతంలో యూజర్లకు ప్లాట్‌ఫామ్‌లో పాపులర్ కంటెంట్‌ను తెలుసుకునేందుకు ఓ మెయిన్ డెస్టినేషన్‌గా ఉన్నది. ఈ పేజీలో వీడియోలు అన్ని వర్గాల నుంచి, ముఖ్యంగా హై క్లిక్ రేట్‌తో ఉన్నవి కనిపించేవి. గత కొంతకాలంగా యూజర్ల అలవాట్లు మారుతూ వస్తున్నాయి.యూట్యూబ్ అధునాతన రికమెండేషన్ అల్గారిథమ్‌లు హోమ్‌పేజీల ద్వారా ట్రెండింగ్ కంటెంట్‌ను నేరుగా అందిస్తుండడంతో ట్రెండింగ్ పేజీకి ఆదరణ తగ్గుతూ వచ్చింది. ప్రస్తుతం యూజర్లు షార్ట్స్, కమ్యూనిటీ పోస్ట్‌లు, సెర్చ్ సజెషన్స్ ద్వారా ట్రెండ్స్‌ను ఫాలో అవుతున్నారు. ఈ నేపథ్యంలో ట్రెండింగ్ పేజీ స్థానంలో, యూట్యూబ్ చార్ట్స్, కస్టమైజ్ చేసిన రికమెండేషన్‌లపై యూట్యూబ దృష్టి పెట్టనున్నది. ఈ చార్ట్స్ విభాగాల వారీగా ట్రెండింగ్ కంటెంట్‌ను అందించనుండగా.. యూజర్లకు మరింత నిర్దిష్టమైన కంటెంట్ డిస్కవరీ అనుభవాన్ని అందించనున్నది. అదనంగా, క్రియేటర్‌లకు సహాయం చేసేందుకు యూట్యూబ్ స్టూడియోలోని ఇన్‌స్పిరేషన్ ట్యాబ్ తదితర ఫీచర్స్‌ను కొనసాగించనున్నది. ఇవి కొత్త ట్రెండ్‌లను గుర్తించడంలో సహాయపడనున్నాయి. కొత్త కంటెంట్ క్రియేటర్లను ప్రోత్సహించేందుకు 'హైప్' ఫీచర్ తదితర కొత్త టూల్స్‌ను యూట్యూబ్ పరిచయం చేయనున్నది.

# యూరోపియన్ దేశాలకు ట్రంప్ షాక్



30 శాతం టారిఫ్‌ను విధించిన అమెరికా అధ్యక్షుడు యూరోపియన్ దేశాలకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారీ షాకిచ్చారు. ఆయా దేశాల నుంచి దిగుమతవుతున్న వస్తువులపై 30 శాతం టారిఫ్‌ను విధిస్తున్నట్టు శనివారం ప్రకటించారు. దీంతో ఫ్రెంచ్, ఇటలీ, జర్మనీ, స్పానిష్ దేశాల నుంచి దిగుమతవుతున్న చీజ్, లెదర్ గూడ్స్, ఎలక్ట్రానిక్స్, ఫార్మాస్యూటికల్స్ ఉత్పత్తుల ధరలు మరింత పెరగనున్నాయి.ఈయూ దేశాలకు చెందిన ఉత్పత్తులపై 20 శాతం ప్రతీకార సుంకాలను విధించనున్నట్టు ఏప్రిల్ నెలలో ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ తర్వాతి క్రమంలో ఈ సుంకాన్ని 50 శాతానికి పెంచిన్న ట్రంప్..ఈసారి కాస్త కరుణించి 30 శాతానికి కుదించారు. ప్రతీకార సుంకాల విధింపుపై 27 మంది సభ్యులు కలిగిన ఈయూ ఎగ్జిక్యూటివ్ కమిషన్ అధ్యక్షుడు దీనిపై ఆశావాదంతో ఉన్నారు.యూరోపియన్ దేశాలు కూడా..అమెరికా విధించిన ప్రతీకార సుంకాలకు బదులుగా యూరోపియన్ దేశాలు కూడా అంతే స్థాయిలో పన్ను విధించడానికి సిద్ధమవుతున్నాయి. అమెరికా నుంచి దిగుమతి అవుతున్న గొడ్డు మాంసం, వాహన విడిభాగాలు, బీర్లు, బోయింగ్ విమానాల తయారీలో వినియోగించే కీలక విడిభాగాలు సైతం అధికంకానున్నాయి.ప్రస్తుతం యూరోపియన్-అమెరికా దేశాల మధ్య 2024లో 1.7 ట్రిలియన్ యూరోలు(2 ట్రిలియన్ డాలర్లు) మేర వాణిజ్యం జరిగింది. సరాసరిగా రోజుకు 4.6 బిలియన్ యూరోల వాణిజ్యం జరిగినట్టు ఈయూ గణాంకాల శాఖ వెల్లడించింది. అమెరికా నుంచి యూరప్‌కు అత్యధికంగా క్రూడాయిల్, ఫార్మాస్యూటికల్స్, ఎయిర్‌క్రాఫ్ట్, ఆటోమొబైల్స్, మెడికల్, డయగ్నొస్టిక్ పరికరాలు అవుతున్నాయి. అలాగే యూరోపియన్ దేశాల నుంచి అమెరికాకు ఫార్మా స్యూటికల్స్, కార్లు, ఎయిర్‌క్రాఫ్ట్, కెమిక , అవుతున్నాయి.

## కేటీఎం నయా బైకు..ప్రారంభ ధర రూ.3.03 లక్షలు



పుణె, జూలై 12: ప్రీమియం స్పోర్ట్స్ మోటర్‌సైకిళ్ల తయారీ సంస్థ కేటీఎం..దేశీయ మార్కెట్‌కు మరో మాడల్‌ను పరిచయం చేసింది. అడ్వెంచర్ ఎక్స్ 390 మాడల్‌ను ఆధునీకరించి మళ్లీ విడుదల చేసిందిరెండు రకాల్లో లభించనున్న ఈబైకు రూ.3,03,125, మరో మాడల్ రూ.3,52,825 ధరల్లో లభించనున్నది. ఈ ధరలు పుణె షోరూంనకు సంబంధించినవి. యాంటీ బ్రేక్ సిస్టమ్,

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# బోల్డ్ కంటెంట్.. వర్జిన్ బాయ్స్ ఎలా ఉందంటే




వర్జిన్ బాయ్స్' టైటిల్ రిలీజ్ అయినప్పటి నుంచి సినిమాకు క్రేజ్ పెరిగింది. టైటిల్‌ను బట్టి ఈ సినిమాలో అసలు ఏముందో అనే చర్చ మొదలైంది. దానికి తగ్గట్టే సాంగ్స్, ట్రైలర్లు హాట్‌హాట్‌గా ఉండటంతో ఇంకాస్త బజ్ పెరిగింది. ఇంకా 'మనీ రెయిన్ ఇన్ థియేటర్స్', 'టికెట్ కొట్టు %-% ఐఫోన్ పట్టు' కాన్సెప్ట్‌లతో ప్రేక్షకుల దృష్టిని సినిమా వైపు మళ్లించారు మేకర్స్. గీతానంద్, మిత్రాశర్మ, శ్రీహాన్, రోనీత్, జన్నీఫర్, అన్షుల, సుజిత్ కుమార్ అభిలాష్ కీలక పాత్రలు పోషించారు. దయానంద్ దర్శకత్వంలో రాజా దారపునేని నిర్మించిన ఈ చిత్రం శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చింది. ప్రేక్షకులను ఏ మేరకు ఆకట్టుకుందో చూద్దాం.ఆర్య (గీతానంద్), డుండీ (శ్రీహన్), రోనీ (రోనీత్) బీటెక్ స్టూడెంట్స్. ముగ్గురూ వర్జిన్స్. తమ క్లాస్‌మేట్ ఇచ్చిన పార్టీలో చైల్డ్ హుడ్ ఫ్రెండ్ (కౌశల్ మంద) ఓ ఛాలెంజ్ విసురుతాడు. డిసెంబర్ 31లోపు వర్జినిటీ కోల్పోవాలన్నది అతని ఛాలెంజ్. సరయు (మిత్రా శర్మ)ను ఆర్య ప్రేమిస్తాడు. ఆ అమ్మాయి క్లాసికల్ డ్యాన్సర్. కాలేజీలో డ్యాన్స్ కాంపిటీషన్ కోసం రాధాకృష్ణులుగా సరయు, ఆర్య సెలెక్ట్ అవుతారు. లైలా (జెన్నిఫర్)తో డుండీ ప్రేమలో పడతాడు. రోనీకి ఓ అమ్మాయి (అన్షులా ధావన్) సెట్ అవుతుంది. ముగ్గురు అబ్బాయిలకు ప్రేమలో ఆ అమ్మాయి ఎటువంటి పరీక్షలు పెట్టారు? వాళ్ళ మధ్య దూరం పెరగడానికి కారణం ఏంటి? డిసెంబర్ 31లోపు తాము ప్రేమించిన అమ్మాయిలతో ఆ అబ్బాయిలు శారీరకంగా కలిశారా? లేదా? అనేది కథవిశ్లేషణ:తెలుగులో అడల్ట్ కామెడీ సినిమాలు అరుదుగా వస్తుంటాయి. ఒకరిద్దరు దర్శకులు మినహా మన దర్శకులు హద్దు దాటకుండా సినిమాలు చేస్తారు. బోల్డ్ కథల వైపు మన దర్శకులు పెద్దగా వెళ్లరు. అయితే 'వర్జిన్ బాయ్స్'తో అదే చేసి చూపించాలని ముందే డిసైడ్ అయినట్లున్నారు దర్శకుడు దయానంద్. తమ సినిమా పెద్దల కోసమే అని ముందు నుంచే ప్రమోట్ చేసుకున్నారు. యువత నేపథ్యంలో సాగే కథ ఇది. కాలేజీలో కొత్తగా చేరిన యువతలో చాలా మందికి గర్ల్‌ఫ్రెండ్ ఉండాలని, వర్జినిటీ కోల్పోవాలని కోరిక ఉంటుంది. అదే మెయిన్ పాయింట్‌గా తీసుకుని దర్శకుడు ఈ సినిమా తీశారు. వర్జినిటీ కోల్పోవడానికి సిద్ధమైన ముగ్గురు యువకుల కథను ఆసక్తికరంగా తెరకెక్కించారు. ఇలాంటి కథలో అడల్ట్ కంటెంట్ ఎంత ఉన్న చివర్లో ఓ సందేశం వదలడం కామన్.ఈ సినిమా విషయంలో కూడా అదే జరిగింది. సినిమా ప్రారంభం నుంచి క్లైమాక్స్ ముందు వరకూ గ్లామర్, డబుల్ మీనింగ్ డైలాగ్‌లతో నడిపించారు. అయితే కథకు తగ్గట్లుగా అక్కడక్కడ బోల్డ్ జోక్స్, స్కిన్ షో బాగానే ఉంది. కాకపోతే రైటింగ్‌లో బలం లేకపోవడంతో సాదాసీదాగా సినిమా సాగుతుంది. కొన్ని సన్నివేశాలు ప్రేక్షకులను విసిగిస్తాయి. అయితే ఓ సెక్షన్ ఆడియన్స్ ఏదైతే కోరుకుని సినిమాకు వెళ్తారో అలాంటి వారికి మాత్రం ఈ సినిమా బాగా కనెక్ట్ అవుతుంది. ఇప్పటికే తెలుగులో చూసిన కొన్ని సినిమాలు ఈ సినిమాలో కనిపిస్తాయి. దర్శకుడు ఎలాంటి మొహమాటాలు పెట్టుకోకుండా అడల్ట్ జోక్స్, హీరోయిన్స్ గ్లామర్ మీద నమ్మకం పెట్టుకున్నారు. ఛాన్స్ దొరికిన ప్రతి సన్నివేశంలో గ్లామర్ హద్దులు మీరి చూపించారు. ఫైనల్‌గా వర్జినిటీ కోల్పోవడం కంటే నిజమైన ప్రేమే ముఖ్యమనే సందేశంతో ఫినిషింగ్ ఇచ్చారు.నటీనటుల విషయానికొస్తే..ఆర్య పాత్రలో గీతానంద్ ఫర్వాలేదనిపించారు. హీరోయిజం కోసమే అన్నట్లు బలవంతంగా అతనికి ఓ ఫైట్ ఇచ్చారు. మిత్రా శర్మ నటన గురించి పెద్దగా మాట్లాడుకోవల్సిన పనిలేదు. గ్లామర్‌కే పరిమితమైంది. జెన్నిఫర్, అన్షులా బాగానే చేశారు. అందాల ప్రదర్శనలో ఎక్కడా తక్కువ చేయలేదు. శ్రీహాన్ నటన ఓవర్‌గా అనిపించినా కాస్త హాస్యం పంచాడు. మిగతా ఆర్టిస్టులు ఓకే అనిపించారు. స్మరణ్ సాయి సంగీతం ఫర్వాలేదనిపించింది. బ్యాగ్రౌండ్ స్కోర్ మాత్రం బావుంది. ఎడిటింగ్ కూడా ఓకే.. సినిమాటోగ్రఫీ కొంత వరకూ సినిమాకు ఎసెట్. నిర్మాత బాగానే ఖర్చు పెట్టారు. దర్శకుడు దయానంద్ బోల్డ్ కథను ప్రేక్షకులకు చెప్పాలనుకున్నాడు అదే స్క్రీన్ మీద చూపించాడు. బోల్డ్ జోక్స్ కూడా బాగానే వేశాడు. యువతే టార్గెట్‌గా ఈ సినిమా తీశారు. అడల్ట్, బోల్డ్ కంటెంట్ కోరుకునే వారికి ఈ సినిమా సంతృప్తినిస్తుంది.

# విలక్షణమే కోటకు సలక్షణం



కోట శ్రీనివాసరావు (%ఖశ్మీ ూతీఱఅఱఙూఙ ఘశీ%) ఇక లేరు అన్న వార్త తెలుగువారిని విషాదంతో ముంచెత్తింది. కోట శ్రీనివాసరావు విలక్షణమైన అభినయాన్ని తలచుకొని కొందరు ఆయనను మరో నాగభూషణంగా అభివర్ణించారు. కొందరు రావు గోపాలరావుతోనూ, మరికొందరు నూతన్ ప్రసాద్ తోనూ పోల్చారు. నిస్సందేహంగా కోటతో పోల్చిన వారందరూ ప్రతిభావంతులే. బహుశా, కోట కొన్ని చిత్రాలలో అంతకు ముందు వారు ధరించిన తరహా పాత్రలు పోషించి ఉండవచ్చు. అందువల్ల జనం ఆ మహానటులతో కోటనూ పోల్చారేమో అనిపిస్తుంది. పలువురిని అనుసరించినా, కోట తనకంటూ ఓ ప్రత్యేకమైన బాణీని ఏర్పరచుకున్నారు. వందలాది విలక్షణమైన పాత్రలకు తన సలక్షణమైన అభినయంతో ప్రాణం పోశారు. అందువల్ల కోట తీరే వేరుగా నిలచింది. అలా ప్రేక్షకుల మదిలో ప్రత్యేక స్థానం సంపాదించారు కోట.నాగభూషణం లాగా కామెడీని మిళితం చేసి పలు చిత్రాలలో కోట విలన్ గా మెప్పించారు. ఆయన లాగే కొన్ని సినిమాల్లో లేడీ గెటప్ లోనూ మురిపించారు కోట. అయితే 'రెండిళ్ళ పూజారి'లో థర్డ్ జెండర్ గా నటించి కోట అలరించిన తీరును ఎవరూ మరచిపోలేరు. రావు గోపాలరావు లాగా కూడా సీరియస్ గా కొన్నిసార్లు, కామెడీతో మరికొన్ని మార్లు ప్రతినాయక పాత్రలు ధరించి ఉండవచ్చు. కానీ, తన గాత్రంతో వైవిధ్యం ప్రదర్శించారు కోట. నూతన్ ప్రసాద్ లాగా వాచికాభినయంతో కోట కూడా మైమరపించారు. అయితే తెలుగునేలపైని యాసలన్నిటినీ అచ్చు ఆ ప్రాంతాల్లోని వారు మాట్లాడే తీరునే వల్లించి జనం మనసులు గెలిచారు కోట. 'సెగట్రీ...' అంటూ రావు గోపాలరావులాగే కోట అభినయించిన దాఖలాలూ ఉన్నాయి. రావు గోపాలరావుకు మల్లె రాజకీయాల్లోనూ రాణించిన వైనమూ కోటలో కనిపిస్తుంది. అయితే ఎవరిని అనుసరించినా, వారి పంథాను మాత్రం అనుకరించకుండా తనకంటూ ఓ ప్రత్యేక బాణీ ఏర్పరచుకున్నారు కోట. అందువల్లే కోట ఇకలేరన్న వార్త తెలియగానే ఇంతమంది మహానటులను గుర్తు చేసుకోవలసి వచ్చింది. వారి సరసన కూర్చోదగ్గ మేటి నటుడు కోట. అందులో ఏ మాత్రం సందేహం లేదు.'ప్రతిఘటన'లో కాశయ్య పాత్రలో కోట అభినయం చూసి, కొందరు నటులు గుర్తుకు రావచ్చు. అయితే "హై కమాండ్ నడిగి చెబుతా..." అని తనదైన వాచకంతో సాగిన కోట నటన ... కాదు ఇతను ప్రత్యేకం అనిపించక మానదు. పిసినారి పాత్రల్లో పైన పేర్కొన్న నటులందరూ అలరించారు. కానీ, గుమ్మానికి కోడిని వేలాడ దీసి 'చికెన్ బిర్యానీ' తింటున్నంత ఎక్స్ ప్రెషన్ ఇచ్చారే – ఆ సీన్ లో ఆయనకంటే సీనియర్ గా జంధ్యాల సినిమాల్లో కనిపించిన సుత్తి వీరభద్రరావును సైతం పక్కకు నెట్టి మార్కులు పట్టేసిన తీరును మరచిపోగలమా? 'శ్రీకనకమాలక్ష్మి రికార్డింగ్ డాన్స్ ట్రూప్'లో యెల్లా పాపారావు పాత్రలోనూ కొందరిలా కనిపిస్తారు. కానీ, వారందరికంటే భిన్నంగా వాగ్ధాటితో తన బాణీ వేరని తేల్చి పారేస్తారు. 'శివ'లో కితకితలు పెట్టకుండానే మాచిరాజు పాత్రను రక్తి కట్టించారే – అది చూడగానే అది కదా విలక్షణమంటే అనిపించక మానదు. జంధ్యాల 'జయమ్ము నిశ్చయమ్మురా'లో సినిమా పిచ్చి పటేల్ గా నటించిన కోటను చూశాక అసలు నిన్ను ఇతరులతో పోల్చలేమయ్యా అని అంగీకరించేస్తారు.ఇక తెలుగునాట 'దెబ్బలతో అబ్బా' అనిపించేలా నవ్వించారు కోట. ఆయనను హీరోలు కొట్టినప్పుడు నవ్వులు పూసేవి. అలాగే కోట, బాబూ మోహన్ కలసి 'తన్నుల'తో టన్నుల కొద్ది హాస్యాన్ని తెలుగువారి సొంతం చేసిన తీరునూ మరచిపోగలమా? అంతకు ముందు కొందరు మహానటులు మాయల ఫకీర్లుగా రక్తి కట్టించారు. వారి వికృత వేషధారణ చూసి జనం జడుసుకున్నారు కూడా! అంత కంటే విలక్షణంగా 'గణేశ్' చిత్రంలో వికృతరూపంతో విలనీని పండించిన కోటకు జనం జేజేలు కొట్టకుండా ఉండలేకపోయారు. కాసులకోసం ఏమైనా చేసే కక్కుర్తి వెధవల పాత్రల్లోనూ కోట అలరించిన తీరు అనితరసాధ్యమే అనిపిస్తుంది. 'ఆమె'లో అలాంటి పాత్రతోనే విధవరాలయిన కొడుకు భార్యనే డబ్బుల కోసం సొంతం చేసుకోవాలని చూసే పాత్రలోనూ కోట మెప్పించారు. ఆ పాత్రలో కోట మెప్పించక పోతే, కట్టుకున్న పెళ్ళామే అతడిని నరికి పారేస్తుంటే 'అలా జరగాల్సిందే... 'అని జనం కసిగా అనేవారు కారు.కేవలం కితకితలు పెట్టి నవ్వించడం వల్లో, భయపెట్టి ప్రతినాయక పాత్రలు ధరించడం వల్లో కోటను మహానటుడు అంటే అది కొంతే అవుతుంది. ఆయనలోని మరోకోణం పలు చిత్రాలలో కన్నీరూ పెట్టించింది. "లిటిల్ సోల్జర్స్, ఆ నలుగురు" సినిమాలు అందుకు నిదర్శనం. కోటలోని విలక్షణానికి రంకెలు వేస్తూ 'నంది' ఆయన ఇంట ఎనిమిది సార్లు వచ్చి చేరింది. నాలుగు సార్లు బెస్ట్ విలన్ గా, మూడు సార్లు బెస్ట్ కేరెక్టర్ యాక్టర్ గా, ఓ సారి బెస్ట్ సపోర్టింగ్ యాక్టర్ గా నంది అవార్డులను సొంతం చేసుకున్నారు కోట. ఆయన ఇక లేరు అన్న వార్త అభిమానులను ఆవేదనతో ముంచెత్తక మానదు. కానీ, ఆ నటనల కోట ఏనాడూ బీటలు వారదు. భవిష్యత్ లోనూ చెక్కుచెదరని దుర్గంలా నిలచే ఉంటుంది. శ్రీనివాసరావు ధరించిన వందలాది విలక్షణమైన పాత్రలు ఆ కోటను పరిరక్షిస్తూనే ఉంటాయి.

# మీ పాలనలో ఇంకా ఎన్ని దారుణాలు చూడాలి.



తమిళనాడు రాష్ట్రంలో అజిత్ కుమార్ అనే సెక్యూరిటీ గార్డు కస్టోడియల్ డెత్ సంచలనం రేపింది. ఈ ఘటనను ఖండిస్తూ ఆదివారం చెన్నైలో నిర్వహించిన భారీ నిరసన కార్యక్రమంలో 'తమిళగ వెట్రి కళగంపార్టీ అధ్యక్షుడు, నటుడు విజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. రాష్ట్రం నుంచి తమకు కావాల్సింది సారీ కాదని, న్యాయమని అన్నారు.నిరసన కార్యక్రమంలో నటుడు విజయ్ నల్ల చొక్కా ధరించారు. చేతిలో 'సారీ కాదు, మాకు న్యాయం కావాలి' అని రాసిపెట్టి ఉన్న ప్లకార్డును పట్టుకున్నారు. అనంతరం నిరసన కార్యక్రమంలో పాల్గొన్న టీవీకే శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రభుత్వం నుంచి ఎక్కువగా సారీ అనే సమాధానమే వినిపిస్తోందని విమర్శించారు. అన్నా యునివర్సిటీ కేసు నుంచి అజిత్ కుమార్ కేసు వరకు డీఎంకే పాలనలో ఇంకా ఎన్ని దారుణాలు చూడాలని ప్రశ్నించారు.కోర్టులే జోక్యం చేసుకుని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాయని, అలాంటప్పుడు ప్రభుత్వంతో పనేముంది, ముఖ్యమంత్రితో అవసరం ఏముందని విజయ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. మృతుడు అజిత్ కుమార్ పేద కుటుంబం నుంచి వచ్చిన యువకుడని, ఈ ఘటన అనంతరం సీఎం సారీ చెప్పారని అన్నారు. డీఎంకే పాలనలో ఇప్పటివరకు 24 మంది కస్టడీలో మరణించారని, వారందరికి కూడా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.అజిత్ కుమార్ కుటుంబానికి ఇచ్చినట్లే ఆ బాధిత కుటుంబాలకు కూడా పరిహారం ఇవ్వాలన్నారు. కాగాశివగంగై జిల్లా తిరుప్పువనం సమీపంలోని మడపురంలో భద్రకాళియమ్మన్ ఆలయానికి ఇటీవల వచ్చిన ఇద్దరు మహిళా భక్తుల నగలు పోయాయి. ఈ కేసులో ఆలయ సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్న అజిత్‌కుమార్‌తో సహా పలువురిని పోలీసులు విచారించారు. ఈ క్రమంలోఅజిత్‌ను చిత్రహింసలకు గురిచేసినట్లు తెలిసింది.దాంతో అతడు ప్రాణాలు కోల్పోయాడు. ప్రస్తుతం ఈ కేసును కేంద్ర దర్యాప్తు సంస్థ (%జదీ×%) విచారిస్తోంది. అజిత్ ఒంటిపై 44 గాయాలున్నట్లు పోస్టుమార్టం నివేదికలో వెల్లడైంది. పోలీస్ కస్టడీలో అతడు తీవ్రమైన హింసకు గురైనట్లు వైద్యులు తెలిపారు. గుండె, కాలేయం లాంటి అంతర్గత భాగాల్లో తీవ్ర రక్తస్రావం అయినట్లు వెల్లడించారు.


# సూపర్ మ్యాన్ ఎలా ఉందంటే




విశ్వవ్యాప్తంగా కోట్లాది మంది అభిమానులు ఎంతో ఆశతో ఎదురు చూస్తున్న భారీ హాలీవుడ్ చిత్రం సూపర్‌మ్యాన్: లెగసీ శుక్రవారం వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. ఇప్పటికే చాలా దేశాల్లో పెయిడ్ ప్రీమియర్స్, నైట్ షోలు పడగా మన దేశంలోనూ చాలా ప్రాంతాలలో షోలు పడిపోయాయి. ఓ బాలీవుడ్, టాలీవుడ్ స్ట్రెయిట్ భారీ చిత్రం థియేటర్‌కు వచ్చిందా అనే రేంజ్‌లో 1000కి పైగా థియేటర్లలో విడుదలై ఇండియన్ బాక్సాపీసును షాక్ గురి చేస్తోంది. ఈ సినిమా నుంచి డేవిడ్ కోరెన్‌స్వెట్ కొత్త సూపర్‌మ్యాన్‌గా కనపడనుండగా రాచెల్ బ్రాస్నహన్, నికోలస్ హౌల్ట్ కీలక పాత్రల్లో నటించారు. గతంలో భారీ విజయవంతమైన చిత్రాలు సూసైడ్ స్క్వాడ్, గార్డియన్స్ ఆఫ్ ది గెలక్సీ సినిమాలను తెరకెక్కించిన జేమ్స్ గన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించడం విశేషం. మరైతే ఇప్పటికే ఈ చిత్రం చూసిన వారు ఎలాంటి రివ్యూలు ఇస్తున్నారో, ఇచ్చారో, వారి అభిప్రాయాలేంటో ఇక్కడ చూద్దాం.ఆరంభమే.. ఓ మిషన్‌లో పాల్గొని బాగా దెబ్బతిని పడి ఉన్న సూపర్ మ్యాన్‌ను చూయిస్తూ ఈ చిత్రం ప్రారంభం అవుతుంది. లూథర్ అనే వ్యక్తి ఎలాగైనా సూపర్ మ్యాన్‌కు ప్రజల్లో ఉన్న మంచి గుర్తింపును, ఫాలోయింగ్‌ను పూర్తిగా డిస్ట్రాయ్ చేసి అతన్ని నాశనం చేయాలని ప్రయత్నం చేసి అనేక కుట్రలతో ఓ వీడియో రిలీజ్ చేస్తాడు. దాంతో సూపర్‌మ్యాన్‌కు అంతటా చెడ్డ పేరు వస్తుంది. జనంలో తిరగలేని పరిస్థి ఏర్పడుతుంది. అదే సమయంలోప్రపంచాన్ని నాశనం చేసే శక్తులు రంగంలోకి దిగుతాయి. అందులో సూపర్ పవర్స్ ఉన్న విలన్ లవర్ సైతం ఉంటుంది. ఈ నేపథ్యంలో హీరో కోల్పోయిన తన పరువుని తిరిగి ఎలా సంపాదించుకున్నాడు, ఆ స్ట్రాంగ్ విలన్లను ఎలా అడ్డుకున్నాడనే పాయింట్‌తో సినిమా సాగుతుంది.%అయితే.. ఈ సినిమా ఇప్పటివరకు వచ్చిన అన్ని సూపర్ మ్యాన్ మ్యాన్ చిత్రాలను మించి ఉందని, ఎక్కడా తప్పు పట్టడానికి, వేలెత్తి చూపడానికి అస్కారం లేకుండా ఉందని ఘంటాపథంగా చెబుతున్నారు. చాలా రోజుల తర్వాత అదిరిపోయే సూపర్ హీరో మూవీ వచ్చిందని, ఎక్కడా డిస్సపాయింట్ చేయదని, ఇంటిల్లి పాది చెబుతున్నారు. ముఖ్యంగా విలన్‌తో వచ్చే మొదటి సన్నివేశం, ఆపై హీరోయిన్‌తో రొమాన్స్, గొడవ సాన్లు ప్రేక్షకులను ఇట్టే ఆకట్టుకుంటాయని వారి పాత్రలు హైలెట్‌గా ఉన్నాయని కామెంట్లు పెడుతున్నారు. అదేవిధంగా హీరో కుక్క క్రిప్టో సైతం మంచి మార్కులు కొట్టేస్తుందని పిల్లు బాగా ఇష్ట పడతారని అంటున్నారు.ఇక అన్నింటికి మించి విజువల్ ఎఫెక్ట్స్ మోస్ట్ అడ్వాన్స్‌గా, అద్భుతంగా ఉన్నాయని, ఇటీవల ఇంత ఫర్ ఫెక్ట్ గ్రాఫిక్స్ చూడలేదని, కలర్ కరెక్షన్ కూడా బాగా సెట్టయిందని అంటున్నారు. అంతేగాక హక్ గర్ల్, మిస్టర్ టెర్రిఫిక్, గ్రై గార్డన్ పాత్రలు ఆకట్టుకుంటాయని, మధ్యలో వచ్చే జస్టిస్ లీగ్ మెంబర్స్, సర్‌ప్రైజ్ క్యామియోస్ మంచి ఎనర్జీ ఇస్తామని పోస్టులు పెడుతున్నారు. యాక్షన్ సన్నివేశాలు, వాటిని చిత్రీకరించిన విధానం నభూతో అన్న రీతిలో ఉన్నాయని, కేవలం యాక్షన్ కాకుండా ఫ్యామిలీ అంతా కలిసి మిస్ చూడాల్సిన అని ఈ మధ్య మంచిసిని మారాలేని చూస్తే స్టన్ అవుతారంటూ సూపర్‌మ్యాన్: లెగసీ ఆకాశానికెత్తేస్తూ ంది ట్వీట్లు చేస్తున్నారు.

# ఆన్‌లైన్ షాపింగ్‌లో మోసపోయిన నటి అనసూయ

ప్రముఖ నటి అనసూయ భరద్వాజ్ ఆన్‌లైన్ షాపింగ్‌లో మోసపోయింది. 'ట్రపుల్ ఇండియా' అనే ఆన్‌లైన్ క్లాతింగ్ వెబ్‌సైట్ ద్వారా కొన్ని దుస్తులను ఆర్డర్ చేసింది ఈ అమ్మడు. వీటికి ముందుగానే డబ్బులు చెల్లించింది. అయితే ఆర్డర్ పెట్టి నెల రోజులు గడుస్తున్నా ఇంకా డెలివరీ అవ్వకపోవడంతో పాటు రీఫండ్ కూడా రాకపోవడం పట్ల అనసూయ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది.ఇది దోపిడీతో సమానం అని పేర్కొన్న అనసూయ.. అనసూయ ఇంటర్ సెకండియర్ చదువుతున్నప్పుడు ఎన్‌సీసీ క్యాంప్ లో సుశాంక్ భరద్వాజ్ ఆమెను పెళ్లి చేసుకుంటానని ప్రపోజ్ చేసాడు, కానీ అప్పుడు అంగీకారం తెలుపని ఆమె ఏడాదిన్నర తర్వాత మళ్లీ ఎన్‌సీసీ క్యాంప్‌లో భరద్వాజ్‌తో స్నేహం కాస్త ప్రేమగా మరి తొమ్మిదేళ్ల పాటు ప్రేమించుకున్న తరువాత పెద్దల అంగీకారంతో ఆమెకు 2010లో సుశాంక్ భరధ్వాజ్ తో వివాహమయింది.వారికి ఇద్దరు పిల్లలు. సుశాంక్ ఫైనాన్సర్, ఇన్వెస్ట్‌మెంట్ ప్లానర్.జీవితఆమె సాక్షి టెలివిజన్ లో న్యూస్ రీడర్‌గా పని చేసిన తరువాత జబర్దస్త్ (హాస్య ప్రదర్శన) లో టెలివిజన్ వ్యాఖ్యాతగా చేరింది. ఆ షో అనసూయ జీవితాన్ని ఉన్నత స్థితికి తీసుకొని వచ్చింది. తరువాత ఆమెకు సోగ్గాడే చిన్నినాయనా చిత్రంలో అక్కినేని నాగార్జున తో కలసి నటించే అవకాశం వచ్చింది. తరువాత అదే సంవత్సరం క్షణం ఒక ప్రధాన పాత్రలో నటించింది టెలివిజన్ వ్యాఖ్యాతగా ఆమె అనేక



Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861